గోతెలుగు.కామ్

చక్కటి కుటుంబ వార పత్రిక

# ఆగస్ట్2017
# కథలు




“బాస్!      పోయినవారం      హైటెక్ సిటీ లో జరిగిన నీరజ ఆత్మహత్య సిటీ లో చిన్న అలజడి క్రియేట్ చేసింది. మీకు గుర్తుండే వుంటుంది. యిప్పుడు నీరజ అమ్మా నాన్న మిమ్మల్ని కలవాలని వచ్చారు.శిరీష వివరాలు నోట్ చేస్తోంది. మీరు ఓకే అంటే?”

“వైనాట్? ఆస్క్ స్టెల్లా టు బ్రింగ్ దెం.”

దైన్యానికి ప్రతీకల్లా వున్న నీరజ తల్లి తండ్రుల్ని చూడగానే కని అల్లారుముద్దుగా పెంచి కట్నకానుక లిచ్చి పెళ్లి చేసిన అమ్మానాన్నల బ్రతుకు యింత దారుణంగా ఉంటుందా?

బాలి ఆలోచనలను డిస్టర్బ్ చేస్తూ

“బాలి గారూ! నాపేరు రామారావు. ఈమె నాభార్య రుక్మిణి. ఆత్మహత్య చేసుకుందని ఆరోపిస్తున్న నీరజ మా పెద్ద కూతురు.కట్న కానుకలిచ్చి దాని జివితం      బాగుంటుందని పోయిన సంవత్సరమే పెళ్లి చేసాము. అల్లుడు సాఫ్ట్వేర్ ఇంజినీరని పొంగిపోయాము. నీరజ యెమ్బీయే చేసి బ్యాంకు లో ఉద్యోగం చేస్తోంది.యిలా అకస్మాత్తుగా ఆత్మహత్యకు పాల్పడింది అంటే

మేము నమ్మలేక పోతున్నాము."

కన్నీళ్ళు పెట్టుకున్నాడు రామారావు.

"రామరావు గారూ ! హత్య చేసారని మీరు నమ్ముతున్నారా?"

"అవును బాలి గారూ!వంద శాతం నమ్ముతున్నాను.నా కూతురు పిరికిదికాదు. అదనపు కట్నం కోసం అత్తా మామలు వేదిస్తున్నారని తల్లితో చెప్పేది. నేను సాధ్యమైనంత వరకు వాళ్ళను సంతృప్తి పరిచే వాడిని. అందరికీ బియ్యం పప్పు పండ్లు కూరగాయలు నేనే తీసుకెళ్ళి యిస్తుండేవాడిని."

"నీరజ అత్తామామాలతో కలిసి ఉండేదా?"

"కాదు బాలిగారూ..మామ బ్యాంకుమేనేజర్. బ్యాంకు దగ్గర ఫ్లాట్లో వుంటారు.ఆఫ్లాట్ కు యెదురుగానే నీరజ వాళ్ళ ఫ్లాట్. "

శిరీష.. పేపర్ కటింగ్స్ పెన్ డ్రైవ్ అందిస్తూ

"బాస్ !ఇవి ఈ కేసు తాలూకు పేపర్ కటింగ్స్ .వీడియో క్లిప్పింగ్స్ పెన్ డ్రైవ్ లో లోడ్ చేశాను."

"వెల్డన్ శిరీషా .. స్టెల్లా ..టేక్ దెం..స్టడీ అండ్ ప్రిపేర్ నోట్స్. ఫోన్ టు జాకీ అస్క్ హింటు రిపోర్ట్ ఇమ్మీడియట్లీ."

"రామారావు గారూ! నేను నీరజ కేసు తీసుకుంటున్నాను.ఏతల్లికీ తండ్రికీ యిలాంటి కష్టం రాకూడదు . "

"పెళ్ళయిన ఏడు సంవత్సరాల్లో వధువు ఆత్మహత్య చేసుకున్నా అది డౌరీ హెరాస్ మెంట్ క్రిందకి వస్తుంది ..భర్తతో బాటు అత్తామామలని కూడా అరెస్ట్ చేస్తారు ..కానీ నీరజ సూయ్ సైడ్ నోటు చూసి పోలీస్ అరెస్ట్ చేసుండరు. మీరన్నట్లు యిది హత్య అని తేలితే హంతకుల్ని వదిలిపెట్టను.మీరు అడ్రస్ మానీరజ కిచ్చి వెళ్ళండి. మీరు ఈ కేసుకు ఫీజు యివ్వనవసరము

లేదు."

********

"బాస్ ! పీయస్ లో ఎంక్వైరీ చేశాను. నీరజ తన సెల్ఫోన్ ద్వారా భర్తకిచ్చిన మెసేజ్ ఆధారంగా ఇది డౌరీడెత్ కాదు ఆత్మహత్యని పోలీస్ నిర్ధారించారు "

"జాకీ ! ఆత్మహత్య జరిగిన ఫ్లాట్ మీద అత్తా మామల ఫ్లాట్ మీద నిఘాపెట్టు. రెండు ఫ్లాట్ల వాచ్మెన్ లను విచారించు.నీరజ అత్తా మామల అపార్ట్మెంట్లో మన ఫ్రీలాన్సర్ రాధికను ఏదో ఒక ఫ్లాట్లో కుక్ లేదా మెయిడ్ గాచేరిపొమ్మని చెప్పు. ఫుల్ డేటా తో స్మార్ట్ ఫోన్ యూజ్ చేయమని చెప్పు."

"ఎస్ బాస్ !నేను చూసుకుంటాను."

********

అవినాష్! శాండిల్యసర్ కి ఫోన్ చేసి నీరజ ఫ్లాట్ చెక్ చేయాలని తనను కూడా రమ్మన్నానని చెప్పు.ఆఫ్లాట్ లో పోలీస్ సీజ్ చేసిన అనుమానాస్పద వస్తువుల్ని పరిశీలించే ఏర్పాటు చేయించమని చెప్పు. పోలీస్ మూసేసిన కేసు.మనం తిరిగి ఓపెన్ చేస్తున్నామని తెలిస్తే ఫీలవుతారు.ఇప్పటికే కోట్లు కోటలు దాటుంటాయి."

"బాస్ !వస్తువుల్ని సీజ్ చెయ్యలేదట. నీరజ హేంగ్ చేసుకున్న ఫ్లాట్నే సీల్ చేసారట. మూసేసిన కేసిది రూంఓపెన్ చేయడం ప్రాబ్లెం కాదంటున్నారు. సాయంత్రం ఆరుగంటలకు అక్కడ వుంటానన్నారు."

"ఓకే !బిరెడి ..సెన్సార్ మెజర్ మెంట్ డివైసును తీసుకొని రాజారాం ని లొకేషన్ లో వుండమను.యిది చాలా ఇంపార్టెంట్. "

*******

మధురానగర్.

భవ్యా అపార్ట్ మెంట్స్. ఫోర్త్ ఫ్లోర్.

“బాస్ ! దీని ఎదురుగా వున్న నవ్య అపార్ట్ మెంట్     నీరజ మామగారు ఉంటున్న అపార్ట్ మెంట్. రాజారాం కూడా ఆన్ దవే.”

శాండిల్య అనుమతితో కానిస్టేబుల్ డోర్ ఓపెన్ చేసాడు.

నీరజ భర్త వాళ్ళ మమ్మీడాడీలతో నవ్య లోనే ఉంటున్నాడు.

“ఓకే !మనం యిక్కడ చూసుకొని నవ్యకు వెళదాం.”

అందరూ నీరజ వురేసుకున్న రూంలోకి అడుగు పెట్టారు.

“బాస్ !ఆల్రెడి పోలీస్ గాలించారు.మనకు ఫింగర్ ప్రింట్స్ దొరకవు.”

“అవినాష్ ! మనకు కావలసింది ఫింగర్ ప్రింట్స్ కాదు.శాండిల్య సర్ కొన్ని ఫోటోలు యిస్తారు. స్టడీ చెయ్యి. సెల్లో ఫోటోలు తీసి స్టూడియోలో కాపీలు ప్రింట్ చేయించు.

మిస్టర్ రాజారాం !     ఏమికావాలో అవినాష్ చెపుతాడు. కేలిక్యులేట్ చేసి పుట్ ఇట్ ఇన్ బ్లాక్ అండ్ వైట్.

శాండిల్యా లెటజ్ హవె లుక్.”

త్రీబెడ్ రూంఫ్లాట్ అది. ఇది నీరజ బెడ్ రూమ్ అయ్యుంటుంది.నీట్ గా సర్ది వుంది. ఓ కార్నర్ లో చిన్న రీడింగ్ టేబుల్ ముందో చిన్న రోలర్స్ వున్న కంప్యుటర్ చైర్. టేబుల్ మీద వైఫై రౌటార్ హెచ్ పి.. లాప్టాప్ తప్ప మరేమి లేదు.

“శాండిల్యా ! నీరజ హ్యాండ్ బాగ్ సెల్ లాంటివి ?” వున్నాయి ..ఆబెడ్ మీదే వదిలేసారు. ఒక్క బాడీని మాత్రమే తరలించారు. సెల్ మాత్రం లేబ్ కు పంపించారు. ఈపాటికి ల్యాబ్ నుండి మనిషి బయలు దేరే ఉంటాడు..విత్ కాల్ డేటా అండ్ ఫోటోస్. ఫ్యాన్ కు వురేసుకోవాలంటే హైటున్న స్టూల్ కావాలి.అలాంటిది లేదు. మచం పైన వుంది ఫ్యాన్ .మంచమెక్కి వురేసుకుందని మా నిపుణుల అంచనా .”

“రాజారాం మీవర్క్?”

“అయిపోయింది బాలి సర్. హైటాఫ్ దటాప్ ట్వెల్వ్ ఫీట్ టుఇంచెస్ . లాస్ట్ ఫ్లోర్లో వేడికి తట్టుకోలేక చాలామంది ఫాల్స్ రూఫ్ వేయించుకుంటారు. ఫాల్స్ రూఫ్ తర్వాత హైట్ తక్కువ అనిపించకుండా బిల్డర్స్ చేసే మేజిక్ .అందుకే యింత హైట్ “

“మిస్టర్ రాజారాం ..ఐ ఐవాంట్ యాక్యురసి ..విత్ సెంటీమీటర్స్”

“అవినాష్ చెప్పారు.నేను వాడిన ఎలక్ట్రానిక్ డివైస్ పేరు..టిఎస్టి..టోటల్ స్టేషన్ థియోడోలైట్.. [total station theodolite] నా లాప్టాప్ తో కనెక్ట్ చేశాను చూడండి. మిల్లీమీటరు కూడా వేరియేషన్ వుండదు.కాట్ హైట్ విత్ బెడ్ త్రీ ఫీట్ ఫైవ్ ఇంచెస్. ఫ్యాన్ టాప్ నుంచి బ్లేడ్స్ వరకు ఒన్ ఫీట్ . బెడ్ లేంపుతో కలిసి వన్ అండ్ హాఫ్ వుంది.”

“అంటే..ఫ్లోర్ టు ఫ్యాన్ ఎండింగ్ పదిఅడుగుల ఎనిమిది అంగుళాలు.”

“ఎస్ సర్..”

“ ఫ్యాన్ బ్లేడ్స్ స్టార్టింగ్ నుంచి..లెవెన్ ఫీట్ టు ఇంచెస్ ?”

ఎస్ సర్!

“కాట్      హైట్ విత్ బెడ్ త్రి ఫీట్ ఫైవ్ ఇంచెస్.”

“కరెక్ట్ సర్”

*****

నవ్యఅపార్ట్మెంట్. నీరజ అత్తామామల ఫ్లాట్. చాలా పోష్గా వుంది.కాస్లీ ఫర్నిషింగ్స్..ఇంపోర్టెడ్ ఫర్నిచర్ తో.

“సర్!నాపేరు సత్యనారాయణ నవీన్ ఫాదర్ని.తను నాభార్య ప్రమీల . ఇంకా మావాడు రాలేదు. వచ్చేస్తాడు.”

“ఓకే! నీరజ మరణం గురించి మీఅభిప్రాయం?”

“నాఅభిప్రాయం ఎందుకు సర్. ఉరేసుకుని ఆత్మహత్యచేసుకుందని ఎంక్వయిరీ చేసి పోలీస్ కేసు మూసేసారు.”

“అది నాకు తెలుసు.నీరజ మీతో ఎలా బిహేవ్ చేసేది?”

“మాతో చాలా బాగుండేది.పెళ్ళైన తర్వాత రెండు నెలలు మాతోనే వున్నారు.అందరితో కలిసిపోయె స్వభావం .”

“ఐసీ ..పెళ్ళైన తర్వాత ఎన్ని సార్లు పుట్టింటికి వెళ్ళింది?”

“ఐదారు సార్లు.”

ప్రమీల జవాబు చెప్పింది.

“వన్ని యర్లో అన్నిసార్లా ?”

“ఇంటిమీద బెంగ అంటే తప్పదు కద సర్.”

“నవీన్ లాంటి భర్తని మీలాంటి అత్తామామల్ని పొంది కూడా జీవితాన్ని పొందలేక పోయింది. మీ అబ్బాయికి కార్ వుందా?”

“వుంది సర్.”

“అబ్బాయి కష్టమా ?మామగారి కట్నమా?”

ఇద్దరూ ముఖాలు చూసుకున్నారు.

“ఓకే ఐ కెన్ అండర్ స్టాండ్. అవినాష్ ! మనంబయలుదేరుదాము. అన్నట్లు రోజూ మీవాడు లేటుగానే వస్తాడా? యివ్వాళేనా?”

“ఆఫీసు లో పనినిబట్టి.”

“ఓకే !సీయూ.”

********

“బాస్ !నిన్న సాయంత్రం మనం నవ్యలో ఉండగానే నవీన్ మరో అమ్మాయితో కలిసి కారులోవచ్చి మాఫ్లాట్ కు యెవరు వచ్చారని వాచ్ మేన్ని అడిగి మనంవున్నంత వరకూ పార్కింగ్ లోనే వుండి పోయాడని రాధిక రిపోర్ట్. నవీన్ ఆఅమ్మాయి

వీడియో కూడా పంపించింది. జాకీకి ఫార్వర్డ్ చేశాను. జాకీ డీటెయిల్స్ సంపాదించి ఉంటాడు."

"అవినాష్! నీరజ ఫోన్ ఓపెన్ చేయాలంటే ఫింగర్ ప్రింట్ కావాలి . పోలీస్ కాల్ డేటా సంపాదించారు. శాండిల్యకు ఫోన్ చేసి ఎస్ ఎంఎస్ వాట్స్ యాప్ డేటాలు సంపాదించు . అలాగే నీరజ మరణించిన టైం కూడా ఎవిడేన్స్. పోస్ట్ మార్టంరిపోర్ట్ స్టడీ చెయ్.

రేపు..ఈ కేసు క్లోజ్ చేస్తున్నాం. రేపు టేన్నో క్లాక్కి ప్రెస్ మీట్ "

"బాస్! అంటే యిది హత్యేనని డిసైడ్ అయిపోయారా?"

"ఇన్ని క్లూలు దొరికాకకూడా నీకులైట్లు వెలగలేదంటే ..ఐపిటి మైబాయ్."

అవినాష్ రెండుచేతులలతో జుట్టుపీకేసుకోవాలన్న కోరికను బలవంతాన ఆపేసుకొని నుదురు రుద్దేసుకున్నాడు.

****

శాండిల్యఆఫీస్.

"డియర్ ఫ్రెండ్ మీరు ఆత్మహత్యని క్లోజ్ చేసిన కేస్ ఇన్వెస్ట్ గేట్ చేసాము.భయంకరమైన నిజం బయటపడింది. ఇది ప్రీప్లాన్డ్ మర్డర్.కానీ మీడిపార్టుమెంటు క్లోజు చేసిన కేసు."

"బాలీ !మేము క్లోజు చేసిన ఎన్నో కేసులు మీరు సాల్వ్ చేశారు. ఈ కేసులో కాళ్ళపారాణి ఆరకుండానే నీరజ ఆహుతయిపోయింది. ఈ దేశంలో ఎంతోమంది మహిళలు కట్నాల వేధింపులకు , మగవాడి దాష్టికానికి బలైపోతున్నారు.నాకు ఇద్దరు ఆడపిల్లలున్నారు. గోఎహెడ్..డిపార్టుమెంటు విషయం నేను చూసుకుంటాను."

“థాంక్స్ ఏలాట్..రేపు ప్రెస్ మీట్ పెట్టి ..”

అక్కడా ఇక్కడా ఎందుకు? కమీషనర్ గారి ఆఫీస్ లోనే . నువ్వన్నా నీ డిటెక్షనన్నా అయనకు చాలా యిష్టం నమ్మకం.”

“ఓకే అండ్ ఒన్స్ ఎగైన్ థాంక్స్ ఫర్ యువర్ కోఆపరేషన్.”

*******

మీటింగ్ హాల్లో డిపార్టుమెంటు అధికారులతో బాటు ప్రెస్ జనాలు..నవీన్ ఫ్యామిలీ మెంబర్స్ ..నీరజ అమ్మానాన్నలు బాలి కోసం ఎదురు చూస్తున్నారు.

కమీషనర్ ..శాండిల్యతో కలిసి వస్తున్న బాలిబృందాన్ని చూస్తూనే తమ హర్షాన్ని వ్యక్తపరిచారు.

బాలి మైక్ అందుకున్నాడు.

“నా పేరు బాలి ..థర్డ్ ఐ డిటెక్టివ్ ఏజెన్సీ మీఅందరకూ పరిచయమే.

నీరజ తల్లితండ్రులు మా ఆఫీసుకొచ్చి మాఅమ్మాయిది ఆత్మహత్యకాదు హత్యేనని ..అదనపు కట్నంముసుగులో అత్తా మామలు హత్య చేసివుంటారని ఏడ్చేశారు. డిపార్టుమెంటు క్లోజ్ చేసిన కేసు. తల్లిదండ్రుల ఆవేదనకు చలించిపోయి కేసు తీసుకున్నాను.

నీరజ హత్యచేసుకున్న ఫ్లాట్ లోకి అడుగుపెట్టగానే అర్ధమైపోయింది నీరజ వురేసుకోలేదని వురేసారని.”

హాల్లో అందరి ముఖాల్లో ఆచ్చర్యం ..ఆందోళన.

“డియర్ ఫ్రెండ్స్ ! ఒక్కసారి ఈ ఫోటోలు చూడండి.”

బాలి సంజ్ఞ చేయగానే జాకీ అందరికీ ఫోటోలు అందించాడు.

“ నీరజ ఫ్యాన్ కు వురేసుకుందన్న అభియోగం హండ్రెడ్ పర్సెంట్ కరెక్ట్.

ఫ్యాన్ కు నాలుగు అంగుళాల దూరంలో నీరజ హెడ్ వుంది.పోనీ ఆరు అంగుళాలు అనుకుందాము.అంతేగా?”

“అవును …అంతే దూరంలో వేలాడుతోంది.”

“ఆత్మహత్య చేసుకున్న గది హైటు పన్నెండు అడుగుల రెండు అంగుళాలు. ఇవి టేపుతో తీసిన కొలతలు కావు. టిఎస్ టీ అనే ఎలక్ట్రానిక్ డివైస్ తో తీసినవి.

పోతే ఫ్యాన్ కిందున్న మంచం మీద యెక్కి చీరతో వురేసుకుంది అన్నారు. నిజమే.మంచం ఎత్తు బెడ్ తో కలిపి మూడు అడుగుల ఐదు అంగుళాలు.

నీరజ ఎత్తు అయిదడుగుల మూడు అంగుళాలు .

మంచం మీద నిలబడినప్పుడు ఆ అమ్మాయి ఎత్తు త్రి పాయింట్ ఫైవ్ ప్లస్ ఫైవ్ పాయింట్ త్రి. టోటల్ ఎనిమిది అడుగుల ఎనిమిది అంగుళాలు.యింతవరకు కరెక్ట్ అంటారా?”

“ఎస్ ఎస్ ..ప్లీజ్ ప్రొసీడ్ సర్”

చానెల్స్ జనాలు సస్పెన్స్ తట్టుకోలేకే ముక్త కంఠంతో చెప్పేశారు.

"యా..కమింగ్ టు ద పాయింట్ .

ఎనిమిది అడుగుల ఎనిమిది అంగుళాల ఎత్తు నుంచి పదకొండు అడుగుల రెండు అంగుళాల యెత్తులో వున్న ఫ్యాన్ రాడ్ కి చీర ఒకఅంచు ముడేసింది. రెండోఅంచు తనమెడకు ముడేసుకుంది.యిందులో అనుమానించేది ఏమీలేదు.

ఎనిమిది అడుగుల ఎనిమిది అంగుళాల్లో తలకొలత తొమ్మిది అంగుళాలు మైనస్ చేస్తే మెడ వుంటుంది. అంటే యేడు అడుగుల పదకొండు అంగుళాల ఎత్తులోంచి నీరజ శవం వేలాడుతూ వుండాలి.ఒక్కసారి ఫోటోలు జాగ్రత్తగా చూడండి. రూఫ్ నుండి అడుగు పది అంగుళాల దూరమునుండి హేంగ్ అవుతోంది. దట్ మీన్స్ పది అడుగుల నాలుగు అంగుళాల హైట్ నుండి అన్నమాట.

యేడు అడుగుల పదకొండుఅంగుళాల యెత్తులో వేలాడ వలసిన శవం రెండు అడుగుల ఐదు అంగుళాలు జంపై వేలాడుతోంది"

హాలంతా నవ్వులతో నిండిపోయింది.

"సర్!మీరు శవాలు నడుస్తాయని నమ్ముతారా?"

ప్రెస్ జనాలు ప్రశ్నలు సంధించారు.

"నడుస్తాయో లేదో తెలియదుగానీ జంప్ చేయగలవని డిపార్ట్మెంట్ స్వయంగా తీసిన ఫోటోలు నిరూపించాయి."

అప్పటికే నవీన్ కుటుంబం జంపై పోవాలన్న ప్రయత్నాని గమనించిన కమీషనర్ ఆర్డర్ ఇచ్చేశారు.

“అరెస్ట్ దెం”

“కమిషనర్ సాబ్ !కొంచం టైం యిస్తే శవం రెండడుగులఐదు అంగుళాలకు ఎలా జంప్ అయ్యిందో అమ్మాయి నిండుజీవితాన్ని బ్లాస్ట్ చేసిన ఆరడుగుల బుల్లెట్ వివరిస్తాడు. వీడి మామగారు మా అల్లుడు ఆరడుగులని పొంగిపోయారు.

మీరు నీరజ ఆఖరి సారిగా యిచ్చిన మెసేజ్ ఆధారంగా ఆత్మహత్యని కేసు క్లోజ్ చేశారు.అది యెంత ఫేకో యెలా మేనేజ్ చేసాడో బుల్లెట్ చెప్పక పోతే బుల్లెట్ తోనే కక్కిద్దాం .”

దోషుల్లా నిలబడ్డ నవీన్ ఫ్యామిలీ మెంబర్స్ ను అసహ్యంగా చూస్తూ..

“చెప్పరా ..పిచ్చి ..”

ఆవేశంలో వూగి పోయాడో జర్నలిస్ట్ .

సిగ్గుతో ముఖం చూపించలేక తలదించుకుని..

“మేరేజ్ అయిన మూడు నెలల నుండి మీఅమ్మానాన్నలు అదనంగా కట్నం తేవాలని బలవంతం చేస్తున్నారు. నేను ఆరు సార్లు మా ఆమ్మానాన్నల్ని కలిసాను. పంటలు పండక మేమే ఇబ్బందుల్లో ఉన్నామని చెప్పారని చెప్పేది. నిన్న మీ అమ్మానాన్నా కట్నం తేకపోతే చంపేస్తామని బెదిరించారు.అదంతా నా ఫోన్లో రికార్డు చేశాను.నేను వుమన్ ప్రొటెక్షన్ సెల్ కు రిపోర్ట్ చేస్తాను. ఇంటికి ఆలస్యంగా వస్తానని మెసేజ్ పెట్టింది.నేను భయపడిపోయి అలా చెయ్యొద్దని నేను మానెజ్ చేస్తానని మాట్లాడితే కన్విన్స్ అయ్యి ఇంటికొచ్చింది.అమ్మానాన్నలతో చెప్పాను.చంపేద్దామని లేకపోతే మనం జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని నన్ను ఒప్పించారు.నేను ఆరుగంటలకే ఇంటికొచ్చాను. అమ్మానాన్నల సాయంతో గొంతు పిసికి చంపి వురి తీసాము.”

“నీరజ పెట్టిందన్న ఆఖరి మెసేజ్?”

“వురితీసాక ఫోన్ గుర్తొచ్చి నాఫింగర్ ప్రింట్ తో ఓపెన్ చేసి తన మెసేజ్ లన్నీ డిలిట్ చేసి నేనుపెట్టాను.ఈఫోను ఐదుఫింగర్ ప్రింట్స్ తో ఓపెన్ చేయవచ్చు.తనతో బాటు నా ఫింగర్ ప్రింట్ కూడా ఫీడయ్యివుంది.”

“ఆరున్నరకు ఉరితీసి ఏడుంబావుకు మెసేజ్ పెట్టావు.మీరు ఉరితీసిన బెడ్ రూం చూడగానే యిది ఆరడుగుల అల్లుడి నిర్వాకమని అర్ధమైపోయింది.డెత్ టైముకూ మెసేజ్ టైముకూ నలభైఐదు నిమిషాల గేప్ వుంది.అంటే చనిపోయిన నీరజ నలభైఐదు నిమిషాల తర్వాత  బ్రతికొచ్చి మెసేజ్ పెట్టింది కదూ?

అందుకే మెసేజ్  క్లిప్పింగ్స్ డేటా తెప్పించాను.

రేపు చానెల్లోన్లక్లిప్పింగ్స్ చూపించాలంటే మీకు ఉపయోగపడతాయి. నీరజ రికార్డు చేసిన వీడి అమ్మానాన్నల భాగోతం కూడా వుంది.*




అది రైలు స్టేషన్ నుంచి బస్టాండుకు వెళ్ళే దారి. ఆ దారి రైళ్ళు వచ్చి వెళ్ళే వేళల్లో రద్దీగా వుంటుంది . స్టేషన్ నుంచి వెళుతున్నప్పుడు ఎడమ వైపు ఓ మర్రి చెట్టు వుంది. ఆ మర్రి చెట్టు క్రింద భిక్షాటన చేసుకుని బ్రతికే భిక్షగాళ్ళ కాపురాలున్నాయి.

ఆ కాపురాల్లో ఒకటి అవిటి వాడు ముసలయ్యది.ముసలయ్యకు ఇద్దరు పిల్లలు. కొడుకు, కూతురు. కొడుకు పేరు అప్పయ్య. కూతురి పేరులక్ష్మి. పాపం...లక్ష్మి సంవత్సరం క్రితం ఓ లారీ ప్రమాదంలో అక్కడే పోయింది. ఇక మిగిలి వున్నదిఆ తండ్రీ కొడుకులే! వాళ్ళకు భుక్తి ఆ మోస్తారైన వూరిలో భిక్షాటనే. కొన్ని సందర్భాల్లో ఆ వూరిలో ఏ మూలన్నా పెళ్ళిళ్ళు, పురుడ్లు, వేడుకలు, దేవుడి ఉత్సవాలంటూ జరిగితే ఆ తండ్రీ కొడుకులకు పండగే! అలాంటప్పుడు వాళ్ళు ప్రతి వీధి తిరిగి తిరిగి అడుక్కు తిన వలసిన అవసరం వుండదు.

ఇక తతిమ్మా కాపురాల్లో మరొకటి అనాధ చుక్కమ్మది. ఆమె వృత్తి ఆరైలు స్టేషను లోనే చివరి ఫ్లాట్ ఫారానికి అర్ధ కిలో మీటరు దూరంలోని సిక్కు లైనులో ఆగి వున్న ఓ బోగీలో పక్కలు వేయడం పొట్ట పోసుకోవడం .

చట్ట రీత్యా, మానవత్వపు దృష్ట్యా చుక్కమ్మ చేసేది నేరమే! ఆ సంగతి ఆమెకూ తెలుసు. అయినా గత్యంతరం లేక ఆమెకు ఆ పనే సులువైదనుకొంది పొట్ట కూటికి.

చుక్కమ్మ తన వద్దకు అలవాటుగా వచ్చి వెళ్ళే వాళ్ళ కళ్ళకు ధగ ధగ మెరిసిపోతూ రంభలా కనబడుతుందేమో కాని, వాస్తవానికి చుక్కమ్మ బక్క చిక్కి నల్లగా పొట్టిగా వుంటుంది పాపం.

ఆ రోజు...

"ఒరేయ్ అప్పన్నా! సిల్లర ఎంతొచ్చినాదో సూడూ!"అప్పటి వరకూ భిక్షాటనలో సంపాదించిన చిల్లరను జొలె నుంచి తీసి బల్ల లాంటి బండ మీద పోసి ప్రక్కనే కూర్చొని కొడుకునడిగాడు ముసలయ్య.

తండ్రికి ఎదరే కూర్చొన్న అప్పయ్య వేటికవి వేరు వేరుగా రూపాయి, రెండు రూపాయలు, అయిదు రూపాయలంటూ లెక్క పెట్టి ఓ లక్షకు మించి పోయిన లక్షాధికారి ఠీవితో"అయ్యా!నాలుగు వందల లొంభై"అన్నాడు.

అప్పుడు ఇద్దరి ముఖాల్లో వెయ్యి జ్యోతులు వెలిగాయి. ఆ డబ్బు మొత్తాన్ని జొలె సంచిలో వేసుకొసుకొన్నాడు ముసలయ్య.

పొద్దుట్నుంచి తండ్రితో పాటు తిరిగి తిరిగి అలసి పోయిన అప్పయ్య తన చంకలో వున్న ప్లాస్టిక్ సీసా లోని నీళ్ళు తాగి సగం కాల్చి

వుంచుకొన్న బీడీ ముక్కను చెవి లోంచి తీసి ముట్టించుకున్నాడు.

"ఏరా...అప్పన్నా! మరిక ఎల్దామా?"అన్నాడు ముసలయ్య ఆకలికి కడుపు లోని ప్రేవులు అరుస్తుంటే.

"గంట ఒకటయినాది. అన్నానికేగా...పద" అని మళ్ళీ “మరి మందయ్యా!"అడిగాడు అప్పయ్య.

"మందు లేకుండానా!? వుందిలేరా...పద"అంటూ అక్కడ్నుంచి లేచాడు ముసలయ్య.

తండ్రీ కొడుకులిద్దరూ పెద్ద బజారు బ్రాందీ షాపులో బాగా మందు తాగి పక్కనే వున్న మిలిటరీ హోటల్లో మటన్ బిరియాని మెక్కేసి మరో లోకంలో విహరిస్తూ మర్రి చెట్టు వద్దకు దారి తీశారు.

సహజంగా మనిషికి ఏ లోటు లేకుండా అన్ని సుఖ భోగాలతో జీవితం సాఫీగా సాగుతుంటే దేవుడొకడున్నాడన్న సంగతే మరచి పోతాడట. అలాంటప్పుడు భిక్షాటనతో జీవితం సాగించే ఈ తండ్రీ కొడుకులు ఇవాళ పీకల వరకూ తాగి వొళ్ళు కొవ్వెక్కి వాళ్ళ స్థితి గతులను సైతం మరచి పోయి మరో లోకంలో విహరిస్తున్నారంటే వాళ్ళకిక దేవుడితో పనేముంది? కనుకనే కన్నూ మిన్నూ తెలియకుండా పొగరుతో వూగి పోతున్న అప్పయ్యకు అప్పుడు చుక్కమ్మ గుర్తుకొచ్చింది. ఆమె నల్లగా పొట్టిగా వున్నా తాగిన మత్తులో వున్న తనకు అందంగా కనబడిందేమో మరి వెంటనే ఆమె కౌగిట్లో చేరి పోవాలన్న వుద్యేశ్యంతో"అయ్యా! నువ్వు ఇంటికి పో! నేనలా ఎళ్ళొత్తా"అంటూ చక చకా నడిచాడు చివరి ప్లాట్ ఫాం దాటి సిక్కు లైనుకు అప్పయ్య.

"చుక్కా! ఇందా వంద రూపాయలు. తీసుకోని లోనికి పద" ఎదరే నిలబడి తూలుతూ అన్నాడు అప్పయ్య.

ఒక్క నిముషం చలించి పోయింది చుక్కమ్మ. 'అప్పన్న తన కోసం వచ్చాడా?!' భయాందోళనలతో కూడుకున్న ఆశ్చర్యం తనలో చోటు చేసుకోగా, తన కళ్ళను తనే నమ్మ లేక పోయింది.

"అప్పన్నా...నువ్వూ...!"ధైర్యాన్ని కూడ దీసుకొని అడిగింది చుక్కమ్మ.

"ఆ..నేనే"నాగు పాములా బుస కొడుతూ ఆకలితో వేచివున్న బావురు పిల్లిలా అంగలార్చుతున్నాడు అప్పయ్య. అప్పుడు అతనిలో కామ వాంఛ తప్ప మరేమీ కన బడ లేదు చుక్కమ్మకు.

"ఏందే...చుక్కా! అట్టా సూత్తూ నిలబడ్డావ్! పైసలిత్తున్నానుగా...కావాలంటే ముందే తీసుకో! పద...లోనికి!" అంటూ చేతిలో నలిగి వున్న వంద రూపాయల నోటుని తీసి చుక్కమ్మ చేతిలో వుంచాడు అప్పయ్య.

'ఛీ! వీడెంతటి నీచుడో! ఇంతటి నీచమైన కోరిక వీడికీ పుట్టిందంటే' అని మనసులో అనుకొంటూ అప్పయ్యకు ఏదో చెప్పాలనుకొని చెప్పలేక

"అప్పన్నా! నా మీద నీకూ ఆశ కలిగిందా?"అని మాత్రం అనగలిగింది చుక్కమ్మ.

"ఏం...నేను మగాడిని కాదా?...నాకా ఆశ రాకూడదా?" అడిగాడు అప్పయ్య.

పిచ్చిగా నవ్వింది చుక్కమ్మ. అప్పయ్య కళ్ళ లోకి సూటిగా చూస్తూ "నువ్వు మగాడివే! అందుకేగా కడుపు నిండే సరికి వొళ్ళు తెలియని పరిస్థితిలో నన్నాశపడి ఇందాకా రాగలిగావు. నిజం గానే... అప్పయ్య నా సొంత అన్నయ్య లాంటి వాడని నిత్యం అనుకొంటున్న నాకు ' అన్న' అనే పదానికి అర్థం లేకుండా చేస్తున్నావ్! నీ మీద నాకున్న అభిమానానికి, గౌరవానికి మనిద్దరి మధ్య నేననుకొనే అన్నా చెల్లి అనుబంధానికి భంగం కలిగిస్తున్నావ్! అయినా ఈ బక్క చిక్కిన శరీరంలో నీకేం సుఖం దొరుకుతుందని?. చూడూ! ఈ ఎముకల గూడు ఇంకొంత కాలం బ్రతకాలని, ఆ బ్రతికే కొద్ది కాలం ఈ దేహంలో ఊపిరుండాలని, అందుకు కడుపుకు తిండి అవసరమని, దాన్ని సంపాయించుకునేందుకు ఖర్మ కొద్ది చీమూ నెత్తురు లేని మనిషిగా తయారై ఈ పాడు పని చేస్తున్నాను. తద్వారా ఈ మనుష్యుల్లో మృగాల్ని చూస్తున్నాను . ఓ తల్లి కడుపున పుట్టక పోయినా ఆ మర్రి చెట్టు క్రింద తోడైన నిన్ను నా సొంత అన్నగా భావించుకొని మీతో కలిసి మెలిసి బ్రతుకుతున్నాను. కానీ...ఇవాళ నిన్నూ నా కస్టమర్లలో ఒకనిగా చూసుకోమంటున్నావు. అయితే రా" అంటూ అప్పయ్య చేతిని పట్టుకొని బరబరా బోగీ లోని టాయ్ లెట్ లోకి లాక్కెళ్ళి బొడ్లో దోపుకొన్న పమిటను తొలగించి ఎదరే నిలబడి "రారా...అప్పన్నా! నీలో సెలరేగి సెగలు కక్కుతున్న ఆ కామ దాహాన్ని తీర్చుకో"అంటూ స్థానువుగా నిలుచుండి పోయింది చుక్కమ్మ.

చుక్కమ్మ మాటలు చెంప చెల్లుమనిపించినట్లయయ్యింది అప్పయ్యకు. ఆ దెబ్బతో క్షణాల మీద కైపు దిగిపోయింది. నిద్రనుంచి దిగ్గున లేచిన వాడిలా కళ్ళు నులుపుకొని చుక్కమ్మ లోకి సూటిగా చూశాడు. అప్పుడు అప్పయ్యకు సంవత్సరం క్రితం అక్కడే లారీ ప్రమాదంలో ప్రాణాలను పోగొట్టుకొని అర్ధనగ్నంగా, అనాధ శవంగా రోడ్డు మీద పడి వున్న తన చెల్లెలు లక్ష్మి యెద మీది

పమిటను తను సర్ది కప్పిన దృశ్యం తన కళ్ళ ముందు కదలాడింది. ఇంకేం మాట్లాడకుండ చుక్కమ్మ పమిటను ఆమె ఎదపై కప్పి అప్పటికే తన కళ్ళనుంచి కారి పోతున్న కన్నీళ్ళను తుడుచు కొంటూ టాయ్ లెట్ డోరు తెరచుకొని గబగబా నడుచుకొంటూ వెళ్ళి పోతుంటే...పమిటను బాగా సర్దుకొని బోగీ లోంచి బయటి కొచ్చి అప్పయ్య వేపే చూస్తూ నిలబడ్డ చుక్కమ్మకు కళ్ళమ్మట కన్నీళ్ళు కారిపోతుంటే తుడుచుకొంటూ అడుగు తీసి ముందుకు వేయబోయింది.

అంతలో...

"ఏయ్ చుక్కా! తప్పించుకు పారిపోవాలని చూస్తున్నావా!...అదేం కుదరదు. నా మామూలు నాకిచ్చి మరీ వెళ్ళు "అంటూ కాబూలి వాలా మాటల ధోరణి తో చేయి చాచి నిల బడ్డాడు పోలీసు రాములు.

"ఇందా తీసుకో "అంటూ అలవాటు ప్రకారం యాంత్రికంగా ఓ నలిగిన ఇరవై రూపాయల నోటును బొడ్లో నుంచి తీసి పోలీసు రాములు చేతిలో వుంచింది చుక్కమ్మ.

కాని,తన మనసేమో...

మనిషిని మనిషిగా చూడలేని, జాలి, దయలకు అర్థం తెలియని, పడుపు వృత్తితో పొట్ట పోసుకొంటున్న తన వద్ద పావలా డబ్బుకు కక్కుర్తి పడే ఈ నిర్దాక్షిణ్యపు పోలీసు రాములుతో---

అంతకు ముందే ఆమె ద్వారా కనువిప్పు కలిగి తల్లి చెల్లి అన్న పదాలకు అర్థం తెలుసుకొని మహా మనిషిగా మారి పోయిన అప్పయ్యను పోల్చుకొని పిచ్చిగా నవ్వుకొంటూ మర్రిచెట్టు వద్దకు నడిచింది చుక్కమ్మ...




ఆఫీసులో పని ఒత్తిడి ఎక్కువగా వుండడం వల్ల నాకు కాస్త విశ్రాంతి కావాలన్న వుద్దేశ్యంతో నేను ఓ రెండు వారాలు సెలవు పెట్టుకొని ఇంట్లోనే వున్నాను.కాని నా దినచర్యల్లో ఒకటైన మా పాపకు యూనిఫాం వేసి,బ్యాగులో పుస్తకాలు సర్ది బైకులో స్కూలుకు తీసుకువెళ్ళడం నాకు తప్పలేదు. అలాగే చేస్తున్నాను.అయితేపాపను స్కూల్లో దిగబెట్టి ఇంటికొచ్చి టిఫన్ తిన్న తరువాత చక్కగా దినపత్రిక చదవడం, టీవి చూడ్డం, నా శ్రీమతితో పిచ్చాపాటి మాట్లాడ్డం, హాయిగా ఓ రెండు గంటల పాటు నిద్ర పోవడం రెండు రోజుల్లోనే అలవాటు చేసుకున్నాను.

మాపాప చదువు తున్నది ఓ కార్పోరేటు స్కూలు. బోలెడు డబ్బు పోసి అందులో మూడవ తరగతి చదివిస్తున్నాం. మాపాప తెలివి కలది.కాని కాస్త బద్ధకస్తురాలు.తనకు అన్నం కూడా నేనో లేక నా శ్రీమతో దగ్గరుండి తినిపించాలి.లేకుంటే అలాగే అన్నం తినకుండా రోజంతా వుండి పోతుంది.అందుకని తనకు స్కూలుక్కూడా లంచ్ తీసుకు వెళ్ళడానికి మాకు నమ్మకమైన ఓ పని మనిషిని పెట్టుకున్నాం.ఆమే పాపకు లంచ్ తినిపిస్తుంది.సాయంత్రం ఇంటికి తీసుకువస్తుంది.

ఓ రోజు నా శ్రీ మతి బాగా తినగలిగిన ఓ మనిషికి సరిపడేంత పాసి పోయిన అన్నాన్ని,కూరల్ని చెత్త బుట్టలో వేస్తోంది గమనించాన్నేను. వెంటనే ఆమెతో "అంత మితిమీరి వండుకోవడమెందుకూ?అది అలా పాసి పోయిన తరువాత పడేయడమెందుకూ?"అని కాస్త కోపంగా అడిగాను. అందుకావిడ సాధారణంగా నా ముఖంలోకి చూస్తూ "పాప రాత్రి మీరు బజారు నుంచి తెచ్చిన జంక్ ఫుడ్డును తిని భోంచేయకుండా పడుకొందండి. అందుకే ఆ భోజనం మిగిలి పోయింది. పాసి పోయిన భోజనం తినలేముగా!అందుకే పడేస్తున్నాను “అంది.

నాకు కోపం కట్టలు తెంచుకొంది. ఎలాగోలా తమాయించుకొని "అయినా అంత ఫుడ్డును చెత్త బుట్ట పాలు చెయ్యక పోతే పనిమనిషికి యివ్వలేక పోయావా? “అడిగాను నా ముఖంలో కోపాన్ని కనుబరుస్తూ.

"పని మనిషికి ఇవ్వడం నాకు ఇష్టం వుండదు.అందుకే అలా చేశాను"అని తెగేసి చెప్పింది నా శ్రీమతి. ఇక ఆమెతో మాట్లాడ్డం వ్యర్థమనుకొని కోపాన్ని దిగమింగు కున్నాను.అయినా మనసు పూరుకోలేక "అలా అంతంత ఫుడ్డును పడేయడంలో నష్టం మనకే తెలుసుకో!నిర్ణయం నీ విజ్ఞతకే వదిలేస్తున్నాను"అనిమౌనంగా పడగ్గదికెళ్ళి దిన పత్రిక చదవడంలో నిమగ్నమైయ్యాను.

ఆ ఘటన మా యిద్దరికి ఓరెండు రోజులపాటు మాటలు లేకుండా చెసింది.మరో రెండు రోజుల్లో మా మధ్య వున్న ఆ కోప తాపాలు సర్దుకొని మామూలు పరిస్థితులు నెలకొన్నాయ్.

ఓ నాలుగు రోజులు గడిచిన తరువాత నా శ్రీమతి నాతో "ఏమండీ!సెలవుల్లో వున్నారని అలా తిని మంచానికి అడ్డం పడి నిద్ర పోకపోతే వంట, ఇంటి పనుల్లో నాకు కాస్త సహాయం చెయ్యొచ్చుగా!"చతురుగానే అడిగింది.

"ఇదిగో! నేను ఆఫీసుకు సెలవు పెట్టింది రెస్టు తీసుకోవడానికి కాని నీకు పనులు చేయటానికి కాదు"అనిచెప్పి మారు మాటకు చోటివ్వకుండా గట్టిగా కళ్ళు మూసుకొని ముసుగు తన్ని పడుకున్నాను. అయితే నా మనసేమో ఆమె అన్న మాటల్లో న్యాయముందనుకొని రేపటి నుంచి తను చేసుకొంటున్న పనుల్లో సహాయ పడాలని నిర్ణయం తీసుకొంది.

అందుకే అనుకున్నట్టే మరుసటి రోజు ఉదయం నేను లేచిన దగ్గరి నుంచి నా శ్రీమతికి వంట, ఇంటి పనులతో పాటు మార్కెట్టుకు వెళ్ళడాలంటూ అన్నిటిలో సహాయ పడుతూ,అప్పుడప్పుడు ఆమెతో చతుర్లాడుతూ,చిన్న చిన్న చిలిపి చేష్టలతో స్వల్పమైన ఆనందం పొందుతూ హాయిగానే వున్నాను.

నేను అలా హాయిగా నా సెలవులను ఎంజాయ్ చేస్తున్న సమయంలో మా పాపకు లంచ్ తీసుకువెళ్ళే పని మనిషి వాళ్ళ బంధువుల పెళ్ళని చెప్పి వారం రోజులు సెలవు తీసుకొని వూరెళ్ళింది.దాంతో మా పాపకు లంచ్ తీసుకు వెళ్ళడం,ఆమెను సాయంత్రం ఇంటికి తీసుకు రావడమన్న ఆ రెండు పనులను కూడా నాకే అప్ప చెప్పింది నా శ్రీమతి. అది మా పాపతో కూడికొన్న విషయం కనుక నేనూ తప్పదన్నట్టు వెంటనే ఒప్పేసుకొన్నాను.

మరుసటి రోజు పాపకు లంచ్ తీసుకొని స్కూలుకు వెళ్ళాను.రోజూ మా పాప లంచ్ తినే చెట్టు క్రింద కూర్చొన్నాను. కాస్సేపటికి

లంచ్ బెల్ మోగింది. పిల్లలందరూ బిలబిలమంటూ డైనింగ్ హాలుకు వెళ్ళారు.కొందరేమో చెట్లక్రిందకొచ్చి కూర్చొని లంచ్ బాక్సులు విప్పుకొని తినసాగారు.

మా పాప కూడా వచ్చింది. నేను తయారుగా వుంచుకున్న లంచ్ బాక్సును విప్పి మా పాప ముందుంచి స్పూను చేతికందించి నీళ్ళ బాటిల్ను ప్రక్కనుంచాను.పాప అన్నంలో చారు కలుపుకొని స్పూనుతో అటూ ఇటూ కెలుకుతూ అప్పుడప్పుడూ ఓస్పూను అన్నం నోట్లో పెట్టుకొంటూ నాతో కబుర్లు చెబుతూ తింటోంది.అప్పుడు నేను' మాపాప అన్నం మొత్తం తినాలిరా భగవంతుడా!'అని మనసులో అనుకొంటూ ఆమె కబుర్లను వింటూ అటుగా చూస్తుండగా మా పాపలా ఇంకో సెక్షన్లో మూడవ తరగతి చదువుతున్న ఓ పాప లంచ్ బాక్సుతో వచ్చింది. మా పాప వద్దకొచ్చి'హాయ్ 'చెప్పి కాస్త దూరంలో మ్యాటును పరచుకొని చక్కగా బాసింపట్లు వేసుకొని లంచ్ బాక్సు విప్పుకొంది. చిన్న ప్లేటులో తను తినగలిగినంత అన్నం పెట్టుకొని చారుతో కలుపుకొని దుంప వేపుడును నంజుకొంటూ పది నిముషాల వ్యవధిలో చక్కగా తింది. దాదాపు సగం అన్నం,చారు,దుంప వేపుడును బాక్సులోనే వుంచుకొని సర్దుకొని లేచి చేతులు కడుక్కొంది.మా పాపేమో ఇంకా అన్నాన్ని కెలుకుతూ మరో మూడూ స్పూనులు మాత్రమే తింది.అప్పుడు ఆ పాపతో మా పాపను పోల్చుకోవడం తప్పని సరైంది నాకు.

"ఇక అన్నం వద్దు డాడీ! అన్నాన్ని పడేయండి.నేను మంచి నీళ్ళు తాగి చేతులు కడిగేసుకొంటాను “అంది మా పాప బద్ధకంగా.

"కాస్త తినమ్మా! నీకు చాక్ లెట్లు కొని పెడతాగా “బ్రతిమాలాను.

"నో డాడీ! నేను రోజూ తినేంతే తిన్నాను. ఇక తినలేను “అంటూ భీష్మించుక్కూర్చొంది.

"సరే నీ యిష్టం" అన్నాను.అంటే ప్రతి రోజూ మా పని మనిషి వద్ద కూడా ఇలాగే చేస్తుందనుకొన్నాను.వాళ్ళ అమ్మ అంత కష్టపడి వండి బాక్సులో పెట్టి పంపుతుంటే మా పాప దాన్ని చెత్త బుట్ట పాలు చేస్తోందని అప్పుడు గ్రహించాను.మా పాప విషయంలో కూడా నాకు కాస్త కోపంతో కూడికొన్న బాధ కలిగింది. సర్దుకోక తప్పలేదు.

ఇక అవతలి పాపయొక్క క్రమశిక్షణలో కూడికొన్న మంచి పద్ధతులు నన్ను ఆకట్టుకొన్నాయ్ .అయితే అదే సమయంలో తను తిన్న అన్నం పోను ఎక్కువ అన్నాన్ని బాక్సులో ఎందుకు దాచుకొందో అర్థంకాక ఒకవేళ మిగిలిందని ఇంటికి తీసుకు వెళుతుందేమోనన్న సందేహం నాకు రాగా, ఆ సందేహాన్ని అప్పుడే నివృత్తి చేసుకోవాలన్న వుద్దేశ్యంతో

"పాపా! అంత అన్నాన్ని పక్కన పెట్టావే...దాన్ని తీసుకొచ్చి ఈ చెత్త బుట్టలో పడేస్తావా?"అడిగాను మా పాప కెలికి వదలి పెట్టిన అన్నాన్ని అక్కడే వున్న చెత్త బుట్టలో వేస్తూ.

"లేదంకుల్ !గేటుకు వెలుపల ఓ ముసలి భిక్షగత్తె వుంది. ఆమెకు పెడపతాను"అంది ఆ పాప. ఆశ్చర్య పోయాన్నేను. 'మూడవ తరగతి చదువుతున్న ఆ చిన్న పాపకు ఇంతటి గొప్ప మనసా!?'పాప తన ఆకలి తీర్చుకోవడం మామూలే! కాని ఇంకొకరి ఆకలి తీర్చాలనుకోవడంలో ఆమెలోని జాలి,దయలకు అద్దం పట్టి నట్టుంది.

"ఏమ్మా! ఆ భిక్షగత్తెఎంగిలి పడ్డ అన్నం తినదా?" సందేహంతో అడిగాను.

"ఆమెకు ఎలా పెట్టినా తింటుందంకుల్ !కాని ఎంగిలి పడ్డది ఏదైనా సరే ఇంకొకళ్ళకు తినమని యివ్వకూడదట.అది పాపమని మా డాడీ చెప్పారు." ఈ సారి షాక్ తిన్నాన్నేను.

కారణం నేనెప్పుడు నా పాపకు అలాంటి మంచి మాటలు చెప్పన పాపాన పోలేదు.

కొద్దీ క్షణాల తరువాత "అంటే ఇలా రోజూ ఆవిడకు అన్నం పెడుతుంటావా? "ప్రశ్నించాను.

"అవునంకుల్ ముసలావిడ నన్ను నమ్ముకొనే వస్తుంది.మా డాడీ చెప్పారూ...ప్రపంచంలోనే ఫుడ్డును వేల టన్నుల కొద్ది వేస్టు చేసేది మన దేశమట. అలాగే అన్నం లేక ఆకలితోనే ఎక్కువ మంది ప్రాణాలను కోల్పోయేది కూడా మన దేశంలోనేనట. అందుకని మనకు ఎక్కువ అనిపించే అన్నాన్ని వ్యర్థం చేయకుండా ఆకలితో వున్న మరొకళ్ళకు పెట్టాలని మా డాడీ చెప్పారు. ఆ పనే నేను చేస్తోంది. రండి మీ కాముసలావడను చూపుతాను "అంటూ నా చేయి పట్టుకొని గేటుకు బయట చెట్టుక్రింద కూర్చొని వున్న ఆ భిక్షగత్తె వద్దకు తీసుకొని వెళ్ళి నేను చూస్తుండగానే ఆమె బాక్సులోని అన్నం, చారు, దుంప వేపుడు భిక్షగత్తె పళ్ళెంలో వేసింది ఆపాప. ఆ భిక్షగత్తె ఆవురావురంటూ అన్నాన్ని కలుపుకొని తినసాగింది. చలించి పోయాన్నేను.

ఇంత చిన్న వయస్సులో ఈ పాపకు అంతటి గొప్ప మనసునిచ్చిన ఆ భగవంతుడికి, పద్ధతిగా తీర్చి దిద్దుతున్న ఆమె తల్లి,తండ్రికి మనసులోనే దణ్ణం పెట్టుకొన్నాను.అదే సమయాన ఆ పాప చెప్పినట్టు మన దేశంలో టన్నుల కొద్ది ఆహారాన్ని వ్యర్థం చేస్తున్నారని, అన్నము లేకుండా చనిపోయే జనం కూడా మన దేశంలోనే ఎక్కువ మంది వున్నారని అప్పుడు తెలుసుకున్న నేను అదః పాతాళానికి కృంగి పోయాను.ఆపాప చెప్పిన మాటల్ని అస్సలు వూహించ లేక పోయాను,ఆ పాప ఎప్పుడు తన క్లాసుకు

వెళ్ళి పోయిందో కూడా నేను గమనిచలేదు,ఇక నా మనసు పదే పదే అదే...ఆ పాప మాటల్ని ఆలోచింప సాగింది.ఆ పాప చెప్పిన ఆ మాటల్ని ఇంకాస్త వివరణతో నా ఇంట్లో నా పాపకు వాళ్ళమ్మకు చెప్పాలనుకొన్నాను.చెప్పడమేకాదు ఆ పాలసీని వెంటనే మా ఇంట్లో కూడా అమలు పరచాలనుకున్నాను .ఇందు వల్ల నా ఇంట మిగిలిపోయే ఫుడ్డు వ్యర్ధంగా చెత్త బుట్టకు పోకుండా ఆ ఫుడ్డును సంపాయించుకునేందుకు శక్తి లేని వికలాంగులకు, వృద్ధులకు,అనాధలకు చేరేలా చేయాలనుకున్నాను.అవును.'నో ఫుడ్డు వేస్టు' అన్నమాటను నా మనసులో రాసుకొని దాన్ని రేపటినుంచే అమలుపరచాలని నిర్ణయం తీసుకొని నా పాపను క్లాసుకు పంపించి నేను బైకు వద్దకు నడిచాను.




ఎందుకు నాన్నా?ఇంకా రోజూ ఆ డొక్కు నాటు చెక్క పడవ నడుపుతావు.వదిలేయి రాదూ.అందరూ మోటారు బోటు మీదే గోదారి దాటుతున్నారు.నీ పడవ,బ్రతిమాలి ఎక్కమన్నా ఎవరూ ఎక్కరు.అదీ కాక నీ ఆరోగ్యం కూడా సరి లేదు కదా.అందుకని నువ్వు ఈ పడవ నడపడం మానేసి,ఆ సుబ్బారావు గారి కొబ్బరి తోటలో, కొబ్బరి కాయలు దింపించే పనిలో చేరొచ్చుగా.అడిగాడు శ్రీను, కాలేజీ పుస్తకాలు సర్దుకుంటూ.

అలా నా పడవని ఏం అనమాకరా అయ్యా.తల్లి వయసు మళ్లిందని వేరొక మారు తల్లిని తెచ్చుకుంటావా?నా వృత్తి కూడా అంతేరా.నాది సేదస్తవో, పిచ్చో,ఎర్రో,ఆ నాటు పడవని నమ్ముకునే మిమ్మల్ని పెంచాను, పెద్ద సేశాను.మీ అక్కని ఓ అయ్య సేతిలో పెట్టాను.ఆ పడవ నడిపే నిన్నూ సదివిత్తనాను.అది నా సొంత పడవరా.అదీ నా బిడ్డ లాంటిదే.

ఆ,ఆ,చాల్లే నాన్నా .ఆ పడవనంటే చాలు నీకు పొడుచుకొస్తుంది.అయినా,రోజంతా పడవ అటూ,ఇటూ, తిప్పినా నీకు రోజుకి వంద రూపాయిలు రావడం లేదు.నీకు తోడుగా ,నీలాంటి పిచ్చోడే ఆ ఎంకడు కూడా.చెప్పాడు శ్రీను అసహనంగా.

అవున్రా.ఆడూ,నేనూ ఒకేసారి పడవలు తిప్పడం మొదలెట్టాం.ఇప్పుడంటే మోటారు బోట్లు,స్టీమర్లూ వచ్చినై గానీ ,అప్పుడు అలా కాదు.పెళ్లి జంటల్ని ఇటు నుండి అటు ,అట్నుండి ఇటు దింపాలన్నా,పెద్ద మడుసులు ఎవరైనా పక్క ఊళ్లనుండి ఈ గోదారి దాటి మనూరు రావాలన్నా ఓ రెండ్రోలు ముందే నాకు గానీ,ఎంకన్నకి గానీ సెప్పేవారు.అలాటి పెద్ద,పెద్దోళ్ళు తిరిగిన పడవల్లో నీలాటి ,నీ స్నేహితుల్లాంటి పిల్లలు ఎక్కలేకపోతున్నానంటున్నారు.అదేవంటే ఆలస్యం, నెమ్మదిగా తీసుకెల్తాది.మోటు పడవ అంటున్నారు.చెప్పాడు చిన్న నవ్వుతో.

పోన్లే నాన్న .నీ మాట నీదే.అవన్నీ వదిలేయి .అన్నం వార్చిన గంజి కుండలో ఉంది.తాగడం మర్చిపోకు.నేను కాలేజికి వెళ్లొస్తాను.చెప్పాడు శ్రీను.

అదేందిరా .ఇంత బేగినా .?

అవును మరి.ఇవాళ పరీక్ష ఉంది కదా.అందుకే .

అట్టనా.ఎల్లిరాయ్యా.పరిచ్చ బారాయి.నేను కూడా గంజి తాగి,కాసేపాగి నేను పడవ కాడికే ఎల్లాల.చెప్పాడు శివుడు.

శ్రీను వెళ్ళిన కాసేపటికి,శివుడు కూడా పడవ దగ్గరకే వెళ్ళాడు.ఓ వైపుగా దీర్ఘంగా చూశాడు శివుడు.శ్రీను,అతని స్నేహితులు ,ఇంకా అక్కడే ఉన్నారు.వాళ్ళని చూసిన శివుడు, ఆశ్చర్యంగా పరుగున కొడుకు దగ్గరికి వెళ్ళి ,

ఏందిరయ్యా! ఇంకా నువ్వు పరిచ్చకి పోలా.అడిగాడు, ఆతృతగా.

లేదు నాన్నా.మోటారు బోటు పాడయిందట.ఇంకోటి అవతలికి వెళ్ళి ఇంకా రాలేదు.అందుకే ఇక్కడే ఉండిపోయాం. అట్టనా!రండి నా పడవలో దిగబెడతా.అంటూ పరుగున వెళ్ళి ,పడవ కట్టిన తాడు విప్పి,చుక్కాని తీశాడు. కానీ ,శ్రీను స్నేహితులు మాత్రం ,ముందుకు కదలకుండా, ఏమి అనుకోకు శ్రీను .ఆ పడవలో వెళితే ,ఆలస్యం అయిపోవచ్చు.అలా జరిగితే మన సంవత్సరం చదువు మొత్తం పోతుంది.

ఆ మాటలు విన్న శివుడు,బాబూ ,అలా అనమాకండి.నా పడవ కారణంగా,ఎప్పుడూ,ఎవరికీ ఏ విదమైన నష్టం కాలేదు.నిజం బాబూ.ధైర్నంగా రండి బాబూ.అట్టా దింపేత్తాను.చెప్పాడు శివుడు.

శ్రీను,అతని స్నేహితులూ,కాస్త మొహమాటంగానే పడవెక్కారు.శివుడు, పడవని వేగంగా తెడ్డు వేస్తున్నాడు.దాంతో కొంచెం ఆయాసం అనిపించి,ఛాతీ మీద చేయేసుకుని ఆయాసపడుతున్నాడు.అది గమనించిన శ్రీను,నాన్నా ,నీకు నలతగా ఉంటే ,పడవ కాసేపు ఆపేసి స్తిమిత పడు.చెప్పాడు.వద్దులేయ్యా .మీకు అవతల పరిచ్చకి ఆలశ్యమైపోతాది.అలా గాని జరిగి,మీరు పరిచ్చకి ఎల్లలేకపోతే ,నా పడవకి ఎంత సెడ్డ పేరు.నా పడవకి సెడ్డ పేరొత్తే నాకు సెడ్డ పేరొచ్చినట్టే, అంటూ మరి కాస్త వేగంగా తెడ్డు వేయసాగాడు.ఒడ్డు వచ్చేసింది.శివుడు ఒక్కసారిగా కూలబడి కూర్చుని,గుండె పట్టుకున్నాడు.

ఏమైంది నాన్నా,కంగారు పడ్డాడు శ్రీను.

ఏం లేదురాయ్యా.గబా,గబా తెడ్డు ఏసాగా .అందుకే కొంచెం ఛాతీ నెప్పి.ఏం కాదులేయ్యా.అంతగా కాదంటే మన ఆర్.ఎం.పి డాట్టర్ కాడికి పోయి వస్తాలే.నువ్ గాబరా పడమాకయ్యా.పరిచ్చకి ఎల్లిర.ఒకేల నాకేదైనా జరిగినా,నువ్వు సదువు ఆపి పడవ నడపమాక. పడవమ్మి,ఆస్టల్ లో సేరు.అక్కా బావల సలహా అడుగు.సరేనా. అప్పుడప్పుడూ అయినా నువ్వు,నీ స్నేహితులూ,మన ఎంకడి పడవెక్కుతుండడయ్యా.మీరిచ్చే రూపాయి వాడికి అక్కరకొత్తాది.పాపం ఆడి కూతురి పెల్లికి సేసిన అప్పు ఇంకా రెండు,మూడేలుంది.అదైనా అట్టా,ఇట్టా తీరతాది.ఏయ్యా.అడిగాడు శివుడు,కొడుకు గడ్డం పట్టుకుంటూ,చిన్న ఆయాసంతో.

ఏదేదో మాట్లాడకు నాన్నా. నువ్ చెప్పింది నేను పాటిస్తానుగా.నువ్ ముందు స్తిమితంగా ఉండు.నీకు బానే ఉందా ఇప్పుడు.అడిగాడు చెమర్చిన కళ్ళతో.

నాకేట్రా.ఉక్కు ముక్కలాగున్నాను.సర్లేయ్యా.ఇక పోయిరా.పరిచ్చకి టైమైనాది.చెప్పాడు కొంచెం ఆయాసం అణుచుకుంటూ.

శ్రీను వెళ్లిపోయాడు.అతను వెళ్లిపోగానే, శివుడు మరి కాస్త బాధగా గుండెని అరచేతిలో పట్టుకుని ,మరో చేత్తో తన పడవని ప్రేమగా తాకి, తరువాత అదే చేత్తో,కొంచెం నది నీళ్ళు తీసుకు తాగి, గోదారమ్మా, నిన్ను నమ్ముకున్నోళ్లందర్నీ సల్లగా సూడమ్మా.అంటూ నిర్జీవంగా ఓ పక్కకి ఒరిగిపోయాడు.




“ పొద్దున నాలుగు గంటలవుతుంది . ఆఫీస్ నుండి అప్పుడే ఇంటికి బయల్దేరాను . ఆలోచనలతో తల బరువెక్కేసింది. నచ్చని పని చేయడం వాళ్ళ వచ్చే సైడ్ ఎఫెక్ట్ అది. ఇక చాలని మనసు చెప్తుంది కానీ ఉద్యోగం మానేసి ఇంకేం చేయాలో మాత్రం చెప్పడం లేదు. రోడ్ పక్కన బైక్ ఆపి టీ కొట్టు దగ్గర ఆగి టీ తాగుతూ ఆలోచించసాగాను . ఒక్క సారిగ నా గతం మొత్తం కళ్ళకు కనిపించింది. నా గతం లో నేను లేను , ఆఫీస్ లో నేను సాల్వ్ చేసిన బగ్స్ యే వున్నాయ్. మారాలి ఇది మారాలి నేనేంటో కనుక్కోవాలి, కానీ ఎలా ?. వెళ్ళాలి ఎక్కడికన్నా వెళ్లాలి. కొద్ది రోజులు జాబ్ కాకుండా ఏదయినా చేయాలి. అంతే వెంటనే ఇంటికి వెళ్లి బట్టలు సర్దుకొని బ్యాగ్ తో బయల్దేరాను. ఎక్కడకు వెళ్తున్నానో తెలియదు, ఎందుకు వెళ్తున్నానో తెలియదు కానీ వెళ్తున్నాను.

బస్సు సిటీ దాటి బయటికి వచ్చింది, ఎదో పల్లెలా వుంది కిటికీ లోనుంచి చూస్తే పచ్చని పొలాల మధ్యలోనుండి ఉదయిస్తున్న సూర్యుడు కనిపిస్తున్నాడు. "గమ్యమెరుగని ఈ బాట సారికి దారి చూపుమా , ఓ ప్రభాతమ " అని మనసులోనే అనుకుంటూ సూర్యునికి నమస్కారం చేసి ప్రయాణం సాగించాను . ప్రయాణం అంటే గుర్తొచ్చింది, చిన్నప్పుడు తాత గారు చెప్పేవారు "మరణమనే గమ్యానికి చేరుకోవడానికి కాలమనే వాహనంలో చేసే ప్రయాణమే ఈ జీవితం అని".

ఏ సందర్భంలో చెప్పారో గాని తాత సరిగ్గా చెప్పాడు. నేనిప్పుడు నా ప్రయాణం లోనే నా జీవితాన్ని వెతుక్కుంటున్నాను. ఒకరి అమాయకత్వం ఇంకొకరికి ఆనందం ,ఆదాయం. ఒకరి భయం ఇంకొకరి బలం, ఈ వింత ప్రపంచంలో . అలాంటి ఈ ప్రపంచానికి నన్ను నేను పరిచయం చేసుకోడానికి బయల్దేరాను . బస్సు ఎక్కడో ఒక పల్లెటూర్లో ఆగింది. చిన్న బస్సు స్టాండ్ అది. అప్పటికే బాగా ఆకలి వేస్తుండడంతో అక్కడే దిగేసాను. దిగగానే ఒక పెద్ద మర్రి చెట్టు ఆ పక్కనే పెద్దగా హనుమంతుని గుడి. ఇప్పటి వరకు అంత పెద్ద హనుమంతుని గుడి ని ఎక్కడ చూడలేదు అది కూడా రాముని విగ్రహం లేకుండా. కాని ఆ ఆలయం చూస్తుంటే ఎవరు అక్కడ పూజలు చేస్తున్నట్లు లేదు బాగా బూజు పడి పోయింది. అప్పుడే నా దృష్టి ఆ ఊరి పేరున్న బోర్డు మీద పడింది. ఆ ఊరి పేరు దక్షిణ ద్రోణాగిరి.

బస్సు నుండి దిగిన నన్ను అంతా వింతగా చూస్తున్నారు. ఏం చేయాలో తోచలేదు కొంచెం దూరం లో అంబెడ్కర్ విగ్రహం దగ్గర పిచ్చాపాటి వేస్తున్న గ్రామ ప్రజల్ని చూసాను. వెంటనే అక్కడికి వెళ్లాను. అప్పుడే ఆ గుంపులో నుండి ఒక బూర మీసాలతను అడిగాడు నేనెవరినని. అప్పుడే ఆ ఊరి పేరున్న బోర్డు గుర్తొచ్చింది. ఊరి పేరు కిందనే వ్యవసాయంలో ఆదర్శ గ్రామం గ భారత ప్రభుత్వంచే గుర్తించబడినట్లు రాసి వుంది. నేను ఒక విద్యార్థినని ఈ గ్రామ వ్యవసాయ పద్ధతులని అభ్యసించడానికి వచ్చానని చెప్పాను. అతను ఒకింత గర్వం తో నవ్వుతు షకీల్ అనే కుర్రాణ్ణి పిలిచి నన్ను సర్పంచ్ దగ్గరికి తీసుకెళ్లామని పురమాయించాడు. షకీల్ తన అట్లాస్ సైకిల్ మీద నన్ను కూర్చోబెట్టి సర్పంచ్ ఇంటి వైపు బయల్దేరాడు. బక్క పలుచగా ఉన్న ఆ షకీల్ నన్ను ఎక్కించుకొని సైకిల్ తొక్కుతుంటే ఎంతో బాధగా అనిపించింది కాని నేను నడుపుతానని చెబితే అతను వేరే అర్థం ఏమైనా తీసుకుంటాడేమో అని మౌనంగా వున్నాను. కొద్ది సేపటి తర్వాత సైకిల్ వేగం తగ్గింది సర్పంచ్ ఇల్లు వచ్చిందనుకుంటా. నన్ను సర్పంచ్ ఇంటి ముందు దింపేసి మారు మాట్లాడకుండా వెళ్ళిపోయాడు షకీల్.

ఆ సైకిల్ శబ్దానికి బయటికి వచ్చాడు సర్పంచ్. చూడటానికి బ్రహ్మణుడిలా వున్నాడు.కాళ్ళు చేతులు శుభ్ర పరుచుకొని ఇంటిలోపలికి వెళ్లాను. సర్పంచ్ తన ఎదురుగ ఉన్న కుర్చీ లో కూర్చోమని సైగ చేసాడు. ఆ బూర మీసాల తాతకేదయితో చెప్పానో అదే సర్పంచ్ కి కూడా చెప్పాను. తన బాధ్యతగా ఒక పని వాణ్ని పిలిపించి ఊరి చివరనున్న ఒక పాకలో నా కోసం ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆజ్ఞాపించాడు సర్పంచ్. ఆ పని వాడు నా బ్యాగ్ ఎత్తుకొని వెళ్ళడానికి సిద్ధమయ్యాడు

తనతో పరిచయం పెంచుకోవడానికి ఆ వూరికి దక్షిణ ద్రోణాగిరి అని పేరెలా వచ్చిందని అడిగాను. అనుకోని ఆ ప్రశ్నకు నవ్వుతు బదులిచ్చాడు సర్పంచ్.

"కురు పాండవులకు గురువు కాకముందు ద్రోణా చార్యుడు ఈ గ్రామం లో ఉన్న కొండ పై బస చేసాడని ప్రసిద్ధి. అతనికి విశ్వకర్మ అనే శిష్యుడు ఉండేవాడు. తన శిష్యుని సేవలకు మెచ్చిన ద్రోణ చార్యుడు అతనికి విలు విద్యని నేర్పించాడు. రాముడు ఒకే బాణంతో వరుసగా ఉన్న ఏడు చెట్లని నేలకూల్చగలడు . ఆ విద్యనే విశ్వకర్మునికి నేర్పించాడు ద్రోణ చార్యుడు. ఆ కొండపై దక్షిణ

దిక్కులో నేలకొరిగిన ఆ ఏడూ చెట్లను చూసి ఈ వూరికి దక్షిణ ద్రోణాగిరి అని పేరు పడింది."

అప్పటికే మధ్యాహ్నం అవుతుండటంతో సర్పంచ్ దగ్గర సెలవు తీసుకొని పనివాని సాయంతో పాక వైపు బయల్దేరాను . ద్రోణాగిరి కొండకు దగ్గర్లో వుంది పాక . మట్టి గోడలతో, వెదురు బొంగులతో, తాటాకు కప్పుతో చూడటానికి పర్ణశాలలా వుంది ఆ పాక. వర్షాకాలపు తొలకరి చినుకులతో తడిసిన నేల, ఆకాశపు అంచును తాకుతూ పచ్చదనపు పరువాలతో విస్తరించిన ద్రోణాగిరి పర్వతం, ఆ పర్వతం నుండి వస్తున్న పక్షుల రాగాలు, ఇవన్నీ చూస్తుంటే భూతల స్వర్గంలో ఉన్నట్లుంది.

ఆ పనివాడు నన్ను అక్కడ వదిలేసి వెళ్ళిపోయాడు.చుట్టూ చూస్తుంటే కొద్ది దూరంలో ఒక చిన్న కాల్వ లో కొంత మంది కలిసి చేపలు పడుతున్నారు.చూడాలనిపించి అక్కడికి వెళ్ళాను. కాల్వలో ప్రవాహం తక్కువగా ఉంది. ఒక చోట ఇసుక బస్తాలు, తాటి మొద్దులు అడ్డంగా వేసి కాల్వ లో గుంతలా తయారు చేసారు. ఆ గుంత లో చేపలు పడుతున్నారు. కాని చూస్తుంటే ఇప్పటి వరకు ఒక్క చేప కూడా పడ్డట్లు లేదు.వాళ్ల మాటలను బట్టి చూస్తుంటే ఇంకాసేపట్లో చేపలు పట్టడం ఆపేసేటట్లున్నారు. అప్పుడే మా నాన్న చేపలు పట్టె విధానం గుర్తొచ్చింది.

వెంటనే వెళ్లి ఆ చేపలు పడుతున్న వాళ్ళకి నన్ను నేను పరిచయం చేసుకున్నాను . నా అదృష్టం కొద్ది నేను బస్ స్టాప్ లో కలిసిన ఆ బూర మీసాల తాత కూడా అక్కడే వున్నాడు. పేరు ఒక్కటి నేను చెప్పాను మిగతా సంగతంతా ఆ తాతే చెప్పేసాడు. పనిలోపని గా తన పేరు లక్ష్మణ రావు అని అందరు లక్ష్మయ్య అని పిలుస్తారని నాకు చెప్పాడు. ఆ తాత సాయంతో దగ్గర్లోనుండి మనిషి ఎత్తున్న కర్ర, కరెంటు వైర్లు, కరెంటు స్థంబానికి తగిలేంచేలా కొక్కేలు తెప్పించాను. ఆ పొడవాటి కర్ర చివర్లో ఒక కొక్కెం ఉంచి ఆ కొక్కానికి కరెంటు వైర్ తగిలించి ఆ కరెంటు వైర్ ఇంకో కోన ని కరెంటు స్థంబానికి వేలాడదీసాను. కర్ర చివర్లో వున్న కొక్కానికి కరెంటు రావడం స్టార్ట్ అయ్యింది. అందరిని ఆ గుంత లోనుండి బయటికి పంపించి కర్ర చివరనున్న కొక్కెం నీళ్లలో ఆనేలా చేశాను. మైల్డ్ కరెంటు షాక్ తగిలిన చేపలు కొద్ది క్షణాల పాటు నీటిపైన తేలసాగాయి. కర్ర ను నీటి లోనుండి తీసిన వెంటనే పక్కన వున్న వాళ్లు ఆ చేపలను పట్టుకొని బయటేసారు. బయట ఆ చేపలను ఒక బస్తాలోకి వేసేసారు . కాసేపటికే ఆ బస్తా నిండా చేపలు అయ్యిపోయాయి. కాసేపటి తర్వాత ఇక చాలనుకున్నాక అందరూ కూర్చొని చేపల్ని భాగాలు గా పంచుకున్నాం. నా భాగం చేపలను కూడా లక్ష్మయ్య తాతకె ఇచ్చేసాను. ఆ తాత అర్ధమయ్యిందన్నట్లుగా నవ్వుతూ చేపల పులుసు ఇంటికి పంపిస్తానన్నాడు.

పాక లోకి వెళ్లి కుండలోనున్న నీళ్లు తాగి నేల మీద చాప వేసుకొని పడుకున్నాను. బాగా అలసి పోయి ఉండడంతో వెంటనే నిద్ర పట్టేసింది. కొద్ది సేపటికి తలుపు చప్పుడు వినిపించడంతో నిద్ర లేసాను. ఎవరో అమ్మాయి చేతిలో బాక్స్ పట్టుకొని తలుపు దగ్గర నిల్చొని వుంది.ఆకు పచ్చ చీరలో చూడటానికి చాల అందంగా వుంది.

"నా పేరు మనోహరి. లక్ష్మణ రావు గారి మనవరాలిని. మీకు ఈ బాక్స్ ఇవ్వమని తాత పంపాడు " అని చెప్పేసి బాక్స్ లోపల పెట్టేసి తాను వెళ్ళిపోయింది. చేపల పులుసు ఘుమఘుమలాడుతుండడంతో కడుపులో కాలి ఉంచకుండా లాగించేసాను. అప్పటికి వర్షం కూడా మొదలయ్యింది. గుడిసె లో అక్కడక్కడా కురుస్తుంది. అదేమీ పట్టించుకోకుండా మధ్యలో ఆపేసిన నిద్ర ను మళ్ళీ కొనసాగించాను.

లక్ష్మయ్య తాత పొలంలో తాత తో పాటు పని చేస్తూ రోజులు గడపసాగాను. ఆ వయసులో వ్యవసాయమే వ్యసనంగా పని చేస్తున్న లక్ష్మయ్య తాత ను చూస్తుంటే నా మీద నాకే జాలేసింది. అలాగే మనోహరి తో కూడా కొద్ది కొద్ది గా పరిచయం పెంచుకున్నాను. అప్పటికే వారం రోజులయిపోయింది నేను ఆ వూరొచ్చి. ఎప్పుడు చేపలు పెట్టాలన్న నన్ను వెంటబెట్టుకు వెళ్ళేవాళ్ళు గ్రామ ప్రజలు. ఈ వారం రోజులు తెలియకుండానే గడిసిపోయాయి.

ఒక రోజు పొద్దున్నే లక్ష్మయ్య తాత ఇంటి నుండి ఏడుపులు వినిపిస్తున్నాయి. వెళ్లి చూసే సరికి కొద్ది నిమిషాల ముందే తాత గుండె ఆగిపోయి చనిపోయాడని మనోహరి చెప్పి ఏడుస్తుంది. కాసేపటికే శవాన్ని పాడె ఎక్కించారు. అప్పుడే ఆ ఊరి సర్పంచ్ తాత నోట్లో తులసి తీర్ధం పోయమని మనోహరి కి సైగ చేసాడు. మనోహరి వెంటనే ఇంట్లో కెళ్ళి ఒక చిన్న సీసా లో తులసి తీర్ధం తీసుకొచ్చి తాత నోట్లో వేసింది. ఆ తరువాత పాడె ఎత్తడం మొదలెట్టారు. నేను కూడా ఒక వైపు పట్టుకున్నాను. పాడె సందు చివరకు తిరిగే సరికి పై నుండి తాత గొంతు వినిపించింది "నన్ను పాడే ఎక్కించారేంట్రా పింజారి వెధవల్లారా అని". వెంటనే సగం ఊరి జనాలంతా ఇంటికి పరుగు తీశారు. మిగిలిన వాళ్లకు ఏం జరిగిందో అర్ధం కాక అలాగే నిలబడిపోయారు. కాసేపటికి ఆ గ్రామ సర్పంచి వచ్చి పొరపాటు జరిగుండవచ్చని కొద్దిసేపు లక్ష్మయ్య స్పృహ కోల్పోయి ఉండొచ్చు దాన్ని చూసి అందరు చనిపోయాడని భావించి ఉంటారని చెప్పి ప్రజలనందరిని వాళ్ళ వాళ్ళ ఇళ్ళకి వెళ్ళమన్నాడు. నాకు అది నమ్మ బుద్ధి కాలేదు. కానీ ఇంకే కారణం నాకు తట్టలేదు. ఏది ఏమయితేనేం తాత చనిపోలేదు. మనోహరి కూడా సంతోషంగా వుంది. ఊరి ప్రజలంతా ఒక్కొక్కరుగా లక్ష్మయ్య తాత కు జాగ్రత్త చెప్పి ఇళ్లకు బయల్దేరారు. "ఏరా సత్తి నా పాడె మోయాలని అంత ఆత్రంగా వుందేంట్రా ?" అని పార పట్టుకొని పొలానికి బయల్దేరాడు తాత, వద్దని వారిస్తున్న మనోహరి మాట వినకుండా.

ఇంకో పదిహేను రోజులు అలా గడిచిపోయాయి. ఈ పదిహేను రోజులలో మనోహరి తో పరిచయం ప్రేమ గా మారింది. మనోహరి రెండు సంవత్సరాల క్రితం వరకు హైదరాబాద్లో ఉద్యోగం చేస్తుండేది. అక్కడే అమ్మ నాన్నలతో కలిసి ఉండేది. కాని ఒక రోజు తన అమ్మ నాన్నలు ఆక్సిడెంట్ లో చనిపోయారు. దాంతో అక్కడ ఉండటం ఇష్టం లేక తన తండ్రి ఊరయిన ఈ వూరికి వచ్చింది తాతతో కలిసి ఉండటానికి. అప్పటి నుండి ఇక్కడే ఉంటుంది. ఎప్పటి లాగే ఆ రోజు కూడా పొలంలో పని చేస్తున్నాడు లక్ష్మయ్య తాత. కొద్దిగా చినుకులు పడుతున్నాయి. కొద్ది దూరం లో కాలువ తొవ్వుతూ మనోహరి తో పిచ్చాపాటి వేస్తున్నాను నేను. ఒక్క సారిగా "అమ్మా" అంటూ కుప్పకూలిపోయాడు తాత. వెంటనే మేమిద్దరం పరిగెత్తి తాతను పట్టుకున్నాం. నోట్లోనుండి రక్తం కక్కుతూ గిల గిల కొట్టుకుంటున్నాడు. ఫిట్స్ అనుకోని గడ్డపార ని తాత చేతిలో పెట్టాం కానీ ఏమి మార్పు లేదు. వెంటనే తాత ని భుజం మీద ఎక్కించుకొని దగ్గర్లో వున్న డాక్టర్ దగ్గరికి పరిగెత్తాను. వర్షం కొద్ది కొద్దిగా పెద్దదవుతుంది. అడుగులు తడబడుతున్నాయి. కాసేపటికి ఎలాగోలా డాక్టర్ ఇంటి దగ్గరికి చేరుకున్నాను. వెంటనే డాక్టర్ తాత ని కిందకి దింపి ఒక బల్లపై

పడుకోబెట్టాడు. తాత ఇంకా రక్తం కక్కుతూ కొట్టుకుంటేనే వున్నాడు. నన్ను గట్టిగా పట్టుకొని మనోహరి జాగ్రత్త అని చెప్పాడు అతి కష్టం మీద. ఆ తర్వాత కొద్దిసేపటికే ప్రాణాలు వదిలాడు. అంతలోనే మనోహరి కూడా అక్కడికి చేరుకుంది. తాత ను పట్టుకొని ఏడుస్తుంది. నాకు గుండెంతా బరువెక్కింది. దుఃఖం తన్నుకొస్తోంది. అయినా ధైర్యం నటిస్తూ మనోహరి కి ధైర్యం చెప్తున్నాను. కొద్దిసేపటికి గ్రామ ప్రజలు గుమిగూడారు. తాత ను మళ్ళి పాడె ఎక్కించారు. నేను ఒక వైపు పట్టుకున్నాను.

అప్పుడే అనుకున్నాను "నేను మోసేది నీ బరువు ని మాత్రమే కాదు తాత ని బాధ్యతలను కూడా" అని. కొద్దిసేపటికి దహన సంస్కారాలు పూర్తయ్యాయి. మనోహరి ఇంటికెళ్ళాను. అప్పుడే చుట్టూ ఉన్నవాళ్ళంతా ఒక్కొక్కరుగా మనోహరి ని ఓదారుస్తూ వెళ్ళిపోసాగారు. ఆ రాత్రంతా అలాగే మౌనంగా కూర్చున్నాం. కొద్ది రోజుల పరిచయమున్న నాకే అంత బాధ వేస్తుంటే తన పరిస్థితి అర్థం చేసుకోగలను. తాను మామూలు మనిషి కావడానికి ఇంకో వారం పట్టింది. నేనా వూరికి వచ్చి నెల అయిపోయింది.ఇంతకుముందున్న సంతోషం ఇప్పుడు లేదు. ఇప్పుడు నేను మనోహరి తో పాటు అదే ఇంట్లో ఉంటున్నాను. ఆ రోజు చాల పెద్దగా గాలి దుమారంతో వర్షం కురుస్తోంది. పొలం వెళ్ళడానికి వీలు పడకపోవడంతో ఇంట్లోనే వున్నాం. వర్షం పెద్దగా కురుస్తుండటం తో స్టోర్ రూమ్ కప్పు పై రంధ్రం పడినట్లుంది రూమ్ లోనుండి నీళ్లు బయటికి వస్తున్నాయి. మనోహరితో ఆ రూమ్ తాళాలు తెరిపించి రూమ్ లోపలికి వెళ్ళాం. పైన ఒక పెంకు పక్కకు పడడంతో ఆ రంధ్రం నుండి వర్షం కురుస్తుంది. పక్కనే ఉన్న టేబుల్ మీద ఎక్కి పెంకు సరి చేయడానికి ప్రయత్నించాను. అప్పటికీ ఎత్తు సరిపోకపోవడంతో చుట్టూ చూస్తుంటే పక్కనే ఒక ఇనుప పెట్టె కనిపించింది. అది టేబుల్ మీద వేసి దానిపైకెక్కి పెంకు సరి చేయడంతో నీరు కారడం ఆగిపోయింది. కిందికి దిగి ఆ పెట్టెలో ఏముందా అని చూద్దామని హాల్ లోకి తీసుకువచ్చాము. మనోహరి ఆ పెట్టె లక్ష్మయ్య తండ్రి రామచంద్రయ్య ది అని చెప్పింది. ఆ పెట్టెలో తాను రాసిన పద్యాలు, లక్ష్మయ్య తాత జాతకం ఇంకా కొన్ని బట్టలు, వస్తువులు వున్నాయి. పెట్టెలోకి నీళ్లు వెళ్లడంతో అవన్నీ తడిసిపోయాయి. వాటిని బయట పెట్టేసి ఆ ఇనుప పెట్టెని బోర్లా పెట్టాను దాని లోనున్న నీరు బయటికి పోవడానికి. అప్పుడే నా దృష్టి పెట్టె కింది భాగం లో ఉన్న రంధ్రం మీద పడింది ఆ రంధ్రం లో చిన్న పుల్ల పెట్టి లోపలకు నొక్కగానే పెట్టెలోపలినుండి ఒక ఇనుపరేకు కింద పది దాని మీద ఒక పుస్తకం పడింది.

మనోహరి కూడా ఎప్పుడు ఆ పుస్తకాన్ని చూడలేదు. చూడడానికి డైరీ లా వుంది. పుస్తకం తెరిచి చదవడం మొదలు పెట్టాం.

"ఇది ద్వాపర యుగం నాటి కథ. పలువురు చరిత్రకారుల పుస్తకాల ఆధారంగా నా పరిశోధనలతో తెలుసుకున్న కథ. ఒకప్పుడు వింధ్య రాజ్యమనే పెద్ద సామ్రాజ్యం ఉండేది. అది అంతర్యుద్ధాల ఫలితంగా మూడు రాజ్యాలుగా విడిపోయింది. ఆ రాజ్యాలే వంగ , కళింగ , కారుణ్య రాజ్యాలు. కొన్ని సంవత్సరాల వరకు ఈ మూడు రాజ్యాలు ఎప్పుడు తమ మధ్య యుద్ధాలతోనే గడిపాయి. విశ్వకర్మ అను కారుణ్య రాజ్య సైన్యాధ్యక్షుడి కృషితో మూడు రాజ్యాలు సంధి కుదుర్చుకున్నాయి. ఆ సంధి కి చిహ్నంగా ప్రతి వార్షికం యుద్ధ పోటీలు జరుపుకుంటాయి. చాలా మంది ప్రజలు సంధి కి చిహ్నంగా ఈ యుద్ధ పోటీలేంటని ప్రశ్నించారు కానీ ఆ ప్రశ్న మూడు రాజ్యాల రాజుల వరకు వెళ్ళలేదు. ఈ పోటీల్లో వీర మరణం పొందిన వీరులందరి పేర్లను, వారి శిల్పాలను మూడు రాజ్యాల రాజ మందిరాల్లో ఉంచుతారు. ఎప్పటి లాగే ఆ వార్షికం కూడా ఈ మూడు రాజ్యాలు కలిసి తమ సంధికి చిహ్నంగా పోటీలు మొదలు పెట్టాయి. మూడు రాజ్యాల నుండి మొత్తం తొమ్మిదుగురు ఈ పోటీలలో పాల్గొంటారు.

ప్రజలంతా ఎంతో ఆసక్తితో ఈ పోటీల కోసం ఎదురు చూడసాగారు .

మూడు రాజ్యాల సరిహద్దుల్లో కారుణ్య నది ఒడ్డున వున్న వింధ్య అరణ్యం మధ్యలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు . ఈ పోటీల కోసం ప్రత్యేకంగా ఒక కట్టడాన్ని నిర్మించారు. వృత్తాకారంలో వున్న ఆ కోట మధ్యలో ఒక చిన్న సరస్సు,సరస్సు చుట్టూ మనిషి ఎత్తున్న ఎండు గడ్డి మొక్కలు, ఆ సరస్సు పక్కనే నింగిని తాకేలా వున్న ఒక పొడవాటి స్థూపం, ఆ స్థూపానికి మూడు వైపులా మూడు రాజ్యాల చిహ్నాలు ఏనుగు, సింహం, గుర్రం వున్నాయి. కారుణ్య రాజ్యానికి సింహం, వంగ రాజ్యానికి ఏనుగు , కళింగ రాజ్యానికి గుర్రం చిహ్నాలు.మూడు రాజ్యాల రాజులు వారి బలగం, ప్రధాన అర్చకులు , తొమ్మిది మంది పోటీదారులు కలిసి ఆ స్తూపం దగ్గర పూజ నిర్వహించ సాగారు. పూజ పూర్తవగానే రాజులు తమ తమ బలగాలతో కోట పైభాగానికి చేరుకున్నారు పోటీలను వీక్షించడానికి.

మొత్తం తొమ్మిది మంది వున్న , అందులో ముగ్గురి మీదే అందరి ఆసక్తి. వారే అన్ని విద్యల్లో ఆరి తేరిన వారు , అపజయం ఎరుగని వారు, అసామాన్య వీరులు, ఆజాను బాహులు, అరవీర భయంకరులు, అన్నదమ్ములు విక్రమ సింహ , అంగజ, అశ్వోత్తములు. ప్రజల హర్షధ్వానాల మధ్యలో పోటీలు మొదలుపెట్టారు ముగ్గురు రాజులు. తొమ్మిది మంది పోటీదారులు తమ ఆయుధాలతో సిద్ధమయిపోయారు. ఒక్క సారిగా కోట లోని తొమ్మిది ద్వారాలు తెరుచుకున్నాయి, వాటి లొనుండి దిక్కులు దద్దరిల్లేలా గాండ్రిస్థూ తొమ్మిది పులులు బైటకి వచ్చాయి. వాటి మీద సవారి చేస్తున్న సైనికుల ఆదేశాలతో అవి సరస్సు వైపు పరుగులు తీసాయి. వస్తున్న ప్రమాదాన్ని గుర్తించిన విక్రమసింహుడు వృత్తాకారంలో తొమ్మిది మందితో కలిసి తమ తమ కవచాలతో దుర్భేధ్యమైన వలయాన్ని తయారు చెసాడు. అంతలోనె దూరం నుండి వికృతమైన అరుపు చెవులు దద్దరిల్లేలా వినిపించసాగింది. ఆ శబ్దం వింధ్యారణ్యం లోని కిన్నెర పక్షులదని అర్ధమయ్యేలోపె ఆ వలయం నుండి అశ్వోత్తమున్ని, హరివర్యున్ని తమ కాళ్ళతో తన్నుకు వెళ్ళాయి ఆకాశానికి. విక్రమసింహుడు వెంటనే తేరుకుని మిగిలిన ఏడుగురితో వలయాన్ని పూర్తి చేసాడు ఏ పులి తన పంజా రుచి చూపించకుండానికి తావివ్వకుండా. మరి కొన్ని కిన్నెర పక్షులు తమ కాళ్లతో వింధ్య అరణ్యం లోని మహా సర్పాలను తీసుకు వచ్చి వలయం పైకి వదిలి పెట్టాయి.ఆ మహా సర్పాల కాటు నుండి తప్పించుకుంటూ వలయం విచ్చిన్నం కాకుండా పులులపై సవారీ చేస్తున్న సైనికుల దాడి ని అడ్డుకుంటున్నారు పోటీ దారులు. అంతలోనే హరివర్యున్ని తన్నుకువెళ్ళిన పక్షి సరసులొ హరివర్యున్ని వదిలేసి వలయం వైపు దూసుకు వచ్చింది. తన శిరస్సును కాళ్ళతో బంధించడనికి వస్తున్న ఆ కిన్నెర పక్షిని గమనించిన అంగజుడు తన శిరస్సు వంచి వలయాన్ని ఒక చేతితో ఆపుతూ ఇంకొక చేతితో పక్షి కాళ్ళను తన కత్తితో నరికేసాడు. బాధతో దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తూ ఆ కిన్నెర పక్షి వింధ్యారణ్యం వైపు వెళ్ళిపోయింది.

ప్రజలు అంగజుని సాహసానికి జేజేలు పలికారు. సరస్సులో పడిన హరివర్యుడు బయటికి రావడానికి ప్రయత్నిస్తున్నాడు, అంతలొనే అతనికి కొంచెం దూరంలో వస్తున్న ముసల్ల గుంపు కనిపించింది. భయంతో తీరానికి ఈద సాగాడు. కాని అప్పటికే సమయం మించి పొయింది. తన కత్తితో ఒక మొసలి నోటిలో నుండి బయటికి దింపాడు, అంతలొనే ఇంకో మొసలి తను కత్తి పట్టుకున్న చేతి మీద దాడి చేసింది తన పదునైన పళ్ళతో. .అన్ని మొసల్లు ఒక్క సారే దాడి చెయడంతో తన తుది శ్వాస

విడిచాడు హరివర్యుడు ఆ సరస్సులో. కొద్ది సెపట్లొనే సరస్సు మొత్తం రక్తంతో ఎర్రగ మారిపోయింది. కొంచెం అదును కొసం ఎదురు చూస్తున్న విక్రమసింహుడు, అంగజుడు ఒకరికొకరు సైగలు చేసుకొని పక్క వాళ్ళ వైపు చూసారు.వాళ్ళు అర్థమైందన్నట్లుగా ఒక్కసారిగా బలమంతా ఉపయోగించి పులులను వెనక్కి నెట్టారు. వెంటనే విక్రమ, అంగజులు తమ కత్తులతో పులుల మీద సవారి చేస్తున్న సైనికుల తలలు ఎగిరిపడేలా నరికేసి చెరొక పులి పై కూర్చొని ఎత్తయిన గడ్డి మొక్కల్లోకి చెరొక దిశగ పరిగెత్తించారు పులులను. విక్రమ సింహుని వెంబడి ఇద్దరు సైనికులు, అంగజుని వెంబడి ఇద్దరు సైనికులు తమ పులులని పరిగెత్తించారు. వలయం విచ్చిన్నం కాకుండా మిగిలిన పోటిదారులు జగ్రత్త పడ్డారు.

విక్రమ సింహుడు, అంగజులు తమ కత్తితో వెళ్తున్న దారిలొ గడ్డి మొక్కలను నరుకుతూ వెళ్ళ సాగారు. వారు అనుకున్నట్లుగానే కాసేపటికి విక్రమ సింహుడు అంగజులు ఎదురెదురుగా వచ్చారు వెంటనే ఇద్దరు తమ ఒరల్లో నుండి రెండు కత్తులని తీసి, వారి వెనుక వస్తున్న సైనికులకు ఏం జరిగిందో అర్ధమయ్యే లోపే విక్రమ సింహుడు అంగజుని వెనుక వస్తున్న సైనికుల్ని , అంగజుడు విక్రమ సింహుని వెనుక వస్తున్న సైనికుల తలలు నరికేసి అదే వేగంతో వారు సవారీ చేస్తున్న పులుల డొక్కల్లోకి తమ కత్తులని దింపారు. అ నలుగురు సైనికుల శరీరాలు, వారు సవారి చేస్తున్న పులులు ఒక్క సారిగా కుప్పకూలిపోయాయి. ఏ మాత్రం సమయం వృధా చేయకుండా వలయం వైపు పరుగులు తీయించారు తమ పులులని.

సరిగ్గా తన శిరస్సుని సరస్సులో వదిలిపెట్టడానికి ప్రయత్నిస్తున్న ఆ కిన్నెర పక్షిని తన కత్తితో ఆ పక్షి కాలు లోకి దింపి దాని ఆధారంతో ఆ పక్షి పైకి అధిరోహించి తన ఆధీనం లోకి తెచ్చుకొని దాన్ని వలయం వైపు మళ్ళించాడు అశ్వోత్తముడు. విక్రమ సింహుడు అంగజులు సరస్సు వద్దకు చేరుకొనే సరికి వలయం అప్పటికే విచ్చిన్నమైపోయింది. విదూషుడు, అజేయులు వీర మరణం పొందారు . మిగిలిన ముగ్గురు పోటీ దారులు గాయాలతో పులులతో, మహా సర్పాలతో తలపడుతున్నారు. వేగంగా అంగజ, విక్రమ సింహులు రెండు వైపుల నుండి సైనికులపై విరుచుకుపడ్డారు. ఇంకో వైపు నుండి అశ్వోత్తముడు కిన్నెర పక్షి సాయంతో ఒక్కో సర్పాన్ని వధించ సాగాడు.. అర గడియలో మిగిలిన సైనికులందరిని సంహరించేసారు.

కిన్నెర పక్షి నుండి అశ్వోత్తముడు, పులుల పై నుండి విక్రమ సింహుడు, అంగజుడు కిందికి దిగారు . పులులు కోట గోడ వైపు , కిన్నెర పక్షి వింధ్యారణ్యం వైపు లఘించాయి . ప్రజల హర్షద్వానాలు మిన్నంటాయి . అప్పటి వరకు గాయంతో ఉన్న ఒక పులి పోటీదారుడైన ప్రద్యుషుని పైకి దూకింది వెనక నుంచి . అది గమనించిన విక్రమ సింహుడు , అశ్వోత్తముడు తమ కత్తులతో మెరుపు వేగంతో ఆ పులి ముందు కాళ్ళు నరికేసారు, ఆ పులి అలానే సరస్సులో పడిపోయింది.

పోటీ పూర్తయ్యినట్లు కారుణ్య రాజ్యాధీశుడు సైగలు చేయగానే సంబరాలు ఆకాశాన్నంటాయి . ముగ్గురు రాజులు ఒక చోటుకి చేరుకున్నారు. పోటీదారులందరిని పిలిచి అభినందించ సాగారు. కారుణ్య రాజ్యాధీశుడు ప్రజలనుద్దేశించి ఉపన్యసించసాగాడు .
“ఈ పోటీ లో గెలిచిన వంగ, కళింగ కారుణ్య రాజ్య పోటీదారులకు నా అభినందనలు.ఈ పోటీల్లో విక్రమ, అంగజ, అశ్వోత్తములు వారి తండ్రి విశ్వకర్మ ని గుర్తుకు తెచ్చారు. ఈ మూడు రాజ్యాల సంధి కి ఎంతో కృషి చేసిన విశ్వకర్మునికి మూడు

రాజ్యాలు ఎంతో రుణపడి ఉంటాయి. ఈ రోజుని చరిత్ర లో గుర్తుపెట్టుకునేలా ముగ్గురు రాజులం కలిసి ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం. వచ్చే పౌర్ణమి నుండి విక్రమ సింహుడు కారుణ్య రాజ్యానికి, అంగజుడు కళింగ రాజ్యానికి, అశ్వోత్తముడు వంగ రాజ్యానికి సర్వ సైన్యాధ్యక్షులుగా నియమించబడుదురు. వచ్చే పౌర్ణమి ముందు రోజు అంటే సరిగ్గా ఏడు దినముల తరువాత అంగజ, అశ్వోత్తములు వంగ, కళింగ రాజ్యాలకు ప్రయాణమవుతారు."

ఈ అనూహ్య ప్రకటనను విని కారుణ్య రాజ్య ప్రజలంతా నివ్వెరపోగా, వంగ కళింగ రాజ్యాల ప్రజలు ఆనందంతో అంగజ అశ్వోత్తముల పేర్లు అరవసాగారు.పైకి గర్వంగా వున్నా అన్న దమ్ములకు లోపలో ఎంతో బాధ వేయసాగింది. ఇన్ని వార్షికాలు కలిసున్న అన్న దమ్ములు వచ్చే పౌర్ణమి నాటికి విడిపోబోతున్నారు . ఆ ప్రజల అరుపుల మధ్యలో ఇద్దరు వ్యక్తులు మాత్రం అసూయతో రగిలి పోతు ఒకరి మొఖం ఒకరు చూసుకోసాగారు. ఆ గరళకంఠుని గళములో వుండే విషాన్ని మించివుంటుంది వాళ్ళ కళ్ళలో అసూయ. వారే వంగ, కళింగ రాజ్యాల సైన్యాధీశులు కబేరుడు, అఖిలేశ్వరుడు. అంతటితో ఆ పోటీలు ముగియడంతో ప్రజలు వారి వారి రాజ్యాలకు బయల్దేరారు. ముగ్గురు అన్నదమ్ములు మాత్రం వారి తల్లి దగ్గర ఆశీర్వాదం తీసుకొని తామెప్పుడూ కలుసుకునే స్థలానికి బయల్దేరారు . కారుణ్య నది పక్కనే ఉన్న చిన్న కుటీరం అది. ఆ స్థలం వాళ్ళు తమ నాన్నతో కలిసి గడిపిన క్షణాలను గుర్తు తెస్తుంది. సంధ్య సమయం లో కారుణ్య నది పైన ఉన్న పెద్ద చెట్టు కొమ్మ పై కూర్చో పెట్టి, వాళ్ళ నాన్న చెప్పిన వీరుల కథలు, ఒకే ఏనుగు తొండం పై ముగ్గురుని కూర్చోబెట్టి స్నానం చేపించిన రోజులు, పక్కనే ఒడ్డుపై చెక్క కత్తులతో శిక్షణ ఇచ్చిన క్షణాలను ఆ స్థలం గుర్తుకు తెస్తుంది. ఎన్నడూ లేని విధంగా వారి మధ్యలో మౌనం రాజ్యమేలుతుంది

విక్రమ సింహుడు కుటీరంలోకి వెళ్లి ధనుస్సు బాణాలతో బయటికి వచ్చాడు .

వాళ్ళ తండ్రి విశ్వకర్ముడు తయారు చేసిన విల్లది. అదే ధనస్సుతో ఒకసారి విశ్వకర్ముడు వరుసగా ఉన్న ఏడు వృక్షాల మధ్యలో రంధ్రం పడేలా బాణం సంధించాడు. ఆ రోజు నుండి ముగ్గురు అన్న దమ్ములు ప్రతి రోజు ఆ ఏడు వృక్షాల మధ్యలోనున్న రంధ్రం నుండి బాణం పంపడానికి ప్రయత్నించడం పరిపాటి. ఇప్పటి వరకు అశ్వోత్తముడికి తప్ప ఎవరికీ అది సాధ్యపడలేదు. ఈ సారి కూడా అదే జరిగింది విక్రమ సింహుని బాణం, అంగజుని బాణం మూడు చెట్లు దాటేసి ఆగిపోయాయి . అశ్వోత్తముడు మాత్రం అవలీలగా ఆ ఏడు చెట్ల రంధ్రాల మధ్యలోనుండి బాణాన్ని పంపించేశాడు. విలువిద్యలో అశ్వోత్తముడు మేటి .కత్తి యుద్ధం లో విక్రమ సింహుణ్ణి మించిన వాళ్ళు లేరు.ఇక అంగజుని బలం భీమునితో సమానం .

అప్పటికే చీకటి పడుతుండటంతో ధనుస్సుని కుటీరం లో ఉంచి అన్నదమ్ములు తమ తమ గుర్రాలతో బయలుదేరడానికి సిద్ధమయ్యారు . సరిగ్గా అప్పుడే కారుణ్య నది లో ఒక శవం కొట్టుకు రావడం చూసారు. కారుణ్య రాజ్య సైనికుని శరీరం అది. అతని గుండెలోనుండి బాణం దింపబడి వుంది. వెంటనే అన్నదమ్ములు నది పై వైపుకి గుర్రాలని పరిగెత్తించారు.

వాళ్ళనుకున్నట్లు గానే కొంచెం దూరంలో ఒక బందిపోటు ముఠా కనిపించింది. పది మంది సైనికుల్ని చంపి కుప్పగా పడేసి అప్పుడే ద్రోణాగిరి కొండ ఎక్కడానికి సిద్ధంగా వున్నారు .

అశ్వోత్తముడు ఆలస్యం చేయకుండా బందిపోటు ముఠాపై బాణాలు సంధించాడు. ఒక బాణం మధ్యలో ఉన్న మూడు చెట్లనుండి రంధ్రం చేసుకుంటూ వెళ్ళి ఒక బందిపోటు దొంగ తల గుండా దూసుకుపోయింది . వెంటనే అప్రమత్తమైన మిగతా ముఠా సభ్యులు వంతెన పైకి వాళ్ళ గుర్రాలను పరిగెత్తించారు. అశ్వోత్తముని మరొక బాణం, విక్రమ సింహుడు విసిరిన శూలం ఒకే సారీ వంతెనకు ఒడ్డున ఉన్న ఆధారాన్ని తెంపడంతో ఆ వంతెన ఒక్కసారిగా నదిలో పడిపోయింది. అప్పటికే ఆ వంతెన మీదున్న ఒక బందిపోటు దొంగ నదిలో పడిపోయాడు హాహాకారాలు చేస్తూ.

సరిగ్గా అప్పుడే పెద్ద శబ్దం చేస్తూ అయిదు వృక్షాలు ఆ నది పైన వంతెనలా బాట వేస్తూ నేలకొరిగాయి. ఒక బాణం అశ్వోత్తముని చేతిలో ఉన్న విల్లుని విరిచేసింది. అశ్వోత్తముడు తృటిలో ఆ బాణం నుంచి తప్పించుకుని గుర్రం నుండి కింద పడిపోయాడు మిగిలిన ముఠా సభ్యులు తమ గుర్రాలతో ఆ చెట్ల పై నుండి “జయహో నాయక ” అని వాళ్ళ నాయకునికి జేజేలు పలుకుతూ ఆ కారుణ్య నదిని దాటేసారు. వెంటనే ఆ దండనాయకుడు చెట్ల మధ్యలోకి విరిగేలా బాణాలు విసిరాడు .ఆ విరిగిన చెట్లు కారుణ్య నదిలో కొట్టుకుపోసాగాయి . ఆ దండనాయకుని విలువిద్యని చూసి అన్నదమ్ములు నిశ్చేష్టులయ్యారు. దూరంగా చీకటిలో మాయమైపోతున్న ఆ బందిపోటు దొంగల్ని చూస్తూ కూడా ఏమి చేయలేక పోయారు. అశ్వోత్తముని బాణం తాకి చనిపోయిన దొంగ ని విక్రమ సింహుడు తన గుర్రంపై ఎక్కించుకొని కారుణ్య రాజ్య మహామంత్రి కౌటిల్యుని గృహం వైపు తన గుర్రాన్ని పరిగెత్తించాడు. అతని వెనకాలే అశ్వోత్తముడు అంగజుడు తమ గుర్రాలతో బయల్దేరారు.

రాజకార్యాలు పూర్తి చేసుకొని కౌటిల్యుడు అప్పుడే నిద్రకు ఉపక్రమించాడానికి సిద్ధమయ్యాడు. బయట గుర్రాల శబ్దం వినిపించడంతో అప్రమత్తమయ్యాడు. కాసేపటి తర్వాత కాపలా భటుడు వచ్చి విశ్వ కర్మ కుమారులు వచ్చినట్లుగా విన్నవించాడు. వారిని లోపలికి రమ్మన్నట్లుగా సైగ చేసాడు మహామంత్రి. తమతో తెచ్చిన ఆ ముఠా సభ్యుని శవాన్ని నేలపై పడేసి జరిగిందంతా వివరించాడు విక్రమ సింహుడు మహామంత్రికి . అప్పుడే అశ్వోత్తముడు మధ్యలో కలుగ జేసుకొని “మా తండ్రి విశ్వకర్మనికి సాటిగా వారి దండనాయకుడు విలువిద్యలో ఆరితేరాడు ఎవరు మహామంత్రి తాను ??”

“తన పేరు గంగాధరుడు.మీ తండ్రికి స్నేహితుడు.మీ తండ్రి ఈ కారుణ్య రాజ్యానికి సర్వ సైన్యాధీశుడుగా వున్నపుడు గంగాధరుడు ఉప సైన్యాధీశునిగా వుండే వాడు. మీ తండ్రి విశ్వ కర్మని హత్యానేరం కింద గంగాధరునికి మరణ శిక్ష విధించాడు మహా రాజు. కాని తప్పించుకొని కైలాస పర్వతం పక్కనే ఉన్న కింకర రాజ్యంలో తలదాచుకున్నాడు కొద్ది రోజులు.ఆ తర్వాత అక్కడ కింకర రాజ్య సింహాసనానికి వ్యతిరేకంగా పోరాడుతున్న తిరుగుబాటు దారులకి నాయకుడిగా వారి దండనాయకుడిగా మారిపోయాడు. కాని ఇన్నేళ్ల తర్వాత మొదటి సారి మన రాజ్యంలో అడుగుపెట్టాడు. దానికి కారణం తెలుసుకోవాలి. ఉదయం మహారాజు గారి తో ఈ విషయం చర్చిస్తాను.ఈ విషయాన్నీ ఇక నాకు వదిలిపెట్టండి “ అని విక్రమ సింహుని వైపు చూసాడు మహామంత్రి.

అర్ధమయ్యిందన్నట్లుగా అన్న దమ్ములు బయటికి బయల్దేరారు. వారం రోజులు గడిచిపోయాయి. మరునాడు పౌర్ణమి అనగా అంగజుడు కళింగ రాజ్యానికి, అశ్వోత్తముడు వంగ రాజ్యానికి బయల్దేరారు. తల్లి విద్యావతి దగ్గర సెలువు తీసుకొని కారుణ్య నది ఒడ్డున ఉన్న కుటీరానికి చేరుకున్నారు. విక్రమ సింహుడు విశ్వ కర్మ్మని ధనస్సు ని అశ్వోత్తమునికి, తన శూలాన్ని అంగజునికి బహుమతి గా ఇచ్చాడు. అంగజ అశ్వోత్తములు బయల్దేరారు తమ బలగాలతో. వారి వెనుకనే విక్రమ సింహుడు కారుణ్య రాజ్య సైనికులతో బయల్దేరాడు. వింధ్యారణ్యంలో అంగజుడు అశ్వోత్తముడు వెళ్తున్న దారికి ఇరు వైపులా ఏనుగులు తొండంతో పూలు చల్లుతున్నాయ్. ఆ దారి పైన కిన్నెర పక్షులు తమ రెక్కలతో పందిరి వేసాయి. వంగ కళింగ కారుణ్య రాజ్యాలు కలిసే చోట కారుణ్య రాజ్య మహారాజు వీరికి వీడుకోలు పలికాడు. వంగ కళింగ రాజ్యాల సైనికులు తమకు కాబోయే సైన్యాధ్యక్షులకు ఘన స్వగతం పలికారు. వారి వారి రాజ్యాల్లో. పౌర్ణమి నాడు విక్రమ సింహ , అంగజ , అశ్వోత్తముల నియామకం ఘనంగా జరిగింది.

అన్న దమ్ములు సైన్యాధిశులు గా నియమింపబడి అయిదు సంవత్సరాలు ముగిసాయి. ఈ ఐదు సంవత్సరాలలో వారి వివాహాలు కూడా జరిగిపోయాయి. వీరి పరాక్రమాలు గురించి దేశమంతటా చెప్పుకోసాగారు. వంగ రాజ్య మహారాజు ఆజ్ఞల ప్రకారం కింకర రాజ్యం తో చేతులు కలిపి అశ్వోత్తముడు దండనాయకుడైన గంగాధరుని బంధీ గా పట్టుకొని దుర్భేధ్యమయిన వంగ రాజ్య కారాగారం లో ఉంచాడు. కింకర రాజ్యం వంగ రాజ్యానికి సామంత రాజ్యం గా మారింది. అప్పుడే కురుక్షేత్ర మహా సంగ్రామం గురించి ముగ్గురు రాజులకు వార్త అందింది. దాని గురించి చర్చించడానికి ఒక రోజు కారుణ్య రాజ్యం లో కలుసుకున్నారు ముగ్గురు మహా రాజులు. వారి రాజులతో పాటు అంగజ, అశ్వోత్తములు కూడా కారుణ్య రాజ్యానికి వచ్చారు. ముగ్గురు అన్న దమ్ముల ఆనందానికి అవధులు లేవు. కానీ వారి ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. పాండవులతో కలిసి యుద్ధం చేయాలన్న కారుణ్య రాజ్య మహారాజు నిర్ణయం మిగిలిన ఇద్దరు రాజులకు నచ్చలేదు. మహామహులున్న కురు సేన ని పాండవులు ఓడించలేరని వారి నమ్మకం.

కారుణ్య రాజ్యం పాండవుల పక్షాన పోరాడడానికి నిర్ణయించుకోగా వంగ కళింగ రాజ్యాలు కౌరవుల పక్షం పోరాడటానికి నిర్ణయిచుకున్నాయి. అన్న విక్రమ సింహుని తో యుద్ధం చేయాలన్న ఆలోచన రాగానే అంగజ అశ్వోత్తముల గుండెలు పగిలిపోయాయి. కానీ రాజాజ్ఞని ధిక్కరించే ధైర్యం వారిలో లేదు. విక్రమ సింహుని పరిస్థితి కూడా అలాగే వుంది.

కొద్ది రోజుల తరువాత విక్రమ సింహుడు తన సైన్యంతో ఇంద్రప్రస్థ కు బయల్దేరాడు. ఇంద్రప్రస్థ కు చేరుకోవడానికి సరయు నది ఒడ్డున ఉన్న కోసల రాజ్యం గుండా ప్రయాణించాలి. కోసల రాజ్యం అప్పటికే కౌరవుల పక్షాన పోరాడటానికి నిర్ణయించుకుంది. విక్రమ సింహుణ్ణి అడ్డుకోవాల్సింది గా అప్పటికే కోసల రాజ్యానికి దుర్యోధనుని నుండి ఆజ్ఞలు అందాయి. దాంతో కారుణ్య రాజ్య సైన్యాలకు కోసల రాజ్య సైన్యాలకు మధ్య సరయు నది ఒడ్డున మహా సంగ్రామం జరిగింది. అప్పటికే విక్రమ సింహుని ఆధ్వర్యం లో ఎన్నో యుద్ధాల్లో వీరోచితంగా పోరాడి గెలిసిన కారుణ్య రాజ్య సైన్యానికి కోసల రాజ్యాన్ని ఓడించడానికి నాలుగు దినములు సరిపోయింది. ఆలా కురుక్షేత్ర మహాసంగ్రామం ముందే పాండవ పక్షానికి ఒక విజయం దక్కింది. పాండవ సేనలో ఈ విజయం ఎంతో

ఉత్సాహాన్ని నింపింది. ఇంద్రప్రస్థ చేరుకున్న విక్రమ సింహున్ని అతని సైన్యాన్ని సాదరంగా ఆహ్వానించారు పాండవులు.

అంగజ అశ్వోత్తములు కూడా తమ సైన్యం తో హస్తినాపురి చేరుకున్నారు. మరికొన్ని రోజుల్లోనే అనుకున్నట్లుగానే కృష్ణుని శాంతి రాయబారం విఫలం కావడం తో కురుక్షేత్ర మహా సంగ్రామం మొదలయ్యింది. మొదటి రోజు భీష్మ ద్రోణుల ఆధ్వర్యంలో అంగజ అశ్వోత్తములు , యుధిష్టురుని అధ్వర్యం లో విక్రమ సింహుడు యుద్ధం లో పాల్గొన్నారు. అంగజ అశ్వోత్తములు ఒకరినొకరు కాపాడుకుంటూ పాండవ సేన పై విరుచుకు పడ్డారు. భీష్మ ద్రోణ అంగజ అశ్వోత్తముల ధాటికి పాండవ సేన విలవిలలాడిపోయింది. మొదటి రోజు విజయం కౌరవులనే వరించింది. తన శిష్యుడు విశ్వకర్మని కుమారులయిన అంగజ అశ్వోత్తముల యుద్ధ విద్యలు చూసి ద్రోణాచారుడు అబ్బురపడ్డాడు.రెండవ రోజు అశ్వోత్తముడు విశ్వకర్మని విల్లుని ధరించి రణ భూమి లో అడుగు పెట్టాడు. దుర్యోధనుని ఆజ్ఞల ప్రకారం ధర్మరాజు ను బందీ గా పట్టుకోవాలి. అర్జునుణ్ణి ధర్మ రాజు నుండి వేరు చేయాల్సిన బాధ్యత అశ్వోత్తముని పై ఉంచారు. యుద్ధం మొదలవగానే అర్జునుని రథం వైపు పరుగులు తీసింది అశ్వోత్తముని రథం. ఇంకో వైపు భీముడు అంగజుని సేన పై విరుచుకు పడుతుండగా విక్రమ సింహుడు , ధర్మ రాజు భీష్మ ద్రోణులతో తలపడుతున్నారు.

ఆ రోజు అర్జునుడు అశ్వోత్తముల మధ్యలో భీకర యుద్ధం జరిగింది. అర్జునిని ఒక బాణం అశ్వోత్తముని రథాన్ని నడుపుతున్న సైనికుణ్ణి వధించింది. దాంతో రథం అదుపు తప్పి కింద పడిపోయింది.రథంతో పాటు కిందపడిన అశ్వోత్తముడు తేరుకొని కోపంతో రథం లో విడిపోయిన గుర్రాన్ని తన అధీనం లోకి తెచ్చుకొని దాని పైకి అధిరోహించి మెరుపు వేగంతో రణ భూమి లో కదలాడాడు. దేవుళ్ళు ఇచ్చిన అస్త్రాలు లేవు కాని తన తండ్రి ఇచ్చిన శిక్షణ మెండు గా వుంది.

అశ్వోత్తముని విల్లు నుండి వచ్చే ప్రతి బాణం పాండవ సైనికుల పాలిట యమపాశం గా మారింది. ఇది చూసి వంగ రాజ్య సైనికులు నూతన ఉత్సాహం తో పాండవ సైనికులపై విరుచుకు పడ్డారు. పరిస్థితి చేయి దాటిపోయేలా ఉండటం చూసి అర్జునుని రథాన్ని అశ్వోత్తముని వద్దకు పరుగులు తీపించాడు కృష్ణుడు. ఇంకో వైపు ధర్మ రాజు ని బందీ గా పట్టుకోవాలని భీష్మ ద్రోణుల ప్రతి ప్రయత్నాన్ని విక్రమ సింహుడు విఫలం చేయ సాగాడు. యుద్ధ వ్యూహాలలో ఆరితేరిన భీష్మ ద్రోణుల వ్యూహాలకు కూడా ప్రతి వ్యూహాలు రచించసాగాడు విక్రమ సింహుడు. కొన్ని సంవత్సరాల క్రితం దక్షిణ ద్రోణాగిరి లో తాను కనుక విశ్వ కర్మని ప్రాణాలు కాపాడి ఉండకపోతే ఈనాడు ఈ ముగ్గురు యోధుల పరాక్రమాలను ప్రపంచం చూసుండేది కాదు అని మనసులోనే అనుకున్నాడు ద్రోణాచార్యుడు. మరొకవైపు భీమసేనుడు కళింగ సెనలపై విరుచుకు పడుతున్నాడు. అంగజుడు తన శక్తినంత ఉపయోగించి భీముణ్ణి అడ్డుకుంటున్నాడు.

కృష్ణుడు రథాన్ని నడుపుతుండగా అర్జునుడు తన బాణాలతో వందల కొద్దీ వంగ రాజ్య సైనికుల్ని రణభూమి కి బలి ఇస్తున్నాడు. కొద్దీ సేపటికి రథం అశ్వోత్తముని వద్దకు చేరుకుంది. మెరుపు వేగంతో కదులుతున్న అశ్వోత్తముణ్ణి అందుకోవడం అర్జునికి శక్తికి మించిన పనయ్యింది. అశ్వోత్తముడు తన బాణం తో అర్జునిని విల్లుని విరిచేసాడు. మరొక బాణం అర్జునిని తలకు గురి పెట్టి వదిలాడు. అప్పుడే కృష్ణుడు రథం ఒక చక్రాన్ని ముందు ఉన్న రాయి పైకి ఎక్కించాడు. రథం కొంత ఎత్తుకు లేవడంతో అర్జునుని

తలకు తగలాల్సిన బాణం అర్జునుని కవచాన్ని ఛేదిస్తూ ఛాతికి తగిలింది.

వెంటనే కృష్ణుడు శంఖం పూరివ్వడంతో పాండవ సైనికులు అర్జునుని రథం చుట్టూ వలయాన్ని ఏర్పరచగా ద్రుష్టద్యుమ్నుని ఆజ్ఞలతో పాండవ అశ్వ దళం అశ్వోత్తముని పైకి, వంగ సైన్యాలపైకి దండెత్తింది. భీమా సేనుడు కూడా తన సైన్యాన్నంత అశ్వోత్తముని పైకి మళ్ళించాడు. అంగజుడు భీష్ముడు ద్రోణుడు ముందుండి అశ్వోత్తముణ్ణి వెనుకకు పంపించారు. విక్రమ సింహుడు, ధర్మరాజు, భీమా సేనుడు, ధృష్టద్యుమ్నుడు ఒకవైపు భీష్ముడు అంగజుడు ద్రోణుడు అశ్వోత్తముడు మరియు కౌరవ కుమారులు మరొక వైపు నిలిచి యుద్ధం చేస్తుండటంతో వేల మంది సైనికులు నేలకొరిగారు. భీమ సేనుని దాటికి దృతరాష్టుని పుత్రులు ఒక్కరొక్కరుగా నెలకొరుగుతున్నారు. కాసేపటికే సూర్యుడు అస్తమించుతుండటంతో యుద్ధాన్ని నిలిపి వేశారు.

రెండు వైపులా ప్రాణ నష్టం బాగా జరిగింది. పచ్చని పంటల తో పులకించాల్సిన పుడమి తల్లి ధర్మం పేరుతొ జరుగుతున్న ఈ మారణహోమం లో రక్తం తో , మాంసపు ముద్దలతో తడిసిపోయింది. ఈ మారణకాండ ను చూడలేననుకున్నాడేమో ఆ సూర్యుడు కూడా త్వరగా అస్తమించాడు.

పాండవ శిబిరంలో అర్జునుడు చావుబతుకులతో కొట్టుమిట్టాడుతున్నాడన్న వార్త దావాహంలా పాకుతుంది. ఒక కుటీరం లో కృష్ణుడు, ధర్మ రాజు నిల్చొని ఉండగా వైద్యులు అర్జునుణ్ణి పరిశీలిస్తున్నారు. అర్జునుడు చివరి ఘడియల్లో ఉన్నట్లు ధర్మ రాజు కి కృష్ణుడికి తెలిపారు వైద్యులు. ఈ యుద్ధానికి కారణుడైన తనను తానే నిందించుకుంటూ బాధ పడుతున్నాడు యుధిష్టురుడు. అప్పుడే మారు వేషంలో ద్రోణాచార్యుడు ఆ కుటీరంలోకి వచ్చాడు. గుర్తు పట్టిన ధర్మ రాజు అయోమయంగా చూస్తున్నాడు. అప్పుడే ద్రోణా చార్యుడు తన మారువేషం తొలగించి ధర్మరాజు తో చెప్పసాగాడు "నేను మీకు గురువు కాకముందు దక్షిణ ద్రోణగిరి అనే గ్రామంలో కొద్ది రోజులు వున్నాను. అక్కడే ఒక వింత మొక్కను చూసాను, చూడటానికి సంజీవని మొక్కలా వుంది. ఒక రోజు ఆ కొండపైన ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న విశ్వకర్మ అనే సైనికునికి తులసి తీర్థం లో ఈ మొక్కల రసాన్ని కలిపి తాగించాను. విశ్వకర్ముడు కొద్ది నిమిషాల్లోనే మామూలు మనిషిగా తయారయ్యాడు. ఆ విశ్వకర్మ పుత్రులే ఈ విక్రమ సింహ, అంగజ, అశ్వోత్తములు. ఆ తర్వాత అక్కడ ఋషులు చెప్పిన దాని ప్రకారము త్రేతాయుగం లో ఆంజనేయుడు లక్ష్మణుని ప్రాణాలు కాపాడటానికి సంజీవని తో ఉన్న పర్వతాన్ని తీసుకొని వస్తున్నపుడు ఆ పర్వతం లోని ఒక భాగమయిన దక్షిణ ద్రోణగిరి కింద పడింది. అందుకే ఆ గ్రామానికి దక్షిణ ద్రోణగిరి అని పేరు పడిందని తెలిసింది. కానీ ఈ సంజీవని మనిషి చావు బతుకులలతో ఉన్నపుడే ఇవ్వాలి. అలా కాక చనిపోయిన వ్యక్తికి ఈ సంజీవని ఇస్తే పక్షం రోజులను మించి ఆ వ్యక్తి బ్రతుకలేడు" అని చెప్పి దక్షిణ ద్రోణాగిరి కారుణ్య రాజ్యం లో ఉందని, ఆ మొక్క ఉన్న స్థలం గురించి ధర్మరాజుకి తెలిపి కృష్ణుని దగ్గర, ధర్మ రాజు దగ్గర సెలవు తీసుకొని , చావుబతుకులతో ఉన్న అర్జునుని ఆశీర్వదించి వెళ్ళిపోయాడు ద్రోణాచార్యుడు.

ఇప్పటికిప్పుడు వాయు వేగంతో దక్షిణ ద్రోణాగిరి వెళ్లి ఆ సంజీవని తెచ్చేదెవరని అలోచించి వెంటనే ఆలస్యం చేయకుండా విక్రమ సింహుణ్ణి పిలిపించారు. విక్రమ సింహుడు వెంటనే తన వాహనమైన కిన్నెర పక్షిని అధిరోహించి దక్షిణ ద్రోణాగిరి వైపు బయల్దేరాడు.

ఉరుములు     మెరుపులను లెక్క చేయలేదు. కురుస్తున్న వర్షంతోనే దాహం తెరుచుకుంటుంది ఆ కిన్నెర పక్షి.ఆగమేఘాల మీద వెళ్లడమంటే ఏమిటో ఆ రోజు విక్రమ సింహుడు చూపించాడు. సంజీవని తీసుకొని పాండవ శిబిరానికి చేరుకున్నాడు. విక్రమ సింహుడు సంజీవని తీసుకొని దిగగానే ఆ కిన్నెర పక్షి ఇక ఈ మహా కావ్యంలో తన పాత్ర పూర్తయ్యిందన్నట్లుగ ప్రాణాలు విడిచింది. వెంటనే ధర్మరాజు తులసి తీర్థం లో సంజీవని ని కలిపి అర్జునిని తో తాగిపించాడు. కొద్ది సమయం తరువాత అర్జునుడు మాములుగా అయిపోయాడు. పాండవులంతా విక్రమ సింహుని కౌగిలించుకొని ధన్యవాదాలు తెలిపారు. మరుసటి రోజు కోసం వ్యూహాలు సిద్ధం చేయసాగారు పాండవులు. విక్రమ సింహుడు మాత్రం బయటికి వచ్చి ఆ కిన్నెర పక్షి ని అక్కున చేర్చుకొని వీడుకోలు తెలిపాడు.

అర్జునుడు అశ్వోత్తమునిపై కోపంతో రగిలిపోతున్నాడు. మరుసటి రోజు యుద్ధంలో అతనిని ఎలా అయినా సంహరించాలని పట్టుదలతో వున్నాడు. అప్పుడే కృష్ణుడు చెప్ప సాగాడు. "అశ్వోత్తముడు గొప్ప యోధుడే కానీ యుద్ధ వ్యూహాలలో ఆరితేరిన వాడు కాదు. అంగజుడు కూడా ఆ కోవకు చెందిన వాడే" . అర్జునుడు అర్ధమయ్యిందన్నట్లుగా విక్రమ సింహుని లోపలికి పిలిపించాడు. అశ్వోత్తముణ్ణి అంగజుణ్ణి మిగిలిన కౌరవ సేన నుండి వేరు చేయడానికి వ్యూహం పన్నారు. ఈ మహా సంగ్రామం లో తన సోదరులు సమిధలు కాబోతున్నారని విక్రమ సింహునికి అర్ధమయ్యిపోయింది. తాను మరుసటి రోజు యుద్ధం లో పాల్గొనలేనని తన స్థానం లో ఉప సైన్యాధీశుడు జయకేతుడు కారుణ్య రాజ్యానికి అధ్యక్షత వహిస్తాడని పాండవులకు మనవి చేసుకున్నాడు. విక్రమ సింహుని బాధ ను అర్ధం చేసుకున్న పాండవులు అతని కోరికను అంగీకరించారు..

మరుసటి రోజు ఉదయం చనిపోయాడనుకున్న అర్జునుని చూసి పాండవ సేన లో ఉత్సాహం రెట్టింపయ్యింది. యుద్ధం మొదలయిన కాసేపటికే అంగజుణ్ణి అశ్వోత్తముణ్ణి మిగిలిన కౌరవ సేన నుండి వేరు చేసారు. తరువాత భిమ సేనుడు తన సైన్యం తో అంగజుని పై విరుచుకు పడ్డాడు.

అర్జునుడు అశ్వోత్తముని సేనపై బాణాల వర్షం కురిపిస్తున్నాడు. ఇదే అదనుగా భావించిన వంగ, కళింగ రాజ్య ఉప సైన్యాధీశులు కబేరుడు, అఖిలేశ్వరుడు అర్ధ సైన్యాన్ని తీసుకొని రణభూమిలో మరొక వైపుకు చేరుకున్నారు. అంగజ, అశ్వోత్తములు మిగిలిన సైనికులతోనే     భిమార్జునులు     సైన్యంతో పోరాడ సాగారు. భిముడు తాను కూర్చున్న ఏనుగు తో అంగజుని రథాన్ని నేలకూల్చాడు.     నేలకొరిగిన అంగజుడు లేచి అన్న విక్రమ సింహుడు ఇచ్చిన శూలాన్ని భిముని కి గురిపెట్టి విసిరాడు. భిముడు కూడా దానిని అడ్డుకోడానికి తన గదను విసిరాడు. కాని ఆ గద ను చీల్చుకుంటూ అంగజుని శూలం భిముని వైపుకు రాసాగింది. తృటి లో భిముడు కూర్చున్న ఏనుగు ముందు కాళ్లు     ఎత్తడంతో ఆ శూలం ఏనుగు నుదుటి లోకి దిగింది. ఆ ఏనుగు హాహాకారాలు చేస్తూ నెల మీద కుప్పకూలిపోయింది. దీంతో భిముని కోపం తారాస్థాయికి చేరింది. మదమెక్కిన ఏనుగులా అంగజుని సేన పై విరుచుకు పడ్డాడు. భిముడు అంగజులు పక్కనే ఉన్న గదలు తీసుకొని ద్వంద యుద్దానికి దిగారు. భిముని బలానికి అంగజుని బలం సరితూగలేదు. భిముని గద అంగజుని చాతిని తాకడంతో యుద్ధ వీరుడు అంగజుడు నేలకొరిగాడు. నొట్లోనుండి రక్తం కక్కుతున్నాడు. అప్పటికే భిమసేనుని కోపం తగ్గిపోయింది. రక్తం కక్కుతూ క్షోభ అనుభవిస్తున్న మహావీరుడు అంగజుని చూసి కళ్ల నిండా నీరుతో భిమసేనుడు ఆ మహావీరుని క్షోభ ను ముగించేశాడు.

ఇంకో వైపు అర్జునుని బాణాలకు అశ్వోత్తముని రథం, ఆ రథానికి ఉన్న గుర్రాలు నేలకొరిగాయి. అశ్వోత్తముడు నేలపైనుండే అర్జునిడితో పోరాడుతున్నాడు. అర్జునుని బాణం అశ్వోత్తముని విల్లుని విరిచేసి కవచాన్ని ఛేధించింది. అశ్వోత్తముడు వెంటనే తన ఓర లోనుండి కత్తి ని తీసి అర్జునుని రథం వైపు కదిలాడు. అర్జునుని ఒక్కో బాణాన్ని తన కత్తి తో అడ్డుకుంటున్నాడు. కానీ అశ్వోత్తముడు ఎంతో సేపు నిలవలేకపోయాడు. అర్జునుడు వెనువెంటనే రెండు బాణాలు వదలడంతో ఒక బాణాన్ని తన కత్తి తో ఖండించినా ఇంకో బాణం అశ్వోత్తముని గొంతులో దిగింది. తర్వాత అర్జునుని విల్లు నుండి వరుసగా వచ్చిన బాణాలు ఆశ్వోత్తముని తలను మొండెం నుండి వేరు చేసాయి. అలా ఎక్కడో కారుణ్య రాజ్యం లోని కుగ్రామం లో మొదలైన ఈ మహావీరుల ప్రయాణం ఇంత మంది మహామహుల మధ్యలో కురుక్షేత్ర సంగ్రామం లో ముగిసింది. ఆ రోజుకి యుద్ధం అంతటితో ముగిసింది. ఆ రోజు రాత్రి విక్రమ సింహుడు తన తమ్ముళ్లను చూసుకోవడానికి కాల భూమి లా మారిన ఆ రణ భూమి కి వచ్చాడు. వివశులై పడి ఉన్న తన తమ్ముళ్ల శరీరాలను చూసిన విక్రమ సింహునికి భూమి కంపించినట్లయ్యి నేలకొరిగాడు.

"ఏమని చెప్పేదర మన తల్లికి నేనేమని చెప్పెదరా.....

మీ మృత్యువుకే వ్యూహము పన్నిన పాపి ని నేనని చెప్పనా....

ధర్మ స్థాపనకు జరుగుతున్న ఈ మహా సంగ్రామపు సమిధలు మీరని చెప్పనా....

భీమార్జునులనే మృత్యు ద్వారాలకు పంపిన మహా వీరులు నా తమ్ములని చెప్పనా.....

నేనేమని చెప్పెదరా ఆ మాతృమూర్తి నేనేమని చెప్పెదర...." అని అక్కడే కూలబడి పోయాడు విక్రమ సింహుడు.

విక్రమ సింహుడు పాండవుల దగ్గర సెలవు తీసుకొని జయకేతుణ్ణి కారుణ్య రాజ్యానికి సైన్యాధ్యక్షుడిగా నియమించి కాలి నడకన వింధ్యారణ్యాలకు ప్రయాణమయ్యాడు.

కురుక్షేత్ర యుద్ధంలో పాండవులు విజయకేతనం ఎగురవేశారు.లక్షల మంది సైనికుల శవాలపై ఎగురవేసిన జెండా అది. ధర్మ స్థాపన జరిగిందిన్నారు. ఇకపై ధర్మం నాలుగు పాదాలపై నడుస్తుందన్నారు.ఇది నవయుగానికి నాంది అన్నారు కానీ వారికి తెలియదు

వచ్చేది కలియుగమని. యుద్ధం ముగిసిన తరువాత కొన్ని రోజులకు పాండవులంతా ద్రోణాగిరి గ్రామం చేరుకొని అక్కడ హనుమంతుని గుడిని స్వహస్తాలతో నిర్మించారు. సంజీవని తీసుకొస్తున్న ఆంజనేయుని విగ్రహాన్ని ఆ గుడి బయట ప్రతిష్టించారు.కారుణ్య నది పక్కనే ఉన్న కుటీరం దగ్గరే ద్రోణాగిరి శిఖరాగ్రానికి విల్లుని ఎక్కు పెడుతున్నట్లుగా ఉన్న విశ్వ కర్మని విగ్రహాన్ని , పక్కనే కిన్నెర పక్షి పై కూర్చొని ఉన్న విక్రమ సింహుని విగ్రహాన్ని, ఏనుగు పై కూర్చున్న అంగజుని విగ్రహాన్ని, గుర్రంపై కూర్చుని విల్లు ఎక్కు పెట్టినట్లుగా ఉన్న ఆశ్వోత్తముని విగ్రహాన్ని ప్రతిష్టాపించారు పాండవులు. "

ఇంతటి ఘన చరిత్ర కలిగిన వూరు ఈ దక్షిణ ద్రోణాగిరి. చాల సంవత్సరాల వరకు ఆ సంజీవని కోసం దక్షిణ ద్రోణాగిరి అంతా గాలించాను కానీ ఎక్కడ దొరకలేదు.ఒకరోజు హనుమంతుని గుడిలో పూజ చేస్తుండగా నేలపై ఒక ఆకు కనిపించింది. పురాణాల్లో చెప్పిన ప్రకారం అది చూడడానికి సంజీవని ఆకులా వుంది. అప్పుడే నా దృష్టి ఆంజనేయుడి విగ్రహం చేతిలో ఉన్న గుట్ట పై పడింది. సంజీవని మొక్క అక్కడే ఉన్నట్లుంది. అందుకే గ్రామంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను ఆ గుడి తో ముడి పెట్టి ఆ గుడిని మూసివేయించాను. కొన్ని రోజుల తర్వాత ఆ సంజీవని ఆకులు తీసుకొచ్చి తులసి తీర్థం తో కలిపి రెండు సీసాల్లో వుంచాను. ఎప్పుడైనా నేను కాని తాను కాని చావుబతుకుల్లో వున్నప్పుడు ఆ తీర్థం వాడాలని లక్ష్మయ్య కు చెప్పాను. కానీ లక్ష్మయ్య నన్ను నమ్మలేదు. అందుకే నా మిత్రుడు జమీందారు నారాయణ రెడ్డి కి అసలు విషయం చెప్పకుండా నాకేమయిన అపాయం జరిగినప్పుడు ఆ తులసి తీర్థం నాకిచ్చేట్లు ప్రమాణం చేయించుకొని అతనికి ఒక సీసాను ఇచ్చాను. ఇది జరిగిన కొన్ని రోజుల తర్వాత పొలంలో నడుస్తున్న నన్ను పాము కాటేసింది. పక్కనే నడుస్తున్న నారాయణరెడ్డి ఆ విషాన్ని తన పళ్లతో పీల్చి బయటికి వేసి నన్ను డాక్టర్ వద్దకు మోసుకుపోసాగాడు. విషం నరాల్లోకెక్కుతున్నట్లుంది నా చూపు మందగించింది మాట తడబడుతుంది, తడబడుతూనే తనకు సీసా గురించి గుర్తు చేసి మూర్ఛపోయాను. వెంటనే నారాయణ రెడ్డి తన జేబులోనుంచి సీసా తీసి తీర్థం నా నోట్లో వేసి డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాడు. కాసేపటికి నాకు స్పృహ వచ్చింది. అప్పుడే నారాయణ రెడ్డి జరిగిందంతా చెప్పాడు "నువ్వు చనిపోయావని భయపడ్డానోయ్ .. దారి మధ్యలో నీ నాడి ఆడలేదు. వెంటనే తీర్థం ఇచ్చి డాక్టర్ దగ్గరికి తీసుకొచ్చాను. డాక్టర్ విరుగుడు మందు ఇవ్వడంతో బతికి బయట పడ్డావ్." అంటే నేను చనిపోయాక నారాయణ రెడ్డి నాకు తీర్థం ఇచ్చాడు. ఇంకో పదిహేను రోజుల్లో నేను చనిపోబోతున్నానని అప్పుడే తెల్సింది. ఏ సంజీవని ఇక నన్ను కాపాడలేదు. ఈ పదిహేను రోజులు నరకయాతన అనుభవిస్తున్నాను. ఎవరితో చెప్పిన నన్ను నమ్మట్లేదు. పిచ్చివాని ల చూస్తున్నారు. స్వలాభం కోసం సంజీవని వాడుకున్నందుకు నాకు ఇప్పుడు సిగ్గేస్తుంది. మిగిలిన సీసాను లక్ష్మయ్య కు తులసి తీర్థం అని చెప్పి ఇంట్లో వుంచాను . నాకు తెలిసిన ఈ ఊరి ఘన చరిత్ర ఈ దేశమంతా తెలియాలని నా ఆశ........"

చదవడం పూర్తవగానే మనోహరి నేను ఒకరి మొహం ఒకరం చూసుకున్నాం. నమ్మశక్యం కాలేదు కానీ జరిగిన సంఘటనలను బట్టి చూస్తే నిజమే అనిపిస్తుంది. నిజం తెలుసుకోవడం కోసం ఆ చీకట్లోనే ఆంజనేయుని గుడి దగ్గరకు బయల్దేరాను. మనోహరి వస్తానన్న ఇంత చీకట్లో వద్దని వారించాను.ఆంజనేయుడి గుడి దగ్గరికి చేరుకున్నాను. ఆంజనేయుని పాదాలకు నమస్కరించి తన చేతిలో ఉన్న స్థలం వైపు ఎక్కడం ప్రారంభించాను. నేననుకున్నట్లు అక్కడ ఎలాంటి చెట్టు కనపడలేదు. అబద్ధమేమో అనుకొని క్రిందకు దిగుతుంటే ఆంజనేయుని చేతి నుండి ఒక గ్రంథం కింద పడింది. దాన్ని ఇంటికి తీసుకు వచ్చి చదవడం ప్రారంభించాను. అప్పటికే మనోహరి పడుకొని వుంది.

"నా పేరు నారాయణ రెడ్డి. నా మిత్రుడు రామ చంద్రయ్య తన చివరి రోజుల్లో ఎంత చెప్పినా నమ్మలేదు. కాని అతను మరణించిన కొన్ని రోజుల తర్వాత దక్షిణ ద్రోణగిరి దగ్గర తవ్వకాల్లో అతను చెప్పినట్లు గానే ఆ వీరుల విగ్రహాలు బయట పడ్డాయి. ఇప్పటికి శాస్త్రవేత్తలు అవి ఏ కాలపు విగ్రహాలో కనుక్కోవడానికి ప్రయత్నిస్తున్నారు. దీంతో ఈ ఊరి చరిత్ర తెలుసుకోవాలనే ఆసక్తి నాలో పెరిగింది. ఈ ఊరి గురించి రాసిన ఎన్నో గ్రంథాలు చదివాను. ఈ ఊరి మూలాలున్న ఎంతో మంది పీఠాధిపతుల నుండి కనుక్కున్నాను. వంగ కళింగ కారుణ్య రాజ్యాల సంధి కోసం విశ్వకర్మ రాయబారాలు నడుపుతున్న రోజులవి. ఒక రోజు కారుణ్య రాజ్యపు యువరాజు ఉమా మహేశ్వరుడు సైన్యాధిశుడు విశ్వ కర్మ, ఉప సైన్యాధీశుడు గంగాధరులతో వింధ్య అరణ్యం లో వేటకు వెళ్ళాడు. యుక్త వయసులో ఉన్న యువరాజు విశ్వ కర్మ వద్దని వారిస్తున్నా వినకుండా తన గుర్రాన్ని వేగంగా పోనిస్తూ దారిలో కనిపించిన ప్రతి జంతువు పైన బాణాలు సాధించ సాగాడు. అలా ఒక బాణం పులి కి తగిలింది.కోపంతో పులి యువరాజు పైకి దూకింది. యువరాజు తృటి లో తప్పించుకోగా ఆ పులి పంజా దెబ్బకు గుర్రం కుప్పకూలింది. యువ రాజు వెంటనే విశ్వ కర్మ కొరకు కేకలు వేస్తూ ఒర లోనుండి కత్తి తీసాడు. పులి ఒకే సారి యువరాజు మీదకి దూకడంతో ఆ పంజా దెబ్బకు యువరాజు చేతిలోని కత్తి , యువరాజు దూరంగా ఎగిరి పడ్డారు. కొన ప్రాణాలతో కొట్టుకుంటున్న యువరాజు ని అంతం చేయడానికి దూకిన పులి ని తన బాణం తో వధించేసాడు విశ్వ కర్ముడు. అప్పటికే యువ రాజు కొన ప్రాణాలతో కొట్టుకుంటున్నాడు. గంగాధరునికి , విశ్వకర్మనికి ఏం చేయాలో తెలియలేదు. అప్పటికే యువ రాజు మూర్ఛపోయాడు. ఇంకో మార్గం లేదని తెలిసాక యువరాజు దగ్గర గంగాధరుని ఉంచి వాయు వేగంతో వెళ్లి సంజీవని తీసుకొచ్చాడు విశ్వ కర్మ. కొద్ది సేపటికి యువరాజు మాములుగా అయిపోయాడు.యువ రాజు మౌనంగా రాజ భవనం వైపు బయల్దేరాడు. ఇది జరిగిన కొన్ని రోజుల తర్వాత మూడు రాజ్యాల మధ్యలో సంధి కుదిరింది. ఒక రోజు విశ్వ కర్ముడు, గంగాధరుడు దక్షిణ ద్రోణాగిరి కొండపై వెళ్తుండగా కొద్ది దూరంలో శబ్దాలు వినిపించి అటువైపు వెళ్లారు. అక్కడ గుహ లోనుండి ఆ శబ్దాలు వస్తున్నాయి. తమ ఆయుధాలతో లోపలికెళ్లిన వాళ్ళు తమ కళ్ళ ముందున్న దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. మహా రాజు ఉమా మహేశ్వరుడు పర్యవేక్షణ లో వందలాది మంది వైద్యులు తమ వద్దనున్న సంజీవని ఆకులతో వివిధ పదార్ధాలను కలిపి వన్య ప్రాణులపై పరీక్షిస్తున్నారు. తృటిలో కారుణ్య రాజ్య సైనికులు ఇద్దరిని చుట్టుముట్టి బంధించి మహారాజు దగ్గరికి తీసుకెళ్లారు.

"విశ్వ కర్మ నువ్వు ఆ రోజు నన్ను కాపాడిన తరువాత ఈ వైద్యుల ద్వారా తెలిసింది ఈ సంజీవని గురించి. ఒక్క సారైతే ఈ సంజీవని నన్ను బతికించింది. మళ్ళీ ఈ సారి ఇంకేదయినా పులి దాడి చేస్తే ఈ సంజీవని కూడా నన్ను బతికించలేదు. అందుకే ఈ వైద్యుల సాయంతో ఈ సంజీవని ఉపయోగించి నాకు మరణమే లేకుండా చేసుకుంటాను. అప్పుడు ఈ వింధ్య రాజ్యమేంటి ఈ విశ్వమే నా గుప్పెట్లో ఉంటుంది.మరణం లేకుంటే మనిషి కూడా దేవుడే.

"అమృతం కావాలనుకున్న ఆ దానవుల దుర్గతే నీకు కూడా పడుతుంది మహా రాజ" అంటూ విశ్వ కర్మ తన కత్తి ని తీసి బంధించిన సైనికుల పైకి దూశాడు. గంగాధరుడు కూడా విశ్వకర్మని తో కలిసి సైనికుల పైకి దాడికి దిగాడు.కాని గుహ లోపల నాలుగు వైపులా ఎత్తులో ఉన్న సైనికులు తమ బాణాలను విశ్వ కర్మని గుండెల్లోకి దింపడంతో విశ్వకర్ముడు అక్కడికక్కడే మరణించాడు. గంగాధరుడు వెంటనే ఆ గుహ లోనుండి బయటికి దూకి తన గుర్రాన్ని పరిగెత్తించాడు. తన వెనకాల వస్తున్న సైనికులను చంపి అక్కడి నుండి తప్పించుకొని కింకర రాజ్యానికి వెళ్లి తల దాచుకున్నాడు. కొన్ని సంవత్సరాల్లోనే అక్కడ వారికి దండ నాయకుడిగా మారాడు. దక్షిణ ద్రోణా గిరి పైనున్న ఆ స్థలాన్ని నాశనం చేయడానికి ఎన్నో సార్లు ప్రయత్నించినా

ఎప్పుడు సఫలం కాలేదు. అలాంటి ఒక ప్రయాత్నాన్నే విశ్వ కర్మని పుత్రులు విఫలం చేసారు. తలనొప్పిగా మారుతున్న గంగాధరుణ్ణి పట్టుకోవడానికి వంగ రాజ్యపు రాజు సాయంతో ఆశ్వోత్తముని ఉసిగొల్పాడు ఉమా మహేశ్వరుడు. ఆశ్వోత్తముడు తన పరాక్రమాలతో మరియు కింకర రాజ్యం సాయంతో గంగాధరుణ్ణి చెరసాలకు పంపాడు.మార్గమధ్యంలో విశ్వ కర్మని హత్య గురించి గంగాధరుడు ఎన్ని విధాలుగా చెప్పినా ఆశ్వోత్తముడు నమ్మలేదు. కారుణ్య రాజు తమ తండ్రి పై , తమపై చూపించిన అభిమానం గంగాధరుని నిజాన్ని అబద్ధం చేసింది. మరణం నుండి విముక్తి పొందడానికి ఉమా మహేశ్వరుని ప్రయత్నాలు మాత్రం కొన సాగుతునే వున్నాయి. కురుక్షేత్రం నుండి తిరిగి వచ్చిన వంగ, కళింగ సైన్యాధీశులు కుబేరుడు, అఖిలేశ్వరుడులు తమ రాజులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి వంగ కళింగ సింహాసనాలను అధిష్టించారు.

కురుక్షేత్రాన్ని మధ్యలో వదిలేసి వచ్చిన విక్రమ సింహునికి కింకర రాజ్య ముఠా సభ్యులు మార్గ మధ్యంలో తారస పడ్డారు.విక్రమ సింహుని పరాక్రమాలు గురించి తెలిసిన ముఠా సభ్యులు వెంటనే తమ కత్తులు బయటికి తీసి చుట్టుముట్టారు. దుఃఖం లో ఉన్న విక్రమ సింహుడు మాత్రం కత్తి తీయలేదు. అతనిని బంధీ గా కింకర రాజ్యానికి తీసుకెళ్లారు. కొన్ని రోజుల తరువాత వారి ద్వారా తన తండ్రి హత్య గురించి నిజం తెలుసుకొని కోపం తో రగిలిపోయాడు విక్రమ సింహుడు. అక్కడ ఉన్న వారిని పోగేసుకొని కారుణ్య రాజ్యం పైకి యుద్ధానికి బయల్దేరాడు. కారుణ్య రాజ్య సైన్యాధీశుడు జయకేతుడు కూడా చేతులు కలపడంతో కారుణ్య రాజ్య కోట ఆక్రమించుకోవడానికి ఎక్కువ సేపు పట్టలేదు. ఉమా మహేశ్వరున్ని వధించి విక్రమ సింహుడు వంగ కళింగ రాజ్యాలపై కూడా దండెత్తాడు. రణభూమి లో తమ ధర్మాలను మరిచి ఆశ్వోత్తముని, అంగజుని మరణానికి కారకులయిన కబేరుణ్ణి, అఖిలేశ్వరున్ని అంతమొందించాడు విక్రమ సింహుడు. గంగాధరుణ్ణి చెర శాల నుండి విడిపించాడు. ఉమా మహేశ్వరుడు పరీక్షలు జరుపుతున్న ఆ గృహ ను , సంజీవని చెట్లను అగ్ని కి ఆహుతి ఇచ్చారు గంగాధరుడు, విక్రమ సింహులు. మూడు రాజ్యాలను కలిపి వింధ్య రాజ్యం గా మార్చి జయకేతుణ్ణి మహా రాజు గా ప్రకటించాడు విక్రమ సింహుడు. గంగా ధరుడు జయకేతుని సాయంతో కింకర రాజ్యాన్ని జయించి వారికి రాజు గా దండ నాయకుడిగా మారాడు. విశ్వకర్ముడు తన తల్లి విద్యావతి తో కలిసి కారుణ్య నది పక్కన ఉన్న కుటీరంలో తమ శేష జీవితాన్ని గడిపారు.ఆ తరువాత ఎంతో మంది మళ్ళీ ఆ స్థలాన్ని కనుక్కోవడానికి ప్రయత్నించారు కాని ఎవరివల్ల కాలేదు.."

ఇది చదివిన తర్వాత ఆ స్థలం ఎక్కడో కనుక్కోవాలన్న ఆసక్తి నాలో రోజు రోజుకి పెరిగింది. రోజు ఆ దక్షిణ ద్రోణాగిరి కొండను ఆ స్థలం కొరకు గాలించ సాగాను. కాని ఎక్కడ కనిపించలేదు. ఒక రోజు పాండవులు స్థాపించిన విగ్రహాలు బయటపడ్డ స్థలం దగ్గరికి వెళ్ళాను. అప్పుడు అనిపించింది ఒక వేల నిజంగా విశ్వ కర్మ ఇక్కడి నుండి తన విల్లుతో దక్షిణ ద్రోణగిరి శిఖరాగ్రానికి గురి పెట్టి బాణం వదులుతే ఎక్కడకు చేరుకుంటుందని. మరుక్షణమే అనిపించింది ఒకవేళ అక్కడే ఈ స్థలం ఉంటే అని.వెంటనే మనోహరి ని వెంట బెట్టుకొని ట్రెక్కింగ్ కని కొండపైకి తీసుకెళ్ళాను. ఇంకా మనోహరి కి ఆంజనేయ గుడిలో దొరికిన గ్రంథం గురించి చెప్పలేదు. ఆ రోజు రాత్రి కి నేను అనుకున్న స్థలానికి వెళ్ళాము. కానీ అక్కడ గృహ లాంటిదేమి కనిపించలేదు. రాత్రవడంతో అక్కడే బస చేసాం. అర్ధ రాత్రి ఎదో శబ్దం అవడంతో నిద్ర లేచాను. దూరంలో ఎదో వెలుతురు కనిపిస్తుంది. ఎవరో టార్చ్ పట్టుకొని కొండకటువైపు నుండి వస్తున్నాడు. కాసేపటికి వెలుతురు మాయమయ్యింది. నేను నెమ్మదిగా లేచి కొండ కటువైపు వెళ్ళాను. అక్కడ చిన్న గుహ వుంది. లోపలికి తొంగి చూస్తే గ్రామ సర్పంచ్. ఆ గుహ నిండా సంజీవని మొక్కలు, తులసి మొక్కలు ఇంకా ఏవేవో పరికరాలు వున్నాయి. సర్పంచ్ ఒక ఇంజక్షన్ తీసుకొని ఎలుక లోకి ఎదో పదార్ధాన్ని ఎక్కిస్తున్నాడు. కాసేపటికి తన దగ్గర ఉన్న పిస్టల్ తో

ఆ ఎలుకను తలలో కాల్చేశాడు. కాసేపటి తర్వాత ఎలుక మాములుగా లేచి వెళ్ళిపోయింది. సర్పంచ్ మోహంలో వికృతమైన నవ్వు కనిపించింది.వెంటనే ఆ ఇంజక్షన్ తనకు ఇచ్చుకోడానికి సిద్ధమయ్యాడు. నాకు పరిస్థితి అర్థమయిపోయింది. కొన్ని సంవత్సరాల నుండి సర్పంచ్ ఇక్కడ పరీక్షలు నిర్వహిస్తున్నాడు. ఆ ఉమా మహేశ్వరునికి అంత మంది వైద్యులకు సాధ్య పడంది ఇతనికి సాధ్యమయ్యింది. నేను వెంటనే తేరుకొని అతని ముందుకెళ్లాను. ఆతను పిస్టల్ నా వైపు ఉంచాడు.

"తప్పు చేస్తున్నారు మీరు"

"ఏది తప్పు కుర్ర కుంక వి నీకేమి తెలుసు జీవితం విలువ. ఇది సంవత్సరాల నాటి నా కష్టం. పాండవులందరు ఒక్కొక్కరుగా మరణించినా ధర్మ రాజుకి మాత్రం మరణం రాలేదు. కారణం ఈ దక్షిణ ద్రోణాగిరి. మరణం లేకుంటే మనిషి కూడా దేవుడే". అంటూ తనకి ఇంజక్షన్ ఇచ్చుకోవడానికి సిద్ధమయిపోయాడు సర్పంచ్.

వెంటనే నేను పక్కనే ఉన్న నిప్పు కాగడాలను సంజీవని చెట్లపైకి, ఆ పరికరాలపైకి విసిరేస్తూ అతని వైపు దూకాను. సర్పంచ్ పిస్టల్ రెండు రౌండ్లు పేలింది. అరుస్తూ సర్పంచ్ ని పట్టుకొని ఆ గుహలోనుండి బయటికి దూకేసాను. సర్పంచ్ జారుకుంటూ కొండ అవతలి వైపు లోయలోకి పడిపోయాడు. నా కన్నులు మూసుకుపోతున్నాయి. దూరంగా మనోహరి పరిగెత్తుతూ వస్తుంది. ఇక బ్రతకడం అసాధ్యం అనిపించింది. కళ్లు పూర్తిగా మూసుకుపోయాయి.

కాసేపటి తరువాత..

కళ్లు తెరిచి చూస్తే ఎదురుగా ఏడుస్తూ మనోహరి. నేను లేవడం చూసి కౌగిలించుకొని గట్టిగా ఏడుస్తుంది. చూస్తే పక్కనే సిరంజి కాలి గా పడుంది. దేన్నయితే ఆపడానికి ఆ విశ్వ కర్మడు ప్రాణాలిచ్చాడో , దేన్నయితే ఆపడానికి నేను స్వయంగా ప్రాణ త్యాగం చేసానో ఆ అమరత్వాన్ని నేనే పొందాను.

రోజులు నెలలుగా , నెలలు సంవత్సరాలుగా గడవ సాగాయి. కొన్ని సంవత్సరాలకి మనోహరి కూడా చనిపోయింది. కావలిసిన వాళ్లంతా చనిపోయారు.

నేను మాత్రం ఈ కాలంతో ప్రయాణం చేస్తున్నాను తెలియని గమ్యానికి చేరని తీరాలకు..."

అంతటితో బుక్ ముగియడంతో ఇంటి కిటికీ లోనుంచి బయటికి చూసాడు నికోలస్, ఎదురుగా దక్షిణ ద్రోణాగిరి కొండ........




క్షమించండి నాన్న "

పరంధామయ్య ఏదో రాసుకొన్నవాడల్లా టక్కున తలెత్తి చూసాడు .

"ఏమైంది అబ్బాయ్ ?"

రాఘవ తల దించుకొని ఏదో చెప్పాలన్నట్లు తనలో తాను మాట్లాడు కొంటున్నాడు .

"చెప్పు ..ఏమి కావాలి ? డబ్బు ఏమైనా సర్దాలా? పాప ఫీస్ కట్టాలా ? .. చెప్పు రాఘవ ?" కుర్చీ లోంచి లేవ బోయాడు

పరంధామయ్యకు ఇప్పుడు డెబ్భై ఏళ్ళు. సరిగ్గ చూపు ఆనదు . లేచి కూడా సరిగా నిలబడ లేడు . మెల్లగా నడవాలి. బాత్ రూమ్ కి గూడా తన సతీమణి అన్నపూర్ణమ్మ లేనిదే వెళ్లలేడు . గవర్నమెంట్ టీచర్ గా నలభై ఏళ్ళు పని చేసిన తరువాత రిటైర్ అయ్యాడు . గవర్నమెంట్ పుణ్యమా అని మంచి పెన్షన్ వస్తుంది . కొడుకు మంచి వుద్యోగం లో ఉన్నాడు. కోడలు బాంక్ లో పని చేస్తుంది . ఇపుడు దాదాపు రెండు సంవత్సరాల నుండి కొడుకు దగ్గర వచ్చి ఉన్నారు ఇద్దరు . అది గూడా అన్నపూర్ణమ్మ బాత్ రూ లో పడి కాలు విరిగింది. అప్పుడు రాఘవ తన దగ్గరే వచ్చి ఉండ మన్నాడు .

"చెప్పురా .. ఎందుకు భయం ?"

"అమ్మ ఎక్కడ ?"

"అమ్మ వంట ఇంట్లో ఏదో పని చేస్తోంది . రమ్మంటావా ?"

రాత్రి ఎనిమిది గంట లయింది . భోజనాల లయిన తర్వాత ఇల్లు క్లీన్ చేసి అప్పుడే అక్కడికి వచ్చింది అన్నపూర్ణమ్మ గారు.

"ఏరా రాఘువా దిగులుగా ఉన్నావు " అన్నది .

"ఏమి లేదమ్మా . ఒక ముఖ్య మైన విషయం మాట్లాడాలి .. అందుకే వచ్చా ." అన్నాడు రాఘవ .

"కోడలు పిల్ల ను గూడా పిలుస్తావా? అందరము కలిసే మాట్లాడు దాము " అన్నది .

"లేదమ్మా .. తను ఎప్పుడో నిద్ర పోయింది .. బ్యాంకు లో చాలా పని ఉందని తల నొప్పి తో పడుకొనింది " అన్నాడు రాఘవ .

"కూర్చో. . ఏం మాట్లాడాలని ?" అన్నారు పరంధామయ్య గారు.

"అదే .. నాన్న. .ఉష కి బాంక్ లో ఎక్కువ పని అయి పోయిందట. నాకు గూడా టూర్ లు , టార్గెట్లు అని ఆఫీసులో చాలా పని ఉంది. గాబట్టి మిమ్మల్ను చూసు కోవడానికి మాకు కొంచెం యిబ్బంది గా ఉంది"

"అయితే .. ఏమంటావ్? మన ఊరికి వెళ్లి పొమ్మంటావా ?"

"అక్కడ హాస్పిటల్స్ ఉండవు, .. ఆ పల్లెలో మీరు ఉండలేరు .. వంటకి అంతా కష్టం గదా నాన్నా "

"సరే .. నువ్వేం చెప్పదలచు కొన్నావు ?"

" నేను ఉషా వారం నుండి చర్చించు కొన్నాం . మిమ్మల్ని ఇద్దరినీ 'స్పందన ఓల్డ్ ఏజ్ హోమ్' లో చేర్పించాలని అనుకొంటున్నాము. ఆక్కడ డాక్టర్స్ ఉంటారు , వేళకి భోజనం అన్నీ దొరుకు తాయి. ఇక్కడ కష్టం గదా నాన్నా. . నెలకు పది వేలు కట్టాలట, ఇద్దరికీ ఇరవై వేలు కట్టినా , ఇంకా చాలా పెన్షన్ మిగిలే ఉంటుంది ." అన్నాడు రాఘవ.

రాఘవ మాటలు విన్న పరంధామయ్యకు తల తిరిగి నట్లయింది . గుండె వేగంగా కొట్టుకొనింది . కళ్ళు బైర్లు కమ్మినట్లైయింది . కళ్ళలోంచి కన్నీళ్లు ధారాపాతంగా వర్షిస్తున్నాయి.

"అంటే .. నీకు ఈ ముసలి అమ్మ నాన్న బరువై పోయార్రా ?. . చిన్న పిల్లాడిలా ఏడిచాడు పరంధామయ్య. ఆయన ఏది మనసులో దాచు కోలేడు. చిన్న పిల్లాడిలా ఏడుస్తాడు.

అన్నపూర్ణ పరంధామయ్యని గట్టిగా హత్తుకొని , ఆయన తల నిమురుతూ "ఊర్కోండి .. ఏదో చిన్న పిల్లాడు అంటున్నాడు . అల్లా కంగారు పడతారేంటి."

అన్నపూర్ణమ్మ తన చిన్నతనంలో కష్టాలు పడి గట్టి తనం అలవాటయియింది. ఆమె సమస్యలకు భయపడదు .

"రాఘవ .. నువ్వంటున్నది నిజమేనా ? .. మమల్ని వృద్ధాశ్రమం లో చేర్పిస్తావా? మేము అప్పుడే నీకు బరువైపోయ్యామా ?"

"అలా అను కోవద్దు నాన్నా .. ఇందులో తప్పేముంది. . ఇప్పుడు అందరు ఓల్డ్ ఏజ్ హోమ్ లలో చేరి హాయిగా ఉన్నారు "

"హాయి. . కన్న పిల్లల్ని వదలి, మనమండ్ల , మనమరాళ్లను వదలి ఏకాంతంగా ఈ వయస్సులో బ్రతకమని చెపుతున్నార్రా. మీ ఫ్రీడమ్ కి మేము అడ్డొస్తున్నామని మమ్మల్ని ఆశ్రమాల్లో చేర్పి స్తున్నార్రా .. చెప్పండ్రా ?"

ఒక్క కొడుకు చాలు అని , వాడ్ని బాగా చదివించ వచ్చని అని ఆనాడు అనుకొన్నాడు పరంధామయ్య . గాని అన్నపూర్ణమ్మ ఇంకొక ఆడ బిడ్డ కావాలంటే గూడా బలవంతగా ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేసు కొన్నాడు . ఒక్కగా నొక్క కొడుకు ఈ రోజు ఆశ్రమం పాలు చేస్తుంటే భరించడం చేత గావడం లేదు పరంధామయ్యకి .

"అంటే ..ఉషా .. ఇంట్లో పనులు , ఆఫీసులో పనులు చెయ్యలేనంటున్నది . జాబ్ మానేసి ఇంట్లో ఉంటాను అంటోంది. " అన్నాడు రాఘవ .

"అంటే మా వల్ల ఆమెకు పని ఎక్కువయి పోతోందా ? సరే .. నీ ఇష్టం !"

పరంధామయ్య రాఘవ ముఖం చూడ్డానికి గూడా ఇష్టపడ కుండా లైట్ ఆఫ్ చేస్ బెడ్ మీద పడు కొన్నాడు.

రాఘవ భారంగా ముందుకు అడుగు లేసు కొంటూ వెళ్లి పొయ్యాడు.

"భార్యామణికి కష్ట మవుతుందని మనల్ని ఇంటి నుండి వెళ్ళ గొడుతున్నాడే నీ సుపుత్రుడు .. నేను రాఘవ ఇలా చేస్తాడని కలలో గూడా అనుకోలేదు ..అని బాధ పడ్డాడు పరంధామయ్య.

" అన్నింటికీ కాలమే సమాధానం చెపుతుంది .. కాస్త హాయిగా నిద్ర పొండి " అంది అన్నపూర్ణమ్మ .

--------

రాఘవ ఆ వారం ' స్పందన ఓల్డ్ ఏజ్ హోమ్ ' లో చేర్పించాడు అమ్మ నాన్నని . ఆహారం బాగున్నా , ఆ వాతావరణం రుచించ లేదు తమకి . అక్కడున్న వాళ్లంతా ఎందుకు ఇక్కడికి వచ్చారని గుచ్చి గుచ్చి అడుగు తున్నారు . 'మా అబ్బాయి , కోడలు అమెరికా వెడతారు త్వరలో... అందుకే ఇక్కడ చేర్పించాడని' చెప్పింది అన్నపూర్ణమ్మ.

రాఘవ , పిల్లలు కళ్లలో మెదులు తున్నారు. పిల్లలు తమని వదలి ఒక నిముషం గూడా ఉండ లేరు . పాపం .. పిల్లలు ఎం చేస్తున్నారో ...వేళకు తింటున్నారో లేదో. . రాత్రి అయిందంటే ఎన్ని కథలు చెప్పాలో. . హాయిగా తన ప్రక్క పడుకొని నిద్ర పొయ్యే వాళ్ళు . రోజూ జోల పాటలు పాడాలసిందే . లేదంటే వాళ్లకి నిద్ర పట్టదు.

రాఘవ ఎందుకు ఇలా చేసాడో తెలియదు.

అన్నపూర్ణమ్మ కు అక్కడ నిద్ర బట్ట లేదు . పిల్లల్ని తలచుకొని ఏడుస్తూ ఉంది ఆ రాత్రంతా. ఆమె కళ్ళల్లోంచి కన్నీళ్లు ధారగా వర్షిస్తున్నాయి .-------------

తెల్ల వారింది .

తమ రూమ్ కి ఒక బాయ్ కాఫీ , ఇడ్లీలు పట్టు కొచ్చి పెట్టి వెళ్లి పొయ్యాడు .

ఎవ్వరూ మాట్లాడే వాళ్ళు లేరు . ఎవరెవరి రూమ్ లలో వాళ్లు ఉన్నారు. సాయంత్రం అలా అందరు ఒక చోటికి చేరి మాట్లాడకొంటారంతే !.మిగతా సమయాల్లో ఎవరెవరి రూముల్లో వాళ్లు ఉండాల్సిందే.

పరంధామయ్య దిగాలుగా ఏదో పరధ్యానంలో ఉన్నాడు .

అంతలోనే ఒక ఐదారు మంది లోపలికి వచ్చారు. వాళ్ళ చేతుల్లో పూలు , పళ్ళు, బిస్కట్స్ , కొత్త బట్టలు ఉన్నాయి.

"ఈ రోజు మా కిషోర్ వాళ్ళ అమ్మ నాన్నా సంస్మరణార్థం ఇవి అన్ని ఆశ్రమంలో ఉండే పెద్దవాళ్లకి ఇచ్చి వాళ్ళ ఆశీర్వాదాలు తీసుకొంటాడండీ .. ఇదో మా వాణ్ని దీవించండి " అని ఒకతన్ని చూపిస్తూ పెద్ద పాకెట్ పరంధామయ్య చేతిలో పెట్టాడు .

తల వంచి ఆయన పాదాల్ని తాకాడు కిషోర్ .

" పది కాలాల పాటు చల్లగా వర్ధిల్లు నాయనా" .. అని ఇద్దరు ఒకే సారి దీవించారు కిషోర్ ని.

కిషోర్ ఒక్క సారిగా తలెత్తి పరంధామయ్య ముఖంలో కి చూశాడు .

" అంతే ... సార్ .. మీరా ? మీరు ఇక్కడ .. ఇక్కడ ఏమి చేస్తున్నారు ?

కిషోర్ పరంధామయ్య రెండు చేతులు పట్టుకొని అడిగాడు ఆశ్చర్యంగా .

" కిషోర్... నువ్వా ..ఇక్కడా .. ఏమి చేస్తున్నావు ? పరంధామయ్య ముఖంలో ఆనందం ప్రస్ఫుటమయ్యింది .

" నేను పెద్ద సాఫ్ట్ వెర్ కంపెనీ లో వైస్ ప్రెసిడెంట్ .. మీరిక్కడ ఎందుకు చేరారు ?" మీ అబ్బాయి రాఘవ ఎక్కడ ? " అని అడిగాడు కిషోర్ .

జవాబు చెప్పలేక మౌనంగా రోదించారు అన్నపూర్ణ , పరంధామయ్య ఇద్దరూ .

" నాకు విద్యా భిక్ష పెట్టింది మీరు .నన్ను మీ ఇంట్లో పెట్టుకొని కన్న బిడ్డలా చూసుకొని చదివించారు మీరు .. నన్ను ఇంత వాడ్ని చేసింది మీరు " అని కన్నీరు నిండిన కళ్ళను ఆపుకొంటూ పాదాభివందనం చేయ బోయాడు కిశోర్ .

" నాన్న అమ్మ చదువు రాని వారు .. మీ ఇంట్లో మా అమ్మ పని చేస్తూ ఉంటే మీరొక్క రోజు నన్ను పిలచి నువ్వు చదువు కొంటావా అని అడిగారు. ఆ రోజు నుండి మీరే నాకు తల్లి తండ్రి అన్నీ అయి చూసుకొన్నారు. ఈ రోజు నేను ఇలా ఉన్నానంటే మీరే కారణం . కాని మిమ్మల్ని ఇలా ఇక్కడ చూడటం నా వల్ల కావడం లేదు సార్ ..అమ్మ నాన్న ఇద్దరు ఇప్పుడు లేరు. అనారోగ్యంతో వాళ్ళు చని పొయ్యారు .. అంటూ తన కన్నీళ్లను తుడుచు కొన్నాడు కిశోర్ .

ఎంత వద్దన్నా వినలేదు కిశోర్ . ఓల్డ్ ఏజ్ హోమ్ వాళ్లకి చెప్పి ఖాళీ చేయించి తను ఉన్న ఇంటికి తీసుకు వెళ్లాడు . వాళ్ళ ఇంట్లో ఒక పెద్ద గదిని తమ కోసం కేటాయించి , అన్ని తానై చూసు కొన్నాడు .

" పద్మ .. ఈ రోజు నుండి మనకు అమ్మ నాన్న వీళ్లే .. నువ్వు వారిని బాగా చూసు కోవాలి."

పద్మ , కిశోర్ ఇద్దరు అన్ని తామై అయి చూసుకొన్నారు .అన్న పూర్ణమ్మ , పరంధామయ్యల ఆనందానికి అవధుల్లేవు .

-----------

ఆరు నెలల తరువాత

ఒక రోజు అది వారం ..తొమ్మిది గంట లయింది . తలుపు బజర్ ఎవరో వేశారు .కిషోర్ వెళ్లి తలుపు తీసాడు

" కిషోర్ గారి ఇల్లు ఇదేనాండి ? "

" అవును ..మీరు ఎవరు "

" నేను రాఘవ.. అమ్మ నాన్న ఇక్కడున్నారని ఆశ్రమం వాళ్లు చెప్పారు . చూడ్డానికి వచ్చాను .. అన్నాడు రాఘవ.

" నన్ను గుర్తు పట్టలేదా రాఘువా .. నేను కిషోర్ ని .. మంగమ్మ కొడుకుని"

" నువ్వా కిషోర్ ...చాలా మారి పోయావు ...నిన్ను చూసి పాతిక సంవత్సరాలు అయి ఉంటుంది గదా ! నేను రాఘువను ."

రాఘువ కంటే కిషోర్ పదేళ్లు పెద్ద వాడు . కిషోర్ చదివేటప్పుడు రాఘువకు రెండు ఏళ్ళు ఉంటాయి .

" రాఘువ .. అమ్మ నాన్న ఇక్కడ ఉన్నారు .. రూములో ఉన్నారు ..పిలుస్తాను ."

అన్నపూర్ణ , పరంధామయ్య హాల్లోకి వచ్చారు.

రాఘువ వాళ్ళను చూస్తూనే ఏడపు ఆపుకోలేక పొయ్యాడు .

" నన్ను క్షమించండి నాన్నా ... నేను ఉండి గూడా మిమ్మల్ని ఇక్కడ ఇలా చూడాల్సి వస్తోంది."

" చెప్పమ్మా .. ఉషా , పిల్లలు కులాసాగా ఉన్నారా ? అని అడిగింది అన్నపూర్ణమ్మ .

" అమ్మా... నాన్నా... నన్ను క్షమించండి " అంటూ చిన్న పిల్లాడిలా చుట్టేశాడు రాఘువ తన అమ్మని .

అన్నపూర్ణమ్మ కి ఏడుపు ఆగలేదు .

" రాఘువా .. రిలాక్స్ .. కాఫి తాగు ... " అని పద్మ తెచ్చి ఇచ్చిన కాఫీ అందించాడు కిషోర్ .

రాఘువ వద్దని సైగ చేసాడు.

" కిషోర్ ఐ ఆమ్ సో సారీ .. అమ్మ నాన్న ని ఈ ఆరు నెలలు చూసు కొన్నందుకు, ఐ ఆమ్ సో గ్రేట్ ఫుల్ టు యు" అన్నాడు రాఘవ.

" రాఘవ .. ఒక్క మాట చెబుతాను. మనల్ని కనీ పెంచి పెద్ద చేసిన అమ్మ నాన్నలు మనకు బరువెట్లా అవుతారు ? . పిల్లలు , పెళ్ళాం బరువు కాదు కానీ అమ్మ నాన్నలు బరువైపోతారా? . వాళ్ళ అవసాన దశలో మనం ఆ మాత్రం బాధ్యతలు తీసుకోలేమా? తల్లితండ్రులను చూసుకోవడం ఒక ఆబ్లిగేషన్ అంటే నేను ఒప్పుకోను.అది మన జీవితంలో ఒక భాగం ."

" అవును . నేను అమ్మా నాన్న పట్ల బాధ్యతా రహితంగా ప్రవర్తించాను. నేను అమ్మా నాన్నను ను ఇంటికి పిలుచుకొని పోతాను"

" అమ్మా నాన్నను అడుగు .. వాళ్ళు వెళతామంటే నాకేమీ అభ్యంతరం లేదు .. అవును పద్మా , పిల్లలు ఎక్కడ ? అని అడిగాడు కిషోర్ ." వాళ్ళు ఇంట్లోనే ఉన్నారు " అన్నాడు రాఘవ .

" అయితే అమ్మా నాన్న గూడా ఇక్కడే ఉంటారు . వాళ్ళు రారు ." అన్నాడు కొంచెం కటువు గానే .

ఎంత అడుగుతున్నా రాఘవ వెంట పోవడానికి సాహసించ లేదు అన్నపూర్ణమ్మ , పరంధామయ్య .

చేసేదేమీ లేక వెను తిరిగి పొయ్యాడు రాఘవ .

" సార్. . రాఘవ కి పూర్తిగా జీవితం పట్ల అవగాహన లేదు. తాను నిజంగా మారి ఉంటే తన భార్య , పిల్లల్తో వచ్చి క్షమాపణ కోరే వాడు . ఇంట్లో కొడుకు , కోడలు , పిల్లలు అందరూ వయసు బడిన అమ్మ నాన్నలు తమ తోనే ఉండాలి అనుకోవాలి. వాళ్ళ మనస్సులో ప్రేమ పొంగాలి. కళ్లలో నీళ్లు రావాలి. తల్లి తండ్రి అంటే ఒక దైవ సంబంధం . ఆ అనుబంధాన్ని త్రుంచేసు కొంటే జీవితాంతం నరక యాతన అనుభవించాలి . రేపు మన పిల్లలు గూడా అలాగే మనకు చెయ్యరని గ్యారంటీ ఏమిటి ? "

రెండు గంటల తరువాత మళ్ళీ బజర్ నొక్కారు ఎవరో .

రాఘువ , పెళ్ళాం , పిల్లలతో లోపలికి వచ్చారు.

వస్తూనే పిల్లలు తాతా, బామ్మని చుట్టేసి కొన్నారు . ముద్దులతో ముంచెత్తారు .

పద్మ ఒక్కసారిగా అన్నపూర్ణమ్మ, పరంధామయ్య లకు పాదాభివందనం చేసింది . ఆమె కన్నీళ్లు వాళ్ళ పాదాల మీద పడి బొట్టు బొట్టుగా జారి పడుతున్నాయి.

రాఘువ గూడా కళ్ళు వత్తుకొంటూ నాన్నను పొదివి పట్టు కొన్నాడు.

" లే అమ్మా .. నువ్వేమి తప్పు చేసావని ? అన్నది అన్నపూర్ణమ్మ .

"మీరు క్షమిస్తానంటే నేను లేస్తానత్తయ్యా . మిమ్మల్ని క్షోభ పెట్టిన దాన్ని నేను "

"మీరు వెళ్ళి నప్పటి నుండి ఇల్లు బోసి పోయింది . పిల్లలు ఒక్కటే కలవరం ... అన్నం గూడా తినడం లేదు. . మా ఆఫీస్ కోల్లిగ్స్ చెప్పిన మాటలు విని మిమ్మల్ని ఇలా ఓల్డ్ ఏజ్ హోమ్ లో నేనే చేర్పించ మన్నాను. నా బాధ్యతల నుండి దూరంగా పారి పోవాలను కొన్నాను. మీరు ఇంట్లో ఉంటే ఆ ధైర్యం ,ఆ మానసిక బలం ఇప్పుడు అర్థ అయ్యింది నాకు. నన్ను క్షమించి ఇంటికి రండి .నేను గూడా మీ బిడ్డనే అనుకొండి." అంది ఉష .

ఉష పశ్చాత్తాపం కుమిలి పోయింది.

" పోదాం పదండి ..ఒరేయ్ పిల్లలూ .. రండర్రా . మనం కార్ బ్యాక్ సీట్ లో కూర్చొని రైమ్స్ చెప్పుకొందాము " అంటూ చిన్న పిల్లాడిలా గెంతుతున్న పరంధామయ్య ను చూసి అక్కడున్న వాళ్ళు అందరూ నోరెళ్ళ బెట్టారు.

ఐశ్వర్యము అక్కర లేదు . బంగళాలు , బంగారాలు అక్కర లేదు. ఇంట్లో అందరు కలిసి మెలిసి ఆప్యాయతలు, మమతానురాగాలులతో ఉంటే అదే ఆనందం , అదే ఆరోగ్యం .. అదే అందరికి శ్రీ రామ రక్ష .




"నాన్నా.. ఏం చేస్తున్నారు? నిద్రపోతూ ఉండి ఉంటారు కదూ.

మీరు నన్ను క్షమించాలి నాన్నా.. మీరెంత ధైర్యం చెప్పినా రామ్ లేని ఈ లోకంలో బ్రతకడం నా వల్ల కావట్లేదు.

ఎంత మర్చిపోదామనుకున్నా, నా చుట్టూ ఉన్న ప్రతీదీ నాకు రామ్ లేడన్న నిజాన్నే గుర్తు చేస్తుంది.

ఇదివరకట్లా చిన్న చిన్న విషయాల్లో ఆనందం కనిపించట్లేదు.

సినిమాలు చూసి రిలాక్స్ అయ్యే అలవాటు ఇప్పుడు లేదు తెలుసా? రామ్‌తో సినిమాలు చూసిన క్షణాలే గుర్తొస్తున్నాయి. చిన్నపిల్లల్ని చూస్తే ఇదివరకటి సంతోషం లేదు. పిల్లల కోసం మేము కన్న కలలే గుర్తొస్తున్నాయి.

అందుకే, ఇక ఇలా జీవచ్ఛవంలా బ్రతకలేక ఈ నిర్ణయం తీసుకున్నాను.

మీరు ఈ ఈ-మెయిల్ చదివేసరికి బహుశా నేను ఉండకపోవచ్చు.

కానీ, నేనెందుకిలా చేశానో మీకు చెప్పి వెళ్ళడం నా కనీస బాధ్యత కదా.

రాత్రంతా నిద్రపోలేదు నాన్నా.. తల పగిలిపోతుంది. ఈ నరకం నుంచి త్వరగా రామ్ దగ్గరకి వెళ్ళిపోవాలని ఉంది. గుర్తుందా నాన్నా?

మూడు సంవత్సరాల తర్వాత అమెరికా నుండి ఇండియా వచ్చామన్న మా ఆనందాన్ని ఇంకా ఇల్లు కూడా చేరకముందే యాక్సిడెంట్ మింగేసి ఈరోజుకి సరిగ్గా సంవత్సరమయింది. ఇక నా వల్ల కావట్లేదు నాన్నా..

అక్కడ ఉండలేక మళ్ళీ యు.ఎస్. వచ్చేస్తూ మీకు మాట ఇచ్చాను ధైర్యంగా ఉంటానని. కానీ, మాట తప్పుతున్నాను. క్షమించండి. అమ్మని మీరే ఓదార్చాలి.

మళ్ళీ జన్మంటూ ఉంటే మీకే కూతురిగా పుట్టాలని ఆశిస్తూ.. మీ మహతి."

****

హైదరాబాద్. సమయం రాత్రి పదకొండు దాటింది.

రాఘవరావు గారికి ఎంతకీ నిద్రపట్టకపోవడంతో హాల్లో పచార్లు చేస్తున్నారు.

"ఇక లాభం లేదు. ఏదైనా సినిమా చూడాలి." అనుకుని కంప్యూటర్ ఆన్ చేసారు.

ఆయనకీ, ఆయన ఒక్కగానొక్క కూతురు మహతికీ మంచి సినిమాలే మనసుకి మందు.

"మహతి ఏం చేస్తోందో? ఆఫీస్‌లో ఉండి ఉంటుంది."      అనుకుంటూ ఉండగా, మహతి నుంచే ఈ-మెయిల్ రావడంతో ఆయన మొహంలో చిరునవ్వు విరిసింది.

అది మాయం అవ్వడానికి ఎంతోసేపు పట్టలేదు.

దిగ్గున లేచి, " ఏం చెయ్యాలి?" అనుకుంటూ కంగారుగా అటూ, ఇటూ తిరగసాగారు.

"ఫోన్ చేద్దాం. ఇప్పుడేగా మెయిల్ వచ్చింది." అనుకున్న ఆయనకి నిరాశే ఎదురయ్యింది.

మహతి మొబైల్ ఆఫ్ చేసి ఉంది. లాండ్ లైన్ ఎంతకీ లిఫ్ట్ చెయ్యలేదు.

ఆయనకి కంగారు ఎక్కువయ్యింది. కుర్చీలో కూలబడిపోయారు. కళ్ళ వెంబడి నీళ్లు ధారల్లా కారిపోతున్నాయి.

"ఎలా కాపాడుకోవాలి నా బంగారు తల్లిని?"

"మహతి ఫ్రెండ్ గీతకి ఫోన్ చేస్తే?"

ఇక ఆలస్యం చేయలేదు ఆయన. వణుకుతున్న చేతులతో నంబర్ డయల్ చేసారు. ఆఫీస్‌లో ఉందేమో, మూడు సార్లు ప్రయత్నించినా గీత లిఫ్ట్ చెయ్యలేదు.

ఆయనకి కంగారు మరింత పెరిగింది.

భార్యని లేపుదామని వెళ్ళబోతూ,

"అమ్మో వద్దు.. ఈ విషయం విని జానకి తట్టుకోలేదు. తనకి ఏదన్నా అయితే ఇద్దరినీ కాపాడుకునే సమయం నాకు ఉండదు."

ఏం చెయ్యాలో పాలుపోక మహత్ లాండ్ లైన్‌కి ఫోన్ చేసి వాయిస్ మెయిల్ ఇవ్వసాగారు.

"మహతీ.. ఆగమ్మా! నువ్వు లేకుండా అమ్మా, నేనూ ఉండగలమా తల్లీ?" ఆయన గొంతు పూడుకుపోయింది.

"మహతీ.. రామ్ ఈ నిర్ణయాన్ని హర్షిస్తాడా? నీకు తెలీదా అతని మనసు? తను ఈ లోకంలో ఉన్నా, లేకున్నా తన ప్రేమ మారదు కదా!

అతని ఆత్మశాంతి కోసమైనా ఆగు తల్లీ.."

ఆయనకి క్రమేణా ఆశ క్షీణించడం మొదలుపెట్టింది.

అయినా, వణుకుతున్న గొంతుతో మాట్లాడుతూనే ఉన్నారు.

"నీ చుట్టూ ఉన్న ప్రతీదీ నీకు రామ్ లేడన్న విషయాన్ని గుర్తుచేయడం లేదురా.. రామ్‌ని గుర్తుచేస్తున్నాయి.

జ్ఞాపకాలు కూడా ఆనందాన్ని చ్చేవే మహతీ. మనిషి ఒంటరితనాన్ని తీర్చగల మహత్తు వాటికుంది.

గత కొన్నేళ్ళుగా నా ఒంటరితనాన్ని తీరుస్తున్నవి జ్ఞాపకాలే మహతీ.. నీ జ్ఞాపకాలు.

నువ్వు పుట్టినప్పటినుంచి నాకు వేరే ప్రపంచమే లేదు. నువ్వూ, నేనూ ఫ్రెండ్స్ అని నువ్వు నీ ఫ్రెండ్స్‌కి గొప్పగా చెప్పినప్పుడల్లా నేనెంత పొంగిపోయేవాడినో తెలుసా?”

నీళ్లు నిండిన ఆయన కళ్లలో ఒక మెరుపు మెరిసి మాయమయింది.

"రామ్‌ని ప్రేమించానని నువ్వు చెప్పినప్పుడు నేను చుట్టాలు, చుట్టుపక్కల వాళ్ళు ఏమనుకుంటారో అని ఆలోచించలేదు, రామ్ ఎలాంటి వాడో, నిన్నెలా చూసుకుంటాడో అనే ఆలోచించాను. రామ్‌ని కలిసాక నా భయాలన్నీ పటాపంచలైపోయాయి. నీ ఎంపిక చూసి గర్వం కలిగింది.

రామ్ నాయనమ్మగారి అనారోగ్యం కారణంగా ఇలా చదువు అవ్వగానే అలా నీ పెళ్లి అయిపోయి, నువ్వు అమెరికా వెళ్లిపోయినప్పుడు నన్నెంత ఒంటరితనం ఆవహించిందో తెలుసా?

సినిమాలు చూడడం తగ్గించేసాను. హాస్యం మీద ఇంట్రెస్ట్ తగ్గిపోయింది."

ఒక్క క్షణం ఆయన్ని నిశ్శబ్దం ఆవరించింది.

"నువ్వు బెంగ పడకూడదని నేను బయటపడలేదు. నువ్వు సంతోషంగా ఉన్నావు, అదే చాలు అనుకున్నాను. కానీ, నాలో మెల్లగా మార్పు వచ్చింది.

నా బాధ గురించి నీకు తెలియనంతమాత్రాన నేను అలాగే బెంగపడుతూ ఉండిపోకూడదు.

నీ మనసు నాకు తెలీదా? నేను ఒంటరితనం అనుభవిస్తున్నానని తెలిస్తే అది నిన్నెంత బాధిస్తుందో నాకు తెలుసుగా.

అందుకే నీకోసం మళ్లీ ఆనందంగా ఉండడానికి ప్రయత్నించాను.

అది ఒక్కరోజులో నెరవేరలేదు. మెల్లగా ప్రయత్నిస్తూనే ఉన్నాను.

మనిద్దరం చూసిన పాతసినిమాల జ్ఞాపకాలు, ఏదయినా జోక్ చెప్పుకుని పగలబడి నవ్వుకుని మీ అమ్మని ఏడిపించిన జ్ఞాపకాలు.. ఇవన్నీ నాకు ఒంటరితనాన్నివ్వలేదు మహతీ! స్వాంతననిచ్చాయి. సంతోషాన్నిచ్చాయి.

రామ్ జ్ఞాపకాలు కూడా నీకు అలానే స్వాంతననిస్తాయి మహతీ..

తనకోసమయినా ఆగు తల్లీ.. ప్లీజ్.."

రాఘవరావుగారు దుఃఖం ఆపుకోలేక ఫోన్ కట్ చేశారు.

****

తన ఫ్లాట్‌లో ఒకమూల కూలబడి, మూతపడిపోతున్న రెప్పల్ని అతికష్టం మీద ఆపుతూ వింటున్న మహతికి ఒక్కసారిగా దుఃఖం పొంగుకొచ్చింది.

తన ప్రపంచంలో తను పడిపోయి, తనే ప్రపంచంగా బ్రతికే తండ్రిని బాధపెట్టినా కూడా.. తన ఆనందం కోసమే ఆయన తిరిగి ఆనందంగా ఉండడం నేర్చుకున్నాడన్న నిజం ఆ కూతురికి పశ్చాత్తాపం కలిగించింది.

తన జ్ఞాపకాలే నేస్తంగా బ్రతుకుతున్న తండ్రి ప్రేమ, ఆమెకి ప్రేమ అంటే ఏమిటో తెలియజేసింది.

"రామ్ మీద ప్రేమ ఉంటే నేను చావకూడదు. బ్రతకాలి. అవును. రామ్ జ్ఞాపకాల సాక్షిగా అమ్మానాన్నల కోసం బ్రతకాలి."

బ్రతకాలన్న కోరిక ఇచ్చిన బలంతో ఫోన్ దగ్గరకి చేరుకుని తండ్రికి డయల్ చేసింది.

గోడకి జారబడి, స్థాణువులా పడి ఉన్న రాఘవరావుగారు ఫోన్లో కూతురి నంబర్ చూడగానే నమ్మలేనట్టుగా చూస్తూ, ఒక్కసారిగా వచ్చిన ఆనందంతో లిఫ్ట్ చేసారు.

"మహతీ.. ఎలా ఉన్నావమ్మా?"

ఏడుపూ, నవ్వూ కలగలిసిన తండ్రి గొంతు వినగానే వస్తున్న దుఃఖాన్ని అదిమిపెట్టి,

"అయాం సారీ నాన్నా.." అతి కష్టం మీద చెప్పింది మహతి.

"మహతీ.. యాంబులెన్స్ కి ఫోన్ చెయ్యరా.. ఇది కరెక్ట్ కాదు. దేవుడా.. నా బంగారు తల్లిని కాపాడు!"

"నాన్నా.. మిమ్మల్ని ఎంతో బాధ పెట్టాను. క్షమిస్తారు కదూ?"

"అవేం మాటలురా? యాంబులెన్స్ కి ఫోన్ చెయ్యమ్మా!"

"ఇప్పుడే చేస్తాను నాన్నా.. మీరు భయపడకండి. నాకు నమ్మకం ఉంది, నేను బ్రతుకుతాను!"

****




తన కొడుకు ప్రయాణానికి కావాల్సినవన్నీ ఆదరా బాదరాగా సర్ది వరండాలో పెడుతోంది భారతమ్మ.ఆమెనీ, ఆమె హడావుడినీ గమనించిన ఇరుగు పొరుగు వారికి కాస్తంత ఆశ్చర్యం కలగక మానలేదు.అలాగే ఆమె ఇంటి ముందు నుండి నడిచి వెళ్ళే వారు కూడా, భారతమ్మకి గుండె ధైర్యం ఎక్కువే.పేరుకి తగ్గట్టుగా దేశభక్తి మెండే, అనుకుంటూ ముందుకు సాగారు వారు.భారతమ్మ ఎదురింట్లో ఉండే జగదాంబ, ఓ సారి బయటికి వచ్చి ,అక్కడ జరుగుతున్నదంతా తీరికగా చూసి, భర్త దగ్గరికి వెళ్ళి,చూసారా చోద్యం.ఆ భారతమ్మ ఏం చేస్తోందో?ఆశ్చర్యంగా భర్తకి ఎదురిల్లు చూపిస్తూ అంది.

ఆవిడ చేస్తోంది గర్వించదగ్గ విషయమేగా.అంటూ చదువుతున్న పత్రికలోంచి తల బయట పెట్టి,అయినా అప్పుడెప్పుడో ఆర్మీలో చేరిన ఆమె పెద్దకొడుకు, సరిహద్దు కాల్పుల్లో పోయాడని ,ఎప్పుడూ అదే జరుగుతుందా?అయినా ఈ కాలంలో కూడా పేగుబంధం కన్నా దేశభక్తికి విలువనిచ్చే ఇలాంటి నిస్వార్ధ భారతమ్మలు ఎంతమంది ఉంటారే.చెప్పాడు సుబ్బారావ్ .

ఏడ్చినట్టే ఉంది మీ వాదన.ఆమె పెద్ద బిడ్డని దేశం కోసం ,భర్తకిచ్చిన మాట అంటూ మిలట్రీకి పంపి పోగొట్టుకుంది సరే.కాని రెండో కొడుకుని కూడా ఎందుకూ అని! అసలిమెకి కడుపు తీపి ఉందో లేదో అనే సందేహం కలుగుతుంది నాకు. అందుకే కాబోలు ఆవిడ ఆఖరి కొడుక్కి పుట్టుకతోనే కురచ కాలు ఇచ్చాడు దేవుడు. దాంతో వాడికి ఈ గొడవ తప్పింది.లేదంటే వాడ్ని కూడా చిన్నప్పటి నుండీ ఆర్మీకి ఎలా వెళ్ళాలి ఏంటి అని చెప్పి ,వాడ్ని కూడా సాగనంపేసేది.పాపం ఆ ఆఖరివాడు తిలక్ కి వాళ్ళ అన్నయ్య

సుభాష్ అంటే ఎంతో ఇష్టం.అతను ఇలా సడన్ గా ఆర్మీ ట్రైనింగ్ కి వెళ్లిపోతుండడంతో బాగా డల్ అయిపోయాడు. స్కూల్కి కూడా సరిగా వెళ్లట్లేదని విన్నాను.అలాగే నేనూ ఓ నాల్రోజుల నుండి చూస్తున్నానుగా.ఇదివరకటి హుషారే లేదు వాడిలో.చెప్పిందామె.

చాల్లేవే చెప్పొచ్చావ్. ఇదిగో తోక అంటే అదిగో పులి అంటావ్.నిన్ను మార్చలేం అంటూ మళ్ళీ వార పత్రికలో దూరిపోయాడు. కొద్ది సేపటికి, స్టేషన్ కి వెళ్లడానికి గాను ,నెట్ లో బుక్ చేయబడిన  ఓ అద్దె టాక్సీ వచ్చి ఆగింది భారతమ్మ ఇంటి ముందు.ఆ కేబ్ ని చూస్తూనే, అమ్మా ,అన్నయ్య బయలుదేరాల్సిన టాక్సీ వచ్చేసింది చెప్పాడు తిలక్, ఆ కారు వద్దకు నడిచి వెళుతూ.ఆ కేక విన్న సుభాష్,భారతమ్మలు ,చేతిలో పెద్ద,పెద్ద బ్యాగులతో బయటకు వచ్చారు.సుభాష్ ,ఇరుగు,పొరుగు వారికి వెళ్ళి వస్తానని చెప్పి ,కార్ ఎక్కాడు.అతనితో పాటు ,అతని స్నేహితుడూ, తల్లి,తమ్ముడు తిలక్ లు కూడా కార్ లో బయలుదేరారు.కారులో సుభాష్ తో అందరూ మాట్లాడుతున్నా ,తిలక్ మాత్రం చాలా మౌనంగా ఉండిపోవడం భారతమ్మకి ఎంతో ఆశ్చర్యం కలిగించింది.సరిగ్గా పదిహేను నిమిషాల్లో కార్ రైల్వే స్టేషన్ లో ఆగింది.అప్పటికే ట్రైన్ వచ్చినట్టుగా అనౌన్సుమెంట్ అవుతుండడంతో ,గబ,గబా, ప్లాట్ఫారమ్ మీదకి వచ్చి,తన రిసెర్వెడ్ బోగీలో ఎక్కి,అమ్మా వస్తాను. చెప్పాడతను. ప్రేమ నిండిన కళ్ళతో.భారతమ్మ కూడా నెమ్మదిగా బోగీకి దగ్గరగా నడిచి వస్తూ ,తిలక్ వంక చూసింది.అతనిలో ఏదో ప్రస్ఫుటమైన మార్పుని స్పష్టంగా గమనించిందామె.పోయిన సారి వాళ్ళ పెద్దన్నయ ఆర్మీ లో చేరడానికి వెళ్తున్నపుడు కూడా తిలక్ వచ్చాడు.

కానీ అప్పుడు అతనిలో ఉన్న ఉత్సాహం,ఆ చిరు నవ్వు,ప్రశాంతత ఇప్పుడతనిలో మచ్చుకైనా లేవు. అతని చూపులు, పెద్దన్నయని కూడా ఇలానే ఆర్మీలోకి పంపి పోగుట్టుకున్నాం, మళ్ళీ చిన్నన్నయని కూడా మళ్ళీ అదే ఆర్మీ లోకి పంపాలా అమ్మా అని అడిగినట్టు తోచిందామెకు.దాంతో ఆమెకి తన గతం జ్ఞప్తికి రాసాగింది.అవును, అప్పుడు నా పెద్ద కొడుకు ఆర్మీ లో చేరతాననగానే తల్లిగా చాలా సంతోష పడ్డాను.చిన్నప్పటినుండి దేశానికి సేవ చేయడం కన్నా గొప్ప పని మరోటి లేదని చెప్పిన మాటలు,వాళ్ళ నాన్నగారు ఆర్మీ లో సాదించిన విజయాల్ని కథలుగా  నా కొడుక్కి నూరిపోసేదాన్ని.అవి వంటబట్టినందుకు సంతసించాను.ఆర్మీ లో చనిపోయిన నా భర్తకిచ్చిన మాటని నెరవేరుస్తున్నందుకు ఈ దేశ ఆడపడచుగా గర్వపడ్డాను.కానీ ఇండియా పాకిస్తాన్ బోర్డర్ లో జరిగిన నిరంతర కాల్పుల్లో నా పెద్ద బిడ్డని పోగొట్టుకున్నాను.

నవ్వుతూ వెళ్ళిన నా కొడుకు చెక్క పెట్టెలో కట్టెముక్కలా పరుండి రావడం నా కన్న పేగుకి కష్టమనిపించినా,దేశ భద్రతకీ,శత్రు నాశనానికీ ప్రాణమొడ్డిన వీర జవాన్ ని కన్నానన్న ఆత్మ సంతృప్తి కలిగింది నాకు.అప్పుడు కూడా తిలక్ చాలా నిబ్బరం గా ఉన్నాడు.భగత్ అమర్ రహే అంటున్న వాళ్ళతో తను కూడా గొంతు కలిపాడు.అప్పుడు అనిపించింది నా బిడ్డలు వీరులు అని.కానీ అప్పుడు అతనిలో ఉన్న ఆ నిబ్బరం ఇప్పుడేమైంది.చిన్నన్నయని కూడా ఆర్మీకి పంపుతున్నానని నా పై కోపం గాని వచ్చిందా.లేదా తనకి ఉన్న ఒకే ఒక తోడు అన్నయ్య. తమ్ముడూ,తమ్ముడూ అంటూ పిలుస్తూ, సరదాగా కబుర్లు చెప్పే అన్నయ్య.  సాయంత్రం వేళల్లో ,రా తమ్ముడు అని సినిమాకో షికారుకో తీసుకెళ్లే అన్నయ్య.స్కూల్ కి సైకిల్ పై దిగబెట్టే అన్నయ్య.అలాంటి అన్నయని  తనకి దూరం చేశానని బాధ పడుతున్నాడా.అనే సందిగ్ధం లో ఆమె ఆలోచిస్తుండగానే, సిగ్నల్ పడ్డట్టుగా రైలు కూత పెట్టడంతో,ఒక్కసారిగా ఆలోచనల్లోంచి తేరుకుని ,రైలు బోగీ లో ఉన్న కొడుకు సుభాష్ దగ్గరకి వెళ్ళి,వేళకి

బోంచెయ్యి నాయనా.ఆరోగ్యం జాగ్రత్త.దేశ రక్షణకి వెళ్తున్నావ్.నాకు చాలా గర్వంగా ఉంది నాయనా. వీలైతే ఫోన్ చేస్తుండు.చెప్పిందామె .

అలాగేనమ్మా.నీ ఆరోగ్యం జాగ్రత్త.డాక్టర్ గారు చెప్పిన మందులు క్రమం తప్పక వేసుకో.ఒరేయ్ గోపి, వస్తాను.మన ఫ్రెండ్స్ అందరినీ అడిగానని చెప్పు.తమ్ముడూ బా చదువు.సెవెన్త్ పరీక్షలు బాగా రాయి.అని అతను చెప్తుండగానే బండి కదిలి స్పీడందుకుంది.

తిలక్ మాత్రం ఇంకా బండి వెళ్ళిన వైపే మౌనంగా చూస్తున్నాడు.అతన్ని గమనించిన తల్లి భారతమ్మ, అతని భుజం పై చేయి వేసి,నాన్నా తిలక్ ఏం ఆలోచిస్తున్నావ్.మీ పెద్దన్నయని నీకు దూరం చేసింది చాలక,ఇప్పుడు ఈ అన్నయని కూడా ఇలా ఆర్మీ లోకి పంపుతున్నానని నాపై కోపంగా ఉందా నాన్నా.అడిగిందామె.అతని కళ్లలోకి చూస్తూ.

లేదమ్మా.నాకు ఈ కాలు కురచ కాకపోయుంటే ,నేను కూడా ,అన్నయ్యల్లా మిలట్రీ లో చేరి ,నీకు రెట్టింపు ఆనందం కలిగించేవాడ్ని.అలాగే, నువ్వు నాన్నకిచ్చిన మాట కూడా పూర్తిగా నెరవేరేది కదా అని ఆలోచిస్తున్నానమ్మా.చెప్పాడు తిలక్, తన చిన్నపుడు ,ఇద్దరన్నయ్యలతో పాటు ,తనకి కూడా చేతిపై వేయించిన జై జవాన్ అనే పచ్చబొట్టు వంక దీర్ఘంగా చూస్తూ.దాంతో ఆమె కళ్ళు,ఒక్కసారిగా చెమర్చాయి.అతన్ని గుండెలకి హత్తుకుంది .చాలా గర్వంగా ఉంది నాన్నా అని చెబుదామన్నా గొంతు పెగల్లేదు. గుండె బరువుగా అనిపించింది. తన పెంపకం తప్పుకాలేదన్న సంతోషం ఒక పక్క.తన పెంపకంలో పెరిగిన బిడ్డని ఇలా తప్పుగా అర్థం చేసుకున్నానే అనే బాధ మరో పక్క.దాంతో ఆమె గొంతు మూగబోయింది. అతని చేతిపై గల జై జవాన్ పచ్చబొట్టుని ప్రేమగా ముద్దాడింది.